భారత శక్తి
VOICE OF INDIAN

# బ్యూటీ ఫుల్ బిల్ ఎవరికి లాభం...ఎవరికి నష్టం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతో ఇంట్రెస్ట్ గా తీసుకొచ్చిన వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ తో ఎవరికి లాభం.. ఎవరికి నష్టం అన్న చర్చలు జరుగుతున్నాయి. ఆహా ఓహో అని వైట్ హౌజ్, ట్రంప్, రిపబ్లికన్లు ప్రచారాలు పెంచారు. అదే సమయంలో ధనవంతులకే లాభం చేసి పేద అమెరికన్ల పొట్టకొట్టేలా ఉందని రిపబ్లికన్లు కార్నర్ చేస్తున్నారు940 పేజీల బిల్లు అమెరికాలో పెద్ద చర్చకే దారి తీసింది. ప్రభుత్వ వ్యయాన్ని తీవ్రంగా తగ్గించడం, వలస చట్టాలను అమలు చేయడానికి కావాల్సిన కఠినమైన కొత్త విధానాలకు నిధులు సమకూర్చడం, పలు పన్ను కోతలను శాశ్వతం చేయడం వంటివి ఈ చట్టంలో ఉన్నాయి. అమెరికా రాజకీయాల్లో, ఇటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉండడంతో ఈ బిల్లు అందరి అటెన్షన్ కు కారణమైంది.. 2017లో అమలైన పన్ను కోతలను శాశ్వతం చేయడం ద్వారా, ఈ బిల్లు అమెరికన్లకు సంవత్సరానికి సగటున 2,900 డాలర్లు ఆదా చేస్తుందని ట్యాక్స్ పాలసీ సెంటర్ అంచనా వేసింది. మధ్యతరగతి, అధిక ఆదాయం గల వ్యక్తులు అంటే ఏటా 30 వేల డాలర్ల నుంచి 80 వేల డాలర్లు సంపాదించేవారికి 15% ట్యాక్స్ తగ్గింపును పొందుతారు. ఇది వారి టేక్ హోమ్ పే ని ఏడాదికి 10 వేల డాలర్ల నుంచి 13 వేల డాలర్లకు పెంచనుంది. అధిక ఆదాయం ఉన్న వారు, అలాగే వారసత్వ ఆస్తులు ఉన్నవారు భారీగా ట్యాక్స్ రాయితీలు పొందుతారు. అటు మధ్యతరగతి కుటుంబాలు ట్యాక్స్ రిలీఫ్ ద్వారా రిలీఫ్ పొందుతాయి. ముఖ్యంగా పిల్లలు ఉన్నవారు. ఇక ఏటా 9 లక్షలకు పైగా డాలర్లు సంపాదించే వారికీ బెనిఫిట్స్ ఇచ్చారు ట్రంప్. కార్పొరేట్ కంపెనీలకు లాభం జరగనుంది. ఓవర్‌టైమ్‌పై 12,500 డాలర్లకు నో ట్యాక్స్ కట్. టిప్స్ లేదా ఓవర్‌టైమ్ ద్వారా సంపాదించే ఆదాయంపై 2028 వరకు ట్యాక్స్ రాయితీ ఉంటుంది. దీనివల్ల ఈ వర్గాల వారు సంవత్సరానికి 1,300 నుంచి 2 వేల డాలర్లు ఆదా చేయవచ్చు. టిప్స్‌పై 25 వేల డాలర్లు, ఓవర్‌టైమ్‌పై 12 వేల 500 డాలర్ల దాకా సంపాదించే వారికి ట్యాక్స్ డిడక్షన్ బెనిఫిట్. 65 ఏళ్లు పైబడిన వారికి అదనపు 4,000-6,000 డాలర్ల స్టాండర్డ్ డిడక్షన్ లభిస్తుంది. 88% సీనియర్స్‌కు ట్యాక్స్ రహిత బెనిఫిట్స్ అందిస్తుంది. అటు అమెరికన్ తయారీ కంపెనీలు, అలాగే చిన్న వ్యాపారాలకు 100 శాతం ఎక్స్‌పెన్సింగ్ అలాగే ట్యాక్స్ రాయితీలు ఈ బ్యూటిఫుల్ బిల్లుతో లభిస్తాయి. దీనివల్ల వారు ఎక్కువ ఉద్యోగాలను సృష్టించవచ్చు. వ్యాపార విస్తరణకు మేలు, అలాగే దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. 20 లక్షల రైతు కుటుంబాలకు మేలు. ఎస్టేట్ ట్యాక్స్ ఎక్సెంప్షన్ రెట్టింపు కావడం వల్ల 20 లక్షల రైతు కుటుంబాలు తమ ఆస్తులను వారసత్వంగా ఇవ్వడంలో ట్యాక్స్ భారం నుండి రక్షణ పొందుతారు. దీంతో అమెరికన్ రైతులకు ఆర్థిక స్థిరత్వం లభిస్తుంది. అమెరికన్ తయారీ కార్లపై ఆటో లోన్ ఇంట్రెస్ట్ డిడక్షన్ ఇచ్చారు. దీంతో అమెరికన్ కార్ల కొనుగోలును ప్రోత్సహిస్తుంది. దేశీయ ఆటోమొబైల్ రంగానికి బూస్ట్ ఇచ్చేలా బిల్లులో ప్రస్తావించారు. అటు సైనిక రంగంలో ఆధునీకరణ, జాతీయ భద్రత, ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ఉద్యోగ సృష్టి, మౌలిక సదుపాయాల వృద్ధి కోసం బెనిఫిట్స్ కల్పించారు.డ్రగ్ ట్రాఫికింగ్ నిరోధానికి, ఆర్కిటిక్‌లో జాతీయ భద్రత, సముద్ర రవాణా రంగంలో బలోపేతం అయ్యేలా బిల్లులో ప్రోత్సహించారు. ఏవియేషన్ రంగంలో సామర్థ్యం, భద్రత పెంచడానికి చర్యలు తీసుకున్నారు. చారిటబుల్ డొనేషన్స్‌ను ప్రోత్సహించేలా బిల్లు ఉంది. ఇది నాన్-ప్రాఫిట్ సంస్థలకు ఫండింగ్ పెంచబోతోంది. న్యూక్లియర్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు, వృద్ధికి ప్రోత్సాహం కల్పించారు. విద్యార్థుల లోన్లనూ టార్గెట్ చేసిన ట్రంప్. ఇక ఈ బ్యూటిఫుల్ ట్యాక్స్ బిల్లుతో ఎవరికి నష్టమో ఇప్పుడు చూద్దాం. తక్కువ ఆదాయం ఉన్న వారిపై ట్రంప్ గట్టి దెబ్బే కొట్టాడు. సంవత్సరానికి 17 వేల డాలర్ల కంటే తక్కువ సంపాదించే వారికి మెడికేడ్, ఆహార కోతల వల్ల సగటున 1,600 డాలర్ల నుంచి 22 వేల డాలర్లు నష్టపోవచ్చంటున్నారు. అసలు బెనిఫిట్ చేయాల్సిందే పేద అమెరికన్లకు. కానీ ట్రంప్ మాత్రం ఎందుకో పేద అమెరికన్ల పొట్టగొట్టాడంటున్నారు అక్కడి డెమొక్రాట్లు, సామాజిక సంస్థలు. అలాగే విద్యార్థుల లోన్లనూ టార్గెట్ చేశారు. స్టూడెంట్స్, అలాగే వర్సిటీలకు నష్టం. క్లీన్ ఎనర్జీ రంగానికి ట్యాక్స్ క్రెడిట్స్ మైనస్. అటు క్లీన్ ఎనర్జీ రంగానికి ట్యాక్స్ క్రెడిట్స్ మైనస్ చేశారు. దీంతో సోలార్, విండ్, ఎలక్ట్రిక్ వెహికల్ రంగాలకు షాకింగ్ గా మారింది. ఈ బిల్లు స్పేస్ బేస్డ్ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్ ? గోల్డెన్ డోమ్ కోసం ఫండింగ్‌ను కేటాయించినప్పటికీ, అంతరిక్ష రంగంలో ప్రైవేట్ కంపెనీలకు అంటే జెఫ్ బెజోస్ సహా మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ వంటి వాటికి నేరుగా ట్యాక్స్ ఇన్సెంటివ్స్ లేదా ఫండింగ్ పై స్పష్టత ఇవ్వలేదు. ఎలాన్ మస్క్ ఈ బిల్లును విమర్శించడానికి ప్రధాన కారణాల్లో ఇదీ ఒకటి. అటు వలసదారులకు వీసా ఫీజుల్ని పెంచారు. చాలా సబ్సిడీల నుండి ఇమ్మిగ్రెంట్స్‌ను మినహాయించేశారు. దీంతో అమెరికాలో చట్టబద్ధంగా ఉన్న వలసదారులు చాలా నష్టపోతారు. సో ఈ బిల్లు వల్ల ఫెడరల్ డెఫిసిట్ వి3.3-వి3.8 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని, దీనివల్ల భవిష్యత్ తరాలపై రుణ భారం పెరుగుతుందంటున్నారు. సో ఈ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ట్రంప్ ఉత్సాహంగా తీసుకొచ్చినా లాభ నష్టాలపై ఇంకా ఆందోళన తొలగడం లేదు. అమెరికా నుంచి ఇండియాకు డబ్బులు పంపడానికి లిమిట్ పెట్టారా.. వచ్చే ఏడాది జనవరి 1 నుంచే ఔఖీఎల నెత్తిపై ట్రంప్ పెద్దబాంబే పెట్టాడు. 2026 జనవరి 1 నుంచి అమెరికా నుంచి భారత్‌కు పంపే క్యాష్ ఆధారిత ట్రాన్స్ ఫర్స్ పై 1% పన్ను విధించారు. తరచూ ఇండియాకు డబ్బు పంపే వారికి భారమే. క్యాష్, మనీ ఆర్డర్, చెక్కుల రూపంలో పంపేవాటికి ఇది వర్తిస్తుంది. మొదట ఇది 5%గా ప్రతిపాదించారు. తర్వాత 3.5%కి తగ్గించి చివరకు ఒత్తిళ్లతో 1 శాతంగా డిసైడ్ చేశారు ట్రంప్. ఇది చిన్న మొత్తంగా అనిపించినా.. తరచూ ఇండియాకు డబ్బు పంపే కుటుంబాలకు ఇది లక్షల్లో అదనపు భారం కానుంది.

# ఇండోసోల్ వద్దు

నెల్లూరు, జూలై 7,

కందుకూరు, సింగరాయకొండ సమీపంలోని కరేడు గ్రామం మండుతోంది. సారవంతమైన భూములు ఒక కంపెనీకి కట్టబెడతామంటే ఊరుకోబోమంటూ అక్కడి రైతులు రోడ్డెక్కారు. బంగారం పండే తమ భూములను వదిలి తామెక్కడకి పోవాలనేది వారి ప్రశ్న. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆక్కడి ప్రజలు ఇటీవల హైవే దిగ్బంధం చేయడంతో విషయం వెలుగులోనికి వచ్చింది. అక్కడి రైతులకు అన్యాయం జరుగుతోంది అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, ఃజఅ పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆరోపిస్తున్నారు"కరేడు" గ్రామం ఉమ్మడి నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. పలువురు ఎనలిస్ట్‌లు, గ్రామ ప్రజలు చెబుతున్న దాని ప్రకారం గత వైసీపీ హయాంలో ఇండిసోల్ అనే కంపెనీ కోసం పీవీ మాడ్యూల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి 5000 ఎకరాల భూమిని రామాయపట్నం పోర్టు సమీపంలో కేటాయించింది. అది జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుల కంపెనీ అని ప్రజలకు రైతులకు అన్యాయం చేసి భూమిని అప్పజెబుతున్నారు అంటూ వామపక్షాలు, ప్రజలు ఆరోపించారు. 2024 ఎన్నికల ముందు ఆ భూ కేటాయింపులను మరింత పెంచారు. యువగళం పాదయాత్రలో భాగంగా పర్యటనకు వచ్చిన లోకేష్ ఆ సంస్థ జగన్ సన్నిహితులదే అని విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆ భూసేకరణ ఆపేస్తారని అనుకున్నామని కానీ ఆలా జరగలేదు అని గ్రామస్తులు అంటున్నారు. రామాయపట్నం సమీపంలో జగన్ ప్రభుత్వం కేటాయించిన భూముల్ని బీపీసీయెల్ రిఫైనరీ కోసం వెనక్కి తీసుకున్నారు. దానికి బదులు 'కరేడు' గ్రామం దగ్గర 8000 ఎకరాలపైగా భూమిని ఇండో సోల్ కంపెనీకి కేటాయించడం వివాదాస్పదమైందని అంటున్నారు వామపక్షాల నేతలు. "అప్పుడు జగన్, ఇప్పుడు కూటమి కేటాయించిన భూములు అత్యంత విలువైనవని చెబుతున్నారు రైతులు. "రెండేసి పంటలు పండించే భూమి. కాస్త లోతుగా తవ్వితే చాలు నీరు పడే సారవంతమైన భూములు. ప్రైవేటు కంపెనీకి కేటాయించడం ఏంటి. ఇదే ప్రాంతంలో ఎన్నో అప్‌ల్యాండ్ లేదా డ్రైల్యాండ్‌ను పరిశ్రమకు కేటాయించాలి. తమ భూముల్ని మాత్రం వదిలేయాలి" అని కరేడు గ్రామస్తుడు వెంకటేశ్వర్లు అంటున్నారు. కరేడు గ్రామానికి చెందిన భూములు వదిలేయాలని నేషనల్ హైవేని దిగ్బంధించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వ అధికారులు వచ్చి వారికి నచ్చజెప్పి తాత్కాలికంగా ఆందోళన అదుపు చేయగలిగారు. ప్రస్తుతానికి గ్రామ సభలు ఏర్పాటు చేసి అక్కడ రైతులు ప్రజలతో సంప్రదింపులు జరుపుతున్నారు. "ఈ భూ కేటాయింపు వల్ల అటు ఇటుగా పదివేల మందికిపైగానే ప్రభావితం అవుతారు. ముందస్తుగా 4వేల ఎకరాల సేకరణకు రాత్రికి రాత్రి నోటిఫికేషన్ ఇచ్చారు" అని ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇలా రాత్రికి రాత్రే నోటిఫికేషన్ ఇవ్వడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ భూ సేకరణపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తమ ఆందోళనను ఉద్ధృతం చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆందోళన ప్రభావం కందుకూరు నియోజకవర్గంతోపాటు కొండేపి,కావలి లాంటి కీలక నియోజకవర్గాలపైనా పడే అవకాశం ఉందని ఎనలిస్ట్‌లు అంటున్నారు.అప్పట్లో భూకేటాయింపులు చేసిన వైసిపిగానీ, ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళుతున్న కూటమిగాని ఈ వివాదంపై నోరుమెదకపోవడం ఏంటని వైఎస్ షర్మిల, రామచంద్ర యాదవ్ లాంటి రాజకీయవేత్తలు విమర్శలు చేస్తున్నారు.

# 25 ఏళ్ల తర్వాత తీరనున్న కల

కాకినాడ, జూలై 7, (న్యూస్ పల్స్)

కోనసీమ వాసులకు గుడ్ న్యూస్. అప్పుడెప్పుడో 2000లో ప్రారంభమైన ప్రాజెక్టు ఇన్నాళ్లకు కదలిక వచ్చింది. కోర్టు కేసులు ఇతర సమస్యలతో మూలనపడిన రైల్వే ప్రాజెక్టు ఇప్పుడు వేగంగా సాగుతందని ప్రజలు భావిస్తున్నారు. కోనసీమ రైల్వేలైన్ నిర్మాణానికి 2000లో శంకుస్థాపన చేశారు. కాకినాడ నుంచి కోటిపల్లి, అమలాపురం, రాజోలు, సిద్ధాంతం మీదుగా నర్సాపురం వరకు ఈ కోస్తా రైల్వే లైన్ నిర్మించాలని అప్పట్లో ప్రభుత్వం భావించింది. తొలి అలైన్‌మెంట్ 2001లో వచ్చింది. కాకినాడ నుంచి కోటిపల్లి వరకు పనులు కూడా మొదలయ్యాయి. వివిధ కారణాలతో అక్కడి నుంచి ప్రాజెక్టు ముందుకు కదల్లేదు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ కావడంతో ప్రక్రియ ముందుకు సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రైల్వేలైన్ భూసేకరణ, రీ అలైన్‌మెంట్ సర్వేల విషయంలో చాలా మంది రైతులు కోర్టును ఆశ్రయించారు. అప్పట్లో తక్కువ పరిహారం ఇచ్చారని మరింత కావాలంటూ కోర్టుల్లో పిటిషన్లు వేశారు. పరిహారంలో జరిగిన అన్యాయాన్ని సరి చేయాలని పాతికేళ్లుగా పోరాడుతున్నారు. దీంతో పనులపై ఇన్ని రోజులు కోర్టులు స్టే విధించాయి. ఇన్ని రోజులు విచారణ తర్వాత కోర్టులు ఆ స్టేలను ఎత్తివేస్తూ బుధవారం నిర్ణయం తీసుకుంది. దీంతో పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా పోయింది. 102.507 కిలోమీటర్ల పొడవుతో రైల్వేలైన్ నిర్మించాలని ప్లాన్ చేశారు. ఇందులో కాకినాడ నుంచి కోటిపల్లి వరకు అంటే దాదాపు 45కిలోమీటర్ల నిర్మాణం పూర్తి అయింది. ఇంకా యాభై కిలోమీటర్లకు పైగా లైన్ నిర్మించాల్సి ఉంది. కోటిపల్లి నుంచి నర్సాపురం ఉన్న భూసేకరణ సమస్యతో పనులకు ఆటంకం ఏర్పడింది. కోటిపల్లి నుంచి భట్నవిల్లి వరకు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయింది. అక్కడి నుంచి నర్సాపురం వరకు చేపట్టాల్సిన భూసేకరణే ఈ ప్రాజెక్టుకు అడ్డంకిగా మారింది. ఏదోలా చేసి పనులు పూర్తి చేయాలని 2016 నుంచి జరుగుతున్న ప్రయత్నాలు సఫలం కాలేదు. పదేళ్లుగా గోదావరి మూడు నదీపాయలపై పిల్లర్ల పనులు పూర్తి చేశారు. మిగతా పనులకు టెండర్లు కూడా ఖరారు అయ్యాయి. కానీ పనుల్లో మాత్రం వేగం కనిపించలేదు. వైసీపీ ప్రభుత్వం ఈ రైల్వేలైన్ కోసం కావాల్సిన భూసేకరణకు చర్యలు చేపట్టింది. 2024 ఫిబ్రవరిలో 50 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేసింది. అమలాపురం, మామిడికుదురు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలలో భూసర్వే కూడా చేపట్టారు. కానీ పనుల్లో పురోగతి కనిపించలేదు. కోర్టు కేసులతోపాటు అలైన్‌మెంట్‌లో వచ్చిన సమస్యలు కూడా పనులు జాప్యానికి కారణంగా చెప్పవచ్చు. 216 బైపాస్ నిర్మాణం కారణంగా రైల్వే ట్రాక్‌కు ఆనుకొని రోడ్డు వెళ్తోంది. దీని వల్ల రైల్వేట్రాక్ నిర్మాణం సరికాదని నిపుణులు అభిప్రాయపడ్డారు. రోడ్డు దిగిన వెంటనే ట్రాక్ దాటాల్సి ఉందని ఇది భవిష్యత్‌లో ప్రమాదాలకు కారణమవుతుందని కూడా తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని అంచనా వేశారు. ఈ సమస్యలు గుర్తించి అలైన్మెంట్ మార్చారు. బైపాస్ స్టార్ట్ కాక మందే రైల్వేలైన్ వెళ్లేలా ప్లాన్ చేశారు. దీని ప్రకారం భట్నవిల్లి, కామనగరువు, చిందాడగరువు, రోళ్లపాలెం, ఇమ్మిడివరప్పాడు, పేరూరుపేట మీదుగా బోడసకుర్రు రైల్వేలైన్ నిర్మాణం చేపట్టారు. ఈ ప్లాన్ ప్రకారం రెండు చోట్ల మాత్రమే 216 జాతీయ రహదారి మీదుగా రైల్వేలైన్ వెళ్తుంది. ఇప్పుడు కొత్త అలైన్మెంట్‌కు ఆమోదం, కోర్టు కేసులో ఎత్తివేయడంతో అధికారులు పనులు వేగం పెంచారు. భూసేకరణ ప్రక్రియ వేగం పెంచారు. ఈ సేకరణ పూర్తి అయితే పెండింగ్ పనులు పూర్తి కావడానికి ఎంతో సమయం పట్టదని అధికారులు అంటున్నారు.

# రేషన్ పంపిణీలో కొత్త టెక్నాలజీ

విశాఖపట్టణం, జూలై 7

ఒకప్పుడు రేషన్ ఎలా తీసుకునే వాళ్లం, రేషన్ షాప్‌కు వెళ్లి మన దగ్గర ఉన్నరేషన్ కార్డుతో మ్యాన్‌వల్‌గా రాయించుకొని రేషన్ తీసుకునేవాళ్లాం. ఆ తర్వాత అందుబాటులోకి వచ్చిన ఈ పాస్ యంత్రాల ద్వారా ఫింగర్ ప్రింట్ లేదా, ఐరిస్ స్కాన్ ద్వారా ఇప్పుడు రేషన్ తీసుకుంటున్నాం. అయితే ఈ యంత్రాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గమనించిన ప్రభుత్వం రేషన్ సేకరణ విధానాన్ని మరింత సులబతరం చేసేందుకు కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే ఫేస్ అథంటికేషన్?. దీని ద్వారా మనం ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఒక్క ఫోటో దిగితే చాలు రేషన్ పొందవచ్చు. ప్రస్తుతం ఈ కొత్త టెక్నాలజీని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం విజయవంతంగా అమలు చేస్తోంది.పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కింద అర్హత కలిగిన లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేయడానికి రాష్ట్రంలోని డిజిటల్ టెక్నాలజీ, గవర్నెన్స్ విభాగాన్ని ఈ నెల 1 తేదీ నుంచి ఆధార్ ఆధారిత ఫేస్ అథంటికేషన్? వ్యవస్థను ప్రారంభించింది. ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా రేషన్ దుకాణాల్లో వినియోగదారుల ఫేస్‌ను స్కాన్ చేసి వారికి రేషన్ సరుకులను అధికారులు అందజుస్తున్నారు. ఈ ఫేస్ అథంటికేషన్? వ్యవస్థను విజయవంతంగా అమలు చేస్తున్న దేశంలో మొదటి రాష్ట్రంగా ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్? నిలిచింది.అయితే హిమాచల్ ప్రదేశ్‌లోనూ ఇప్పటి వరకు అన్ని రాష్ట్రాల్లో లాగా ఈ పాస్ యంత్రం ద్వారానే రేషన్ పంపిణీ ప్రక్రియ కొనసాగేది. కానీ ఈ యంత్రాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా ప్రజలు గంటల తరబడి రేషన్ షాప్‌ల వద్దే వేచి చూసే పరిస్థితి వచ్చింది. దీంతో పౌరసరఫరాల శాఖకు ప్రజలు నుంచి ఫిర్యాదులు రావడం పెరిగాయి. ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో ఈ సమస్యపై దృష్టిపెట్టిన ప్రభుత్వం.. వాటిని అదిగమించేందుకు ఈ ఫేస్ అథంటికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది.ఈ కొత్త టెక్నాలజీని మొదటగా బిలాస్‌పూర్‌లో ప్రభుత్వం ట్రయల్‌రన్ నిర్వహించింది. అది సక్సెస్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లాల జిల్లా ఫుడ్ కంట్రోలర్లకు ఈ కొత్త టెక్నాలజీని అములు చేయాలని ఆదేశాలను జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక రేషన్ దుకాణాలలో ఈ టెక్నాలజీని వినియోగించే రేషన్ డీలర్స్ ప్రజలకు రేషన్ పంపిణీ చేస్తున్నారుఈ ఫేస్ అథంటికేషన్ కూడా సేమ్ మన బయోమెట్రిక్ లానే పనిచేస్తుంది. ఈ పాస్ యంత్రంలో మన ఫింగర్ ప్రింట్ నమోదు చేసిన వెంటనే ఎలాగైతే మన వివరాలు వస్తాయో.. ఈ ఫేస్ అథంటికేషన్‌లో కూడా.. ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా మన ముఖాన్ని స్కాన్ చేసిన వెంటనే, ఈ పాప్ యంత్రంలో వినియోగదారుల రేషన్ కార్డులో నమోదు అయి ఉన్న కుటుంబసభ్యులందరి పూర్తి వివరాలు వస్తాయి. అందులో మన పేరుపై క్లిక్ చేసి రేషన్‌ను మనం పొందవచ్చు. అయితే ఇందుకు రేషన్‌కార్డుకు కచ్చితంగా మన ఆధార్ లింక్ చేసి ఉండాలి.ఈ కొత్త టెక్నాలజీపై ప్రిన్సిపల్ అడ్వైజర్ గోకుల్ బుటెల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈపాస్ యంత్రం ద్వారా బయోమెట్రిక్ మ్యాచింగ్ వైఫల్య సమస్యలు ఎదుర్కొన్నామని.. వాటిని అదిగమించేందుకే ఈ ఫేస్ అథంటిఫికేషన్ వ్యవస్థను తీసుకొచ్చినట్టు తెలిపారు. రేషన్ డీలర్ స్మార్ట్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసిన కెమెరాతో ముఖాన్ని స్కాన్ చేసి లబ్ధిదారుడిని గుర్తించవచ్చని ఆయన తెలిపారు. ఇందుకు కోసం సురక్షితమైన మొబైల్ అప్లికేషన్‌ను వినియోగిస్తున్నామని.. ఇది నెట్‌వర్క్ కనెక్టివిటీ లేదా బయోమెట్రిక్ హార్డ్‌వేర్‌పై ఆధారపడదని ఆయన తెలిపారు.

# పవన్ మీద తొలుగుతున్న భ్రమలు

ఏలూరు, జూలై 7,

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇంకా 2024 ఎన్నికల తరహాలోనే ఆలోచిస్తున్నారు. వైసీపీ పై విమర్శలు చేయడం మాని తమ ప్రభుత్వం ఏం చేయనుందో చెబితే బాగుంటుంది. మళ్లీ వైసీపీని అధికారంలోకి రానివ్వనంటూ శపథాలు చేసినంత మాత్రాన ఈసారి సాధ్యం కాకపోవచ్చు. 2024 ఎన్నికలకు,2029 ఎన్నికలకు చాలా తేడా ఉంటుంది. అప్పుడంటే పవన్ కల్యాణ్ ను అధికారంలో అప్పటి వరకూ ఎవరూ చూడలేదు. పవన్ కల్యాణ్ కు అధికారం ఇస్తే తమకు మంచిజరుగుతుందని భావించారు. అంతేకాదు కూటమి ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉన్నప్పటికీ ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే శక్తి జనసేనానికి ఉందని నమ్మి ప్రజలు ఓటేశారు కానీ ఏడాదికే విషయం అర్థమయిపోయిందని జనసేన పార్టీ నేతలే అంటున్నారు. తాము మొన్నటి ఎన్నికల్లో పార్టీకోసం కష్టపడి జెండాను మోసి త్యాగాలు చేసినా అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోకపోయినా అడిగే నాధుడే లేని వాపోతున్నారు. అనేక మంది జనసేన నాయకుల్లో ఇదే అభిప్రాయం ఉంది. ప్రశ్నించే తత్వాన్ని పవన్ కోల్పోయారని, కేవలం రాజీ పడుతూ తన పదవి కోసమే ఉన్నారన్న కామెంట్స్ ఆ పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి. తాము గత ఎన్నికల్లో ఖర్చు చేసి ఆర్థికంగా నష్టపోయినా తమను ఆదుకునే వారు కూడా లేరని అంటున్నారు. కోవూరు నియోజకవర్గం జనసేన నేత ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా ప్రస్తావించాలి. తాము అడుక్కుతింటున్నాపట్టించుకోరా? అని పవన్ కల్యాణ్ ను ప్రశ్నించారంటే పరిస్థితికి అద్దం పడుతుంది లీడర్లలోనూ... ఇది కేవలం జనసేన నేతలు మాత్రమే కాదు. క్యాడర్ లోనూ, కాపు



సామాజికవర్గంలోనూ ఇదే అభిప్రాయం ఉంది. పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత తమను పూర్తిగా పక్కన పెట్టేశారని బహిరంగంగానే చెబుతున్నారు. నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు తమను పట్టించుకోవడం లేదని గోడు వెళ్లబోసుకుంటున్నా పట్టించుకునే వారు లేరని వారు ఆవేదన చెందుతున్నారు. కేవలం తన మంత్రిత్వ శాఖ విషయంపై చూసుకుంటూ పార్టీని పూర్తిగా వదిలేస్తే వచ్చే ఎన్నికల్లో జెండాను పట్టుకుని ఎవరు తిరుగుతారని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికలు జరిగి ఏడాది కాకముందే జనసేన క్యాడర్ లోనూ, నేతల్లోనూ, కాపు సామాజికవర్గంలోనూ పవన్ పై ఉన్న భ్రమలు తొలగిపోయాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి.. ఇక జనంలో కూడా పవన్ కల్యాణ్ ఈ ఏడాది కాలంలోనే పలుచన అయ్యారని చెప్పక తప్పదు. ఎన్నికల ప్రచార సభల్లో ఊగిపోయిన పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే తలూపడం మినహా మరేమీ చేయలేకపోతున్నారన్న బలమైన అభిప్రాయం ప్రజల్లో ఉందన్నది అనేక సర్వేల్లో వెల్లడవుతున్న వాస్తవాలు. ప్రభుత్వంలో ఉంటూ అధికార పక్షాన్ని నిలదీయమని చెప్పడం లేదు కానీ కనీసం ముఖ్యమైన సమస్యల విషయంలో చంద్రబాబు నాయుడు వద్ద ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయకుండా వైసీపీని మళ్లీ అధికారంలోకి రానివ్వనంటూ శపథాలు చేసినంత మాత్రాన సరిపోదని సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముందుగా తమ పాలనపై సమీక్ష చేసుకుని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో భాగస్వామి కావాలని కోరుతున్నారు

## సిఏ ఫైనల్ ఫలితాల్లో చాగలమర్రి విద్యార్థి ఉత్తమ ప్రతిభ

చాగలమర్రి దేశవ్యాప్తంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా వారు నిన్న విడుదల చేసిన సిఏ ఫైనల్ ఫలితాల్లో చాగలమర్రి విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. చాగలమర్రి జామియా మసీదు వీధికి చెందిన ఆటో డ్రైవర్ ఖాజీ అబ్దుల్ జలీల్ కుమారుడు ఖాజీ అబ్దుల్ సలాం చార్టెడ్ అకౌంట్ ఫైనల్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. కాగా సలాం పదవతరగతి వరకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసారు.

# మృతి చెందిన ఎస్సై కుటుంబానికి 26 లక్షల సహాయం అందించిన సహచరులు

నరసాపురం జూలై 7,

విధి నిర్వహణలో హైదరాబాద్ వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆలమూరు ఎస్సై అశోక్ కుటుంబాన్ని 2009కి చెందిన ఎస్ఐలు రూ 26 లక్షల చెక్కును అందజేశారు. ఇటీవల సూర్యాపేట వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన కోనసీమ జిల్లా ఆలమూరు ఎస్సై అశోక్ , కానిస్టేబుల్ జీవన్ లు మృతి చెందడంతో వారి కుటుంబాలను ఆదుకునేందుకు ఉభయ రాష్ట్రంలలో 2009 కు చెందిన ఎస్సైలు 2009 ఎస్సైల వెల్ఫేర్ సొసైటీ నుండి ఫండ్ కలెక్ట్ చేసి ఈరోజు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో అశోక్ కుటుంబ సభ్యులకు రూ 26 లక్షలు చెక్కును కానిస్టేబుల్ కుటుంబానికి రూ 5 లక్షలు అందజేశారు ఈ సందర్భంగా 2009కి చెందిన సిఐ మాట్లాడుతూ తమ సహచరుడు రోడ్డు ప్రమాదంలో మరణించడం తమకు తీరంలోని తమ కుటుంబంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా బ్యాచ్ సభ్యులందరూ ఆదుకునేందుకు వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేసి తమకు తోచిన సహాయం చేస్తున్నామని తెలిపారు

# ఎరువుల కోసం ఆందోళనలు

నిజామాబాద్, జూలై 7

తెలంగాణలో రైతాంగం అవస్థలు వ్యవసాయ అధికారులకు పట్టడం లేదు. ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వ్యవసాయ అధికారులకు ముందు చూపు కొరవడటంతో అన్నదాతలు అవస్థలు పడున్నారు. ఇదంతా అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి యూరియా కొరత అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ రైతులు రోడ్డెక్కుతున్నారు. పంట అదును దాటుతున్నా.. సరిపడా యూరియా సరఫరా చేయడంలో విఫలమైన అధికారుల తీరును దుయ్యబడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోగుల్లపెల్లి లోని రైతులు గంటల తరబడి ఎరువుల కోసం క్యూలైన్ లో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంకా నిలబడే ఓపిక లేక తమ చెప్పులను క్యూలైన్ లో వదిలేసి పక్కకు వెళ్లి కూర్చుంటున్న దుస్థితి కళ్లకు కడుతోంది. వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సాగుచేసిన మక్కజొన్న వంటి పంటలకు మందు వేసే సమయం ఆసన్నమైనా యూరియా కొరత పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందన్న ఆందోళన రైతాంగంలో వ్యక్తం అవుతోంది. దీంతో రైతాంగం. యూరియా కోసం సొసైటీల ఎదుట పడిగాపులు కాస్తున్నారు. చెప్పులు లైన్‌లో పెట్టి పొద్దంతా పనులు మానుకుని వేచి ఉంటున్నారు. అయినా వారికి ఒకటి, రెండు సంచులకు మించి యూరియా దొరకడం లేదు. ఆ అరకొర సరఫరా వల్ల ఇసుమంతైనా ప్రయోజనం లేకుండా పోతోందని అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సహకార శాఖ అధికారుల మాయాజాలానికి తోడు వ్యవసాయశాఖ నిర్లక్ష్యం అన్నదాతలకు శాపంగా మారిందంటున్నారు. ఒకవైపు ఎరువుల కొరతను నిరసిస్తూ రైతులు రోడ్డెక్కుతుంటే, మరోవైపు అసలు కొరతే లేదని యంత్రాంగం చెబుతుండడం విడ్డూరంగా ఉంది.

# కుంగింది బ్యారేజి కాదు, మీ బ్రెయిన్ ఉత్తం గారు. మాజీ మంత్రి , ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్

ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి తీరు బోడిగుండుకు మోకాలికి ముడి పెట్టినట్లు ఉంది.మోటార్లు ఆన్ చేసి పొలాలకు నీళ్లు ఇవ్వాలని మేం అడిగితే, కుంగిన బ్యారేజ్ నుంచి ఎత్తిపోయాలా అని ప్రశ్నిస్తున్నారని మాజీ మంత్రి , ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కుంగింది బ్యారేజి కాదు, మీ బ్రెయిన్ ఉత్తం గారు. మేడిగడ్డలో ఒక్క పియర్ కుంగితే, మీ బ్రెయిన్ మాత్రం మొత్తం కుంగినట్లుంది. అసలు బ్యారేజీకి, మోటార్లు ఆన్ చేయడానికి ఏమైనా సంబంధం ఉందా ఉత్తం గారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి అజ్ఞానాన్ని బయట పెట్టుకుంటున్నారు. కన్నెపల్లి పంప్ హౌజ్ మినిమం డ్రా లెవల్ 93.5 మీటర్లు అయితే 96 మీటర్ల ఎత్తున నీళ్లు ప్రవహిస్తున్నాయి.. కన్నెపల్లి పంపు హౌస్ మోటార్లు ఆన్ చేసి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశాం. అది చేయకుండా మళ్ళీ అవే బురద రాజకీయాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.గోదావరి నీళ్లను రైతుల పొలాలకు మళ్లించాలని మేము అడుగుతుంటే, సాకులు చెబుతూ నీళ్లు కిందకు వదులుతున్నారు. 283 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించిన రికార్డు ఎలా సాధ్యం అయ్యింది ఉత్తం గారు? మీ 19 నెలల పాలనలో ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెక్ డాం నిర్మించారా? ఒక్క చెరువు పూడిక తీశారా? కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్లు ఇచ్చారా? కాళేశ్వరం ప్రాజెక్టు లింక్ సిస్టమ్ వల్లనే రిజర్వాయర్లు నిండాయి, చెక్ డ్యాంలు చెక్ డ్యాంలు మత్తళ్లు దుంకాయి, చెరువులు నిండుకుండలా మారాయి, భూగర్భ జిల్లాలు పెరిగాయి, పొలాలకు నీళ్ళు అందాయి.బిఆర్ఎస్ సాధించిన ఘనతను, కాంగ్రెస్ ఘనతగా చెప్పుకుంటూ తిరగటం తప్ప మీరు చేసింది ఏముంది?కల్వకుర్తి విషయంలో మీరు ఇచ్చిన ప్రెస్ నోట్ లోనే మీకు సమాధానం ఉంది. నీటి నిల్వల ఆధారంగా ఒక్కో ఏడాది ఒక్కో తేదీన లిఫ్టులు ఆన్ చేస్తుంటారు. మే 30న శ్రీశైలానికి వరద వస్తే ఇప్పటివరకు కల్వకుర్తి మోటార్లు ఎందుకు ఆన్ చేయలేదు. వరద రూపంలో నీళ్లు కిందకు తరలి వెళ్తుంటే జులై, ఆగస్టు అంటూ ముహూర్తాల కోసం ఎందుకు చూస్తున్నారు?రైతు సంక్షేమం పట్ల మీకున్న చిత్తశుద్ధి ఇదేనా?మొద్దు నిద్ర వీడి, కెసిఆర్ గారు డిమాండ్ చేసినట్లు మోటార్లు ఆన్ చేయండి..

# విజయ్... విజయం సాధించేనా

చెన్నై, జూలై 7,

రాజకీయాలు, సినిమా ఇండస్ట్రీకి చాలా దగ్గరి సంబంధం ఉంటుంది. ఏ ఇండస్ట్రీలో అయినా ఒక వెలుగు వెలిగినవారు రాజకీయ రంగ ప్రవేశం చేసి.. తెరపైనే కాకుండా నిజజీవితంలోనూ చక్రం తిప్పిన వాళ్లు ఉన్నారు. ఎంజీఆర్, ఎన్టీఆర్, కరుణానిధి, జయలలిత రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించారు. అదే సమయంలో చిరంజీవి, రజినీకాంత్, కమల్ హాసన్ వంటి వాళ్లు.. రాజకీయాల్లో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. ఇక జనసేన పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్.. టీడీపీ, బీజేపీ కూటమిలో ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా కొనసాగుతున్నారు. ఇప్పుడు తమిళనాట కొత్త పార్టీ పెట్టిన దళపతి విజయ్.. వచ్చే ఏడాది ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. తమిళనాడు రాజకీయాలు మొదటి నుంచి సినిమా గ్లామర్‌తో ముడిపడి ఉంటాయి. సిల్వర్ స్క్రీన్‌పై మెప్పించినవారే.. పాలనలోనూ ప్రజల మన్ననలు పొందినవారు ఉన్నారు. అప్పుడెప్పుడో వచ్చిన ఎంజీఆర్ నుంచి మొదలుపెడితే జయలలిత వరకు.. కరుణానిధి నుంచి కమల్ హాసన్, రజినీకాంత్ వరకు అంతా వెండితెరపై మెప్పించి.. రాజకీయాల్లోకి అడుగుపెట్టినవారే. అయితే వీరిలో అందరూ సక్సెస్ కాకపోయినా కొందరు సీఎం కుర్చీపై కూర్చొని చక్రం తిప్పినవారే. ఇప్పుడు తమిళ రాజకీయాల్లో అడుగుపెట్టిన దళపతి విజయ్ .. పార్టీని పెట్టి వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించుకున్నాడు. తెలుగులో కూడా అప్పట్లో ఎన్టీఆర్ దగ్గరి నుంచి ఇప్పటి పవన్ కళ్యాణ్ వరకు.. పార్టీలను స్థాపించినవాళ్లే. మధ్యలో మెగాస్టార్ చిరంజీవి పార్టీని పెట్టినా.. సీఎం కుర్చీపై కూర్చోకుండానే పార్టీని విలీనం చేశారు. సూపర్ హిట్ అనుకున్న సినిమా బాక్సాఫీస్ వద్ద బద్ధలైనట్లు.. ఎన్నో ఆశయాలు, ఆకాంక్షలతో పార్టీలు పెట్టినా.. అవి ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఒంటరిగా ఎన్నికలకు వెళ్తానంటున్న దళపతి విజయ్.. ప్లాన్ ఏ మేరకు సక్సెస్ అవుతుంది తమిళగ వెట్రి కళగం–టీవీకే పార్టీని స్థాపించిన స్టార్ హీరో, దళపతి విజయ్.. వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సత్తాచాటేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తమ పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థి విజయ్ అని ఇప్పటికే టీవీకే ప్రకటించింది. ఇక తమిళనాడు రాజకీయాల్లో సినిమా హీరోలు పార్టీలు పెట్టడం, ఎన్నికల్లో పోటీ చేయడం కొత్తేమీ కాదు. మరోవైపు.. ప్రస్తుత పరిస్థితుల్లో తమిళనాడులో ఉన్న పార్టీలన్నీ ఏదో ఒక పార్టీతో కలిసి పొత్తు పెట్టుకుని పోటీ చేస్తుండగా.. దళపతి విజయ్ మాత్రం.. టీవీకే ఒంటరిగానే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగుతుందని సంచలన ప్రకటన చేయడంతో తమిళ రాజకీయాలు హీటెక్కాయి.

రాజకీయాల్లోకి వస్తా అని జాప్యం చేయకుండా.. ప్రకటించిన తర్వాత వేగంగా అందుకు ప్లాన్లు సిద్ధం చేసుకున్నారు. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికలకు ముందే పార్టీని పెట్టిన విజయ్.. తమ టార్గెట్ 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే అనే పక్కా క్లారిటీతో ముందుకెళ్తున్నారు. ఇక ముఖ్యమంత్రి అభ్యర్థిగా తానే ఉంటానని స్పష్టం చేయడంతో ఫ్యాన్స్‌లో మరింత జోష్ నెలకొంది. ఇక విజయ్‌కి మరీ ముఖ్యంగా యూత్ ఫాలోయింగ్ ఎక్కువ. విజయ్‌కి యువతలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బలమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఇదే దళపతికి అతి పెద్ద దళం. మరోవైపు.. తన సినిమాల్లో తరచుగా అవినీతి, సామాజిక అసమానతలు వంటి అంశాలపై విజయ్ దృష్టి సారించాడు. దీంతో సాధారణ ప్రజలకు చేరువయ్యే అవకాశం లభించింది. పార్టీ స్థాపించిన తర్వాత.. విజయ్ తన అభిమాన సంఘాలను రాజకీయ పార్టీ యూనిట్లుగా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీని బలహీనమైన సంస్థాగత నిర్మాణంతో కాకుండా.. ముందుగానే బలంగా పార్టీని నిర్మించుకునే ప్రయత్నంలో మునిగిపోయారు.తమిళ రాజకీయాల్లో ఒంటరిగా పోరాటం చేస్తానని ప్రకటించిన విజయ్ దళపతికి అన్ని వైపుల నుంచి గట్టిపోటీ నెలకొననుంది. అటు అధికార డీఎంకేతోపాటు.. అన్నాడీఎంకేతో కూడా టీవీకేకు ప్రత్యర్థిగా ఉంది. సుదీర్ఘ కాలంగా తమిళనాడు రాజకీయాల్లో కేవలం డీఎంకే, అన్నాడీఎంకేల మధ్యే ద్విముఖ పోరు ఉంది. ఈ రెండు పార్టీలకు మాత్రమే క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాలు.. దీర్ఘకాలిక రాజకీయ చరిత్ర, నిధులు ఉన్నాయి. వీటిని ఎదుర్కోవడం దళపతి విజయ్‌కి అతి పెద్ద సవాల్. ఇక తమిళనాడు రాజకీయాలు కేవలం సినీ గ్లామర్‌తోనే గట్టెక్కలేవు అనే విషయాన్ని ఇప్పటికే రజినీకాంత్, కమల్ హాసన్ లాంటి వారి అనుభవాలు చెబుతున్నాయి. ప్రజల సమస్యలను ఎంతవరకు విజయ్ అర్థం చేసుకుంటాడు.. వాటికి ఎంత సమర్థవంతమైన పరిష్కారాలు చూపుతాడు అనేది తమిళులను నమ్మించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రత్యక్ష రాజకీయ అనుభవం లేకపోవడం విజయ్‌కు ఒక పెద్ద ఎదురుదెబ్బ. పార్టీ సైద్ధాంతిక వైఖరి, విధానాలపై విజయ్ ఎంత స్పష్టత ఇస్తాడు అనేది కూడా కీలకం కానుంది.సినీ నటుడిగా తిరుగులేని స్టార్‌డమ్ సొంతం చేసుకున్న ఎంజీఆర్.. డీఎంకే పార్టీ నుంచి బయటకొచ్చి అన్నాడీఎంకే ( పార్టీని స్థాపించారు. పేద ప్రజల హృదయాలను గెలుచుకుని.. మూడుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. తన తుదిశ్వాస వరకు అసెంబ్లీలో మెజారిటీని నిలబెట్టుకున్నారు. ఎంజీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు తోడు.. ఆయనకు ఉన్న సినిమా ఇమేజ్ ఆయనను సీఎం కుర్చీలో కూర్చోబెట్టింది. ఎంజీఆర్‌ను ఒక దేవుడిలా ఆరాధించిన తమిళ తంబీలు.. ఆయన చనిపోయిన తర్వాత కూడా అన్నాడీఎంకే వెంటనే ఉన్నారు.ఎంజీఆర్ శిష్యురాలిగా, సినీ హీరోయిన్‌గా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన జయలలిత.. పురట్చి తలైవిగా ప్రజల మన్ననలు పొందారు. ఎంజీఆర్ మరణం తర్వాత అన్నాడీఎంకేను సమర్థవంతంగా నడిపి.. ఆరుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన జయలలిత.. తమిళ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఎన్నో ఆటంకాలు, అవరోధాలు, కేసులు, అవమానాలు ఎదురైనా.. ధైర్యంగా నిలిచిన పురట్చి తలైవి.. తాను మరణించే వరకు కూడా తిరుగులేని నాయకురాలిగా కొనసాగారు.డీఎంకే అధినేతగా, రచయితగా, సినీ రంగంతో బలమైన సంబంధాలు కలిగి ఉన్న కరుణానిధి.. ఐదుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. తన వాక్చాతుర్యం, రచనా నైపుణ్యంతో కరుణానిధి తమిళ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. తాను మరణించేవరకు కూడా తమిళ రాజకీయాల్లో చక్రం తిప్పారు. కరుణానిధి తర్వాత ఆయన కుమారుడు ఎంకే స్టాలిన్ ప్రస్తుతం సీఎంగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలోనే ఎంకే స్టాలిన్ కుమారుడు, సినీ హీరో ఉదయనిధి స్టాలిన్ కూడా రాజకీయాల్లోకి అరంగేట్రం చేసి.. ప్రస్తుతం తమిళనాడు డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు.తమిళ రాజకీయాల్లోకి వచ్చి కొత్తగా పార్టీని పెట్టి.. అంతగా సక్సెస్ కాని హీరోలు కూడా ఉన్నారు. రజినీకాంత్, కమల్ హాసన్, కెప్టెన్ విజయ్‌కాంత్ లాంటి వాళ్లు సినీ గ్లామర్ నుంచి రాజకీయాల్లోకి వచ్చినా.. దాన్ని అందిపుచ్చుకోలేకపోయారు. రజినీకాంత్, కమల్ హాసన్‌లకు తమిళ ప్రజల్లో అపారమైన ఫ్యాన్ బేస్ ఉన్నప్పటికీ.. రాజకీయాల్లో వారు ఆశించిన విజయం సాధించలేకపోయారు. దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం (డీఎండీకే) అనే పార్టీని స్థాపించిన కెప్టెన్ విజయ్‌కాంత్.. రాజకీయాల్లో కెప్టెన్‌గా నిలవలేకపోయారు. అనారోగ్య కారణాలతో 2023లో కెప్టెన్ మరణంతో ఆ పార్టీకి పెద్ద దిక్కులేకుండా పోయింది.గత కొన్ని దశాబ్దాలుగా రాజకీయాల్లోకి వస్తారని అభిమానులను ఉత్సాహంలో ఉంచిన రజినీకాంత్.. 2020 డిసెంబర్‌లో తాను పార్టీ పెట్టి రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. అయితే అనారోగ్య కారణాలు, ఆధ్యాత్మికత పేరుతో కేవలం నెల రోజుల్లోనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని రాజకీయాల్లోకి రావడం లేదని చెప్పడం.. తలైవా అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. రాజకీయాలకు సంబంధించి రజినీకాంత్ క్లారిటీగా లేకపోవడం, ఆయన ఆలస్యంగా నిర్ణయం తీసుకోవడం, పార్టీ విధివిధానాలపై స్పష్టత లేకపోవడం, చివరి నిమిషంలో వెనకడుగు వేయడం వంటివి రజినీకాంత్‌కు ప్రతికూలంగా మారాయి.రజినీకాంత్ కంటే ముందుగానే తమిళ రాజకీయాల్లోకి కమల్ హాసన్ అడుగుపెట్టారు. 2018లో మక్కల్ నీది మయ్యం పేరుతో ఒక పార్టీని స్థాపించారు. 2019 లోక్‌సభ ఎన్నికలు, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో కమల్ హాసన్ పార్టీ పోటీ చేసి.. ఎక్కడా కనీసం ప్రభావం చూపలేకపోయింది. చివరికి కమల్ హాసన్ కూడా ఓటమి పాలు కావడం ఎంఎన్ఎంకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. విశ్వనటుడుగా కమల్ హాసన్‌కు వ్యక్తిగతంగా మంచి ఇమేజ్ ఉన్నప్పటికీ.. పార్టీకి బలమైన సంస్థాగత నిర్మాణం లేకపోవడం, స్పష్టమైన రాజకీయ సిద్ధాంతం ప్రజల్లోకి తీసుకెళ్లకపోవడం, సినీ గ్లామర్‌ను ఓట్లుగా మలుచుకోవడంలో విఫలం కావడం వంటివి కమల్ హాసన్‌కు అడ్డంకులుగా నిలిచాయి. ఈ క్రమంలోనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు ప్రకటించిన మక్కల్ నీది మయ్యం.. డీఎంకే పార్టీకి మద్దతు తెలిపింది. దీనికి ప్రతిఫలంగా ఇటీవల డీఎంకే పార్టీ.. కమల్ హాసన్‌ను రాజ్యసభకు నామినేట్ చేసింది.తమిళ రాజకీయాలను స్ఫూర్తిగా తీసుకుని తెలుగులో కూడా సినిమా హీరోలు పార్టీలు పెట్టిన చరిత్ర కనిపిస్తోంది. అప్పట్లో ఎన్టీఆర్.. తెలుగుదేశం పార్టీని స్థాపించి అఖండ విజయంతో సీఎం కుర్చీని దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇదే స్ఫూర్తితో మెగాస్టార్ చిరంజీవి 2008 అసెంబ్లీ ఎన్నికల ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించినా.. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హవాలో కొట్టుకుపోయారు. ఆ తర్వాత పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి కేంద్రమంత్రి కుర్చీతో సరిపెట్టుకున్నారు. ఆ తర్వాత 2014 ఎన్నికలకు ముందు జనసేన పార్టీని స్థాపించిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. ఆ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ కూటమికి మద్దతు తెలిపారు. ఆ తర్వాత ఈ 3 పార్టీలు విడిపోయినా.. మళ్లీ 2024 ఎన్నికలకు కలిసి పోటీ చేసి.. ఘన విజయాన్ని సాధించాయి. దీంతో పవన్ కళ్యాణ్‌కు.. డిప్యూటీ సీఎం కుర్చీ దక్కింది.ఇక తమిళనాడు, తెలుగు రాజకీయాల్లో హీరోల సక్సెస్, ఫెయిల్యూర్ చూసిన తర్వాత 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు విజయ్ దళపతి.. ఏ స్థాయిలో ప్రభావం చూపుతాడు అనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠను రేపుతున్నాయి. ఈ ఎన్నికలే దళపతి విజయ్‌కి.. రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. ఎంజీఆర్, జయలలిత, కరుణానిధి లాగా రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని విజయ్ లిఖిస్తారా.. లేక రజినీకాంత్, కమల్ హాసన్ మాదిరిగా వెనకబడతారా అనేది వేచి చూడాల్సి ఉంది.

# మహేష్ బాబుకు మళ్ళీ నోటీసులు.

హైదరాబాద్, జూలై 7,

సాయి సూర్య డెవలపర్స్ కోసం సూపర్ స్టార్ మహేష్ బాబు ఒక కమర్షియల్ యాడ్ చేశారు. హీరోలు యాడ్స్ చేయడం మామూలే. అందుకు గాను వాళ్లకు కోట్ల రూపాయల పారితోషికం లభిస్తుంది. యాడ్స్ వల్ల హీరోలకు లాభం అనుకుంటే పొరపాటే. అప్పుడప్పుడు కేసుల్లో కూడా వాళ్ల పేర్లు రావచ్చు. సాయి సూర్య డెవలపర్స్ స్టార్ట్ చేసిన రియల్ ఎస్టేట్ వెంచర్ కోసం మహేష్ చేసిన యాడ్ ఆయన పేరు కేసుల్లో రావడానికి కారణమైంది.సాయి సూర్య డెవలపర్స్, అలాగే సురానా గ్రూప్ కంపెనీలలో ఆర్థిక అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి దాంతో ఈడీ (ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్) విచారణ చేపట్టింది. ఆ కంపెనీ యాడ్ చేసిన మహేష్ బాబును విచారణకు రావాల్సిందిగా ఏప్రిల్ నెలలో నోటీసులు ఇచ్చింది.సాయి సూర్య డెవలపర్స్ రియల్ ఎస్టేట్ వెంచర్ కేసులో తాజాగా రంగారెడ్డి కన్స్యూమర్ కమిషన్ నుంచి మహేష్ బాబుకు నోటీసులు వచ్చాయి. ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు తీసుకోకుండా వెంచర్ స్టార్ట్ చేశారని, డబ్బులు కట్టిన వినియోగదారులకు స్థలాలు ఇంకా ఇవ్వలేదని సమాచారం. స్థలాలకు బదులు తాము కట్టిన డబ్బులు వెనక్కి తిరిగి ఇవ్వాలని కస్టమర్లు కోరగా అది కూడా సాయి సూర్య డెవలపర్స్ చేయలేదు



దాంతో రంగారెడ్డి కన్స్యూమర్ కమిషన్ ను వాళ్ళు ఆశ్రయించారు. ఫిర్యాదులో మహేష్ బాబును మూడో ప్రతివాదిగా పేర్కొన్నారు. యాడ్ చేయడమే అందుకు కారణం.సాయి సూర్య డెవలపర్స్ యాడ్ చేసినందుకు మహేష్ బాబు ఐదు కోట్ల 90 లక్షల రూపాయలు తీసుకున్నట్లు సమాచారం. అందులో మూడున్నర కోట్ల రూపాయలు నగదు రూపంలో, రెండున్నర కోట్ల రూపాయలను ఆన్లైన్ ట్రాన్స్ఫర్ ద్వారా తీసుకున్నారట. సినిమాల విషయానికి వస్తే... దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమా ఎస్ఎస్ఎంబీ29 మహేష్ చేస్తున్న సంగతి తెలిసిందే.

# దక్షిణ భారతంలో ఇలాంటి స్కూల్ మరొకటి ఉండదేమో!

నెల్లూరు: సౌత్ ఇండియాలో ఇన్ని వసతులు ఉన్న స్కూల్ మరొకటి ఉండదేమోనని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. నెల్లూరు నగరంలో వీఆర్(వెంకటగిరి రాజా వారి) మున్సిపల్ కార్పోరేష్ హైస్కూల్ ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఎంతోమంది ప్రముఖులు చదువుకున్న వీఆర్ హైస్కూల్ గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురై మూతపడింది. 1875లో నగరం నడిబొడ్డున 12 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన పాఠశాలలో స్థానికులతో పాటు పొరుగు జిల్లాల నుంచి వచ్చి ఎంతోమంది విద్యార్థులు చదువుకున్నారు. ఈ పాఠశాలలోనే చదువుకున్న పురపాలక శాఖ మంత్రి నారాయణ చొరవ తీసుకుని రూ.15 కోట్ల వ్యయంతో పాఠశాలను ఆధునీకరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దిన వీఆర్ మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ ను పురపాలక శాఖ మంత్రి నారాయణతో కలిసి మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ ఎండీ ఫరూక్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.షరణితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పీ-4 స్ఫూర్తితో డీఎస్ ఆర్ గ్రూప్స్ నిధులతో మూలాపేటలో బాలికల ఉన్నత పాఠశాల, వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో ఆర్ ఎస్ ఆర్ మున్సిపల్ హైస్కూల్ లో మౌలిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన చేశారు.

# 91 గ్రామాలకు సోలార్ వెలుగులు

హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్)

తెలంగాణలో 81 గ్రామాలను రూ. 1,273 కోట్లతో సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామాలుగా మార్చేందుకు రెడ్కో టెండర్లు పిలిచింది. ఇందులో రూ. 400 కోట్లు కేంద్రం, రూ. 873 కోట్లు రాష్ట్రం భరిస్తాయి. 16,840 వ్యవసాయ బోర్లు, 40,349 ఇళ్లకు సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తారు. రైతులు మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించి యూనిట్‌కు రూ. 3.13 ఆదాయం పొందవచ్చు. ఈ పథకం విజయవంతమైతే.. గ్రామాల్లో కరెంట్ బిల్లుల భారం పూర్తిగా తగ్గుతుంది.తెలంగాణ వ్యాప్తంగా 81 గ్రామాలను సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామాలకు మార్చేందుకు రంగం సిద్ధమవుతోంది. ఇళ్ల పైకప్పులు, వ్యవసాయ బోర్లకు, ఇతర విద్యుత్ కనెక్షన్లన్నింటికీ సౌరశక్తిని వినియోగించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు రూ. 1,273 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్ట్ కింద సౌర ఫలకాల ఏర్పాటుకు రెడ్కో టెండర్లను ఆహ్వానించింది. మొత్తం వ్యయంలో రూ. 400 కోట్లను కేంద్ర నూతన ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ రాయితీగా అందించనుంది. మిగిలిన రూ. 873 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. జూలై 24లోగా టెండర్లను దాఖలు చేయాలని రెడ్కో సూచించింది.ఈ 81 గ్రామాల్లో 16,840 వ్యవసాయ బోర్లు ఉన్నాయి. ఒక్కో బోరుకు 7.5 కిలోవాట్ల స్థాపిత సామర్థ్యం గల సౌర ఫలకాలను ఏర్పాటు చేస్తారు. సౌర విద్యుత్ ద్వారా ఉత్పత్తి అయిన కరెంటును బోరుకు వాడుకున్న తర్వాత మిగిలింది సాధారణ గ్రిడ్‌కు సరఫరా అవుతుంది. ఈ విధంగా సరఫరా చేసిన విద్యుత్‌కు గాను బోరు యజమానికి యూనిట్‌కు రూ. 3.13 చొప్పున డిస్కంలు చెల్లిస్తాయి. దీనివల్ల రైతలకు పంటల సాగుతో పాటు అదనపు ఆదాయం కూడా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.ప్రస్తుత అంచనాల ప్రకారం 7.5 కిలోవాట్ల సామర్థ్యంతో ఫలకాలను ఏర్పాటు చేయడానికి దాదాపు రూ. 4.50 లక్షల వరకూ ఖర్చవుతుంది. ఇందులో 30 శాతం కేంద్రం రాయితీగా ఇస్తుంది. మిగిలిన సొమ్మునంతా రైతుల తరఫున ఈ 81 గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా సౌర కంపెనీలకు చెల్లిస్తుంది. ఇది రైతులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ గ్రామాల్లో ఉన్న 40,349 ఇళ్లపై ఒక్కోదానికి 2 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ పలకాలను ఏర్పాటు చేయాలని రెడ్కో మరో టెండర్ పిలిచింది. మొత్తం 80,698 కిలోవాట్ల స్థాపిత సామర్థ్యంతో ఈ ఫలకాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.వ్యవసాయ బోర్లు (126.30 మెగావాట్లు), గృహాలు (80.69 మెగావాట్లు) కలిపి మొత్తం 206.99 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో సౌర ఫలకాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ పథకానికి మొత్తం రూ. 1,273 కోట్లు కేటాయించినందున, సగటున ఒక మెగావాట్‌కు రూ. 6.15 కోట్లు వెచ్చించనున్నారు. భూమి అందుబాటులో ఉంటే మెగావాట్‌కు రూ. 4 కోట్లలోపే ఖర్చవుతుందని రెడ్కో అంచనా వేస్తున్నప్పటికీ, ఈ గ్రామాల్లో భూసేకరణ లేకుండా బోర్ల వద్ద, ఇళ్లపై సౌరవిద్యుత్ ఏర్పాటుకు ఈ వ్యయం చేయనున్నారు.ఈ పైలట్ పథకం ఈ 81 గ్రామాల్లో విజయవంతమైతే, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని గ్రామాల్లో సౌరవిద్యుత్ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. కాగా, ఈ సౌర విద్యుత్ అందుబాటులోకి వస్తే ఈ గ్రామాల్లో కరెంట్ బిల్లులు చెల్లించాల్సిన పనిలేదు. ఇప్పటికే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుండగా..ఇకపై దాని అవసరం కూడా ఉండకపోవచ్చు

# కర్పూరంతో అసంఖ్యాకమైన ఆరోగ్య ఉపయోగాలు

### -ఆయుర్వేద చికిత్సలో కర్పూరాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు

### -కర్పూరం ఎన్ని రకాలో తెలుసుకుందాం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

కర్పూరం అనేది మనకి తెలిసినంతవరకు సుగంధంగానూ, కొన్ని వంటకాలలోనూ, హిందువులు తమ పూజాకార్యక్రమాలలో దేవునికి హారతి ఇవ్వడానికి ఉపయోగిస్తారు. ఇది మైనములా తెల్లగానూ పారదర్శకంగానూ ఉండే ఒక ఘాటైన వాసన గల పూజా ద్రవ్యము. ఇది రసాయనాలతో కృత్రిమంగా తయారయింది అనుకుంటారు. చాలామంది. కానీ, కర్పూరం చెట్టు నుండి ఉత్పత్తి అవుతుంది అన్నది అక్షర సత్యం. అండి కర్పూరం కాంఫర్ లారెల్ లేదా సిన్నమొముం క్యాంఫొర (కుటుంబం: లారేసీ ) అనే చెట్టునుండి లభ్యమవుతుంది. కర్పూరాన్ని ఆ చెట్ల ఆకులు, కొమ్మలనుండి తయారు చేస్తారు. అలాగే కొన్ని రకాలైన తులసి(కర్పూర తులసి)జాతులనుడి కూడా కర్పూరాన్ని తయారుచేస్తారు. కర్పూర చెట్ల కాండంమీద గాట్లు పెడతారు. ఆ గాట్లలోంచి పాలు వస్తాయి. ఆ పాలతో కర్పూరం తయారౌతుంది. కర్పూరం చెట్టు వంద అడుగుల వరకూ పెరిగే సుందరమైన నిత్య హరిత వృక్షం. చక్కని సువాసన కలిగిన పట్ట కలిగి ఉంటుంది. ఆకులు పొడవుగా ఉండి ఫిబ్రవరి, మార్చి నెలల్లో రాలతాయి . పువ్వులు చిన్నవిగా ఉంటాయి. పండ్లు ముదురు ఆకుపచ్చని రంగులో ఉండి అక్టోబర్‌లో పక్వానికి వస్తాయి. ఈ చెట్లు చైనా, జపాన్ దేశాల్లో విస్తారంగా పెరుగుతాయి. మన దేశంలో దీనిని నీలగిరి కొండల్లో పెంచుతారు. అలాగే మైసూర్‌లోనూ, మలబార్ ప్రాంతంలోనూ కర్పూరం చెట్లు కనిపిస్తాయి.కర్పూరం చాలా రకాలుగా ఉంటాయి. ఒక్కో రకం ఒక్కో విధంగా మనకి ఉపయోగ పడుతుంది.చపచ్చకర్పూరం: కర్పూరం చెట్టు వేర్లు, మాను, కొమ్మలను నీళ్లలో వేసి మరిగించి, డిస్టిలేషన్ పద్ధతిలో సేకరించే కర్పూరాన్ని పచ్చకర్పూరం అంటారు. దీనిని ఔషధ ప్రయోగాలకు వాడుకోవచ్చు. దీనిని ఎక్కువగా వంటలలో వాడతారు. కాటుకని ఈ పచ్చ కర్పూరంతోనే చేస్తారు. అంజనం వేయడానికి కూడా దీనినే వాడతారు.చహారతి కర్పూరం: టర్‌పెన్‌టైన్ నుంచి రసాయనిక ప్రక్రియ ద్వారా తయారుచేసే కృత్రిమ కర్పూరాన్ని హారతి కర్పూరం (సి10హెచ్16ఓ) అంటారు. దీనిని ఔషధ ప్రయోగాలకు వాడకూడదు.చరస కర్పూరం: చిన్న పిల్లలకి ఒంట్లో ఉన్న దోషాలు పోవడానికి ఆముదంతో కలిపి కర్పూరం పట్టిస్తారు. దానిని రస కర్పూరం అంటారు.

చభీమసేని కర్పూరం: సహజముగా మొక్క నించి తయారుగా లభించే కర్పూరాన్ని భీమసేని కర్పూరం లేదా అపక్వ కర్పూరం అంటారు. దీనిని ఔషధ ఉపయోగాలకోసం విరివిగా వాడుతూ ఉంటారు.చసితాభ్ర కర్పూరం: ఇది తెల్లని మేఘంలాగా కనిపిస్తుంది కనుక దీనికి ఆ పేరు వచ్చింది.

చహిమవాలుక కర్పూరం: ఇది మంచులాంటి రేణువులు కలిగి ఉంటుంది.

చఘనసార కర్పూరం: ఇది మేఘంలాంటి సారం కలిగినది.

చహిమ కర్పూరం: ఇది మంచులాగా చల్లగా ఉంటుంది.ఇవే కాక ఉదయ భాస్కరము, కమ్మ కర్పూరము, ఘటికము, తురు దాహము, హిక్కరి, పోతాశ్రయము, పోతాశము, తారాభ్రము, తుహినము, రాత్రి కరము, విధువు, ముక్తాఫలము, రస కేసరము, ప్రాలేయాంశువు, చంద్ర నామము, గంబూరము, భూతికము, లోక తుషారము, శుభ్ర కరము, సోమ సంజ్ఞ, వర్ణ కర్పూరం, శంకరావాస కర్పూరం, చీనా కర్పూరం అని చాలా రకాల కర్పూరాలున్నాయి.కర్పూరం వలన అసంఖ్యాకమైన ఆరోగ్య ఉపయోగాలు ఉన్నాయి. ఆయుర్వేద చికిత్సలో కర్పూరాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అసలు కర్పూర సువాసన పీలిస్తే చాలు శారీరక రుగ్మతలన్నీ పోయినట్లు, సేద తీరినట్లు ఉంటుంది. మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

కొన్ని ముఖ్యమయిన ఆరోగ్య లాభాలు:

1. స్వల్ప గుండె సమస్యలు, అలసట సమస్యలకు కొద్ది మొత్తం కర్పూరం వాడితే ఫలితముంటుంది.

2. అన్ని రకాల ఆర్థరైటిస్, రుమాటిక్ నొప్పుల నివారిణిగా, నరాల సంబంధమైన సమస్యలు, వీపు నొప్పికి కూడా ఇది బాగా పనిచేస్తుంది.

3. పుండ్లు మానడానికి, పిల్లలకు గజ్జి, బొబ్బలు తగ్గడానికి, బ్రాంకయిటిస్, పలు రకాల ఇన్ఫెక్షన్లకు కర్పూరం ఉపయోగిస్తారు.

4. నాసికా సమస్యలకు యాంటిసెప్టిక్ గా కూడా దీనిని ఉపయోగిస్తారు. అందుకే విక్సు వెపోరబ్. ఆయింట్మెంట్లన్నిటిలోనూ, చర్మం పై పుతగాపూసే లేపనములలోను, శ్వాసనాళాల లో ఊపిరి సలపడానికి వాడే మందులలోను వాడుతారు.

5. కర్పూరం నూనెలో దూదిని తడిపి లెప్రసీ వ్యాధివల్ల ఏర్పడిన గాయంమీద ప్రయోగిస్తే త్వరితగతిన మానుతుంది.

6. కర్పూరాన్ని పొడిచేసి, నోటిలో ఉంచుకొని లాలాజలాన్ని మింగుతుంటే అతి దప్పిక తగ్గుతుంది.

7. కాలుష్యాన్ని పోగొట్టి, వాతావరణాన్ని స్వచ్ఛంగా మారుస్తుంది. 8. అంటువ్యాధులు ప్రబలకుండా చేస్తుంది.

9. కళ్ళకు మేలు చేస్తుంది కనుకనే కాటుకలో దీనిని వాడతారు. జలుబును, కఫాన్ని తగ్గిస్తుంది.

10 మానసిక జబ్బులను సైతం పోగొడుతుంది.

11.రక్తాన్ని శుద్ధి చేసి రక్త ప్రసరణ సవ్యంగా ఉండేలా చేస్తుంది.

12.అలజడులు, ఆందోళనలు తగ్గించి ఆనందాన్ని, ఆహ్లాదాన్ని ఇస్తుంది.

13. దేవాలయం లాంటి పవిత్ర ప్రదేశంలో కూడా స్త్రీ, పురుషుల మధ్య ఆకర్షణ కలిగే అవకాశం ఉంది. మనసు చంచలమయ్యే ప్రమాదం ఉంది. అలాంటి కామం, కోరికలు కలక్కుండా కర్పూరం మేలు చేస్తుంది.

14. పురుగుల మందులు, చెడువాసనల నిర్మూలానికి, బట్టలను కొరికి తినే చెదపురుగులు, నిర్మూలనకు ఉపయోగిస్తుంటారు.

# గులాబీ నేతల సైలెంట్ ఎందుకు..

కరీంనగర్, జూలై 7,

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది కరీంనగర్ జిల్లానే.. అంతేకాకుండా గులాబీ పార్టీకి ఆజిల్లానే ఊపిరి పోసింది.. అప్పుడు తెలంగాణ ఉద్యమ సమయంతో పాటు.. అధికారంలోకి రావడంలో కరీంనగర్ జిల్లానే అండగా నిలిచింది.. అలాంటి జిల్లాలో బిఆర్ఎస్ నేతలు కొంతకాలంగా పూర్తిగా సైలెంటై పోయారు. కీలక నేతలంతా హైదరాబాద్‌లోనే మకాం వేస్తున్నారు. ఒక్కటి.. రెండు కార్యక్రమాలు చేసి.. చేతులు దులుపుకుని వెళ్లి పోతుండటంతో గులబీ శ్రేణులకు దిశానిర్ధేశం లేకుండా పోయిందంట. బీఆర్ఎస్‌కు కంచుకోటగా నలిచిన కరీంనగర్ జిల్లా. గతంలో.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా గులాబీ పార్టీకి కంచుకోట.. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి 2018 ఎన్నికల వరకు.. అక్కడ ఆ పార్టీ పట్టు నిలుపుకుంటూ వచ్చింది. అన్ని ఎన్నికల్లో 90 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ ఖాతాలో పడ్డాయి. 2023 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గాలిలో?13 స్థానాలకు గాను 5 అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. మిగతా నియోజకవర్గాల్లో కూడా గట్టి పోటీ ఇచ్చింది. సహజంగా కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత తొలి 6 నెలలు ప్రతిపక్షాలు సైలెంట్‌గా ఉంటాయి. 16 నెలలు గడుస్తున్నా కనపించని బీఆర్ఎస్ దూకుడు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నా.. బీఆర్ఎస్ దూకుడు మాత్రం కనబడటం లేదు. ఇప్పటికీ కరీంనగర్ జిల్లాలో గులాబీ పార్టీ క్యాడర్ బలంగానే ఉంది.. హుజురాబాద్ ఎంఎల్ఎ కౌశిక్ రెడ్డి ఒక్కరే కాస్తా దూకుడుగా వెళ్తున్నారు. మిగితా నేతలంతా.. ఏదైనా పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమం ఉన్నప్పుడు మాత్రమే స్పందిస్తున్నారు. కేటిఆర్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు మాత్రం హడావుడి చేస్తున్నారు. మిగితా సమయాల్లో చడీ చప్పుడు చేయడం లేదు. మాజీ ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి, పుట్ట మధు, కోరుకంటి చందర్. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులంతా సైలెంటయ్యారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మంథని మాజీ ఎంఎల్ఎ పుట్ట మధు, రామగుండం మాజీ ఎంఎల్ఎ కోరుకంటి చందర్, మానకొండూరు మాజీ ఎంఎల్ఎ రసమయి బాలకిషన్, హుస్నాబాద్ మాజీ ఎంఎల్ఎ సతీష్ బాబు తదితర నేతలు పూర్తిగా దూకుడు తగ్గించారు. గెలిచిన ఎంఎల్ఎలు మాత్రం అప్పుడప్పుడు ప్రెస్ మీట్ పెడుతూ ఉన్నామంటే ఉన్నాం అనిపించుకుంటున్నారు. సైలెంట్ అయిన మాజీ మంత్రి గంగుల కమలాకర్. త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇక్కడ మాత్రం అందుకు తగ్గట్టుగా సమావేశాలు జరగడం లేదు. క్యాడర్ను ఏ మాత్రం సమయత్తం చేయడం లేదు. మెజారిటీ నేతలు అంతా హైదరాబాద్లో ఉంటున్నారు. పార్టీ ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తే మాత్రం నియోజకవర్గాలకు వచ్చి కార్యక్రమాలు నిర్వహించి వెళ్తున్నారు. ఎప్పుడు దూకుడుగా ఉండే మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా సైలెంట్ అవ్వడం చర్చనీయాంశంగా మారింది. సమయం చూసి దూకుడు పెంచుతారంట. గతంలో తరచూ పార్టీ సమీక్షా సమావేశాలు నిర్వహించేవారు.. ఇప్పుడు ఆరు నెలల నుంచీ ఒక్క సమావేశం కూడా నిర్వహించ లేదు. ప్రధాన పార్టీ బీఆర్ఎస్ సైలెంట్గా ఉండటంతో.. కాంగ్రెస్‌తో పాటు బిజెపి ఆ జిల్లాలో బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. అయితే తాము సమయం చూసి దూకుడు పెంచుతామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారంట. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి కాంగ్రెస్‌కి గుణపాఠం చెబుతామని క్యాడర్‌కి భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారంట. అదేమంటే ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంస్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ముందుకు రావడం లేదని అంటున్నారంట. మరి గులాబీ నేతలు యాక్టివ్ అయ్యేది ఎప్పుడో కాని అప్పటికి ఆ పార్టీ క్యాడర్ చెల్లచెదురు అయిపోయే పరిస్థితి కనిపిస్తోంది. మొత్తమ్మీద జిల్లా బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ పగ్గాలు చేజారక మౌనముద్ర దాలుస్తుండటం .. కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితమవ్వడం, తమ నేతలు అడ్రస్ లేకుండా పోవడంతో జిల్లా పార్టీ శ్రేణులు ఏ చిన్న పని వచ్చినా దిక్కులు చూడాల్సి వస్తోందంట.

# వాటర్ వార్...

హైదరాబాద్, జూలై 7,

తెలంగాణలో డైవర్షన్ రాజకీయాలు నడుస్తున్నాయా? అధికార పార్టీ లేవనెత్తిన అంశాలను పక్కదారి పట్టేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోందా? రోజుకో అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల అటెన్షన్‌ను తనవైపు డైవర్ట్ చేస్తోందా? బీజేపీని కార్నర్ చేసేందుకు బీఆర్ఎస్ వేసిన ఎత్తుగడా? అవుననే అంటున్నారు కాంగ్రెస్ నేతలు. అసలు ఏం జరుగుతోంది? శనివారం కేటీఆర్.. ఆదివారం హరీష్‌రావు.. అధికార పార్టీ నేతలు లేవనెత్తిన అంశాలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తోంది బీఆర్ఎస్. రేవంత్ సర్కార్‌ని ఇరుకున పెట్టేందుకు రోజుకో అంశాన్ని తెరపైకి తెస్తున్నారు ఆ పార్టీ నేతలు. పాలమూరు రైతులను మోసం చేసే కుట్ర జరుగుతోందన్నది ఎమ్మెల్యే హరీష్‌రావు మాట. హరీష్‌రావు వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ గట్టిగానే కౌంటరిచ్చారు. ప్రతీ ఏడాది జులై చివర్లో లేకుంటే ఆగస్టు మొదటి వారంలో కల్వకుర్తి మోటార్లు ఆన్ చేసి పంటలకు నీరందిస్తామని తెలిపారు. ఈసారి అదే విధానం అమలు చేస్తామని, ఈ విషయంలో రైతులు సందేహించాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలంటూ హరీశ్‌రావు పదే పదే మాట్లాడటాన్ని తప్పుపట్టారు. పదేళ్లలో చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిందిపోయి బీఆర్ఎస్.. మేడిగడ్డ, కల్వకుర్తి అంటూ రైతులను మోసం చేయాలని చూస్తోందన్నారు. బీఆర్ఎస్ అసమర్ధత, నిర్లక్ష్యం, నిర్వాకం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందన్నారు.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఇప్పటికీ ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి సదరు మంత్రి ఉత్తమ్. గతంలో మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల, అక్కణ్నుంచి ఎల్లంపల్లికి లిఫ్ట్ చేసిన 160 టీఎంసీలలో దాదాపు 57 టీఎంసీల నీళ్లు గేట్లు ఎత్తి సముద్రానికి పంపించి ప్రజాధనాన్ని గోదారిలో పోసిన విషయం మరిచిపోయారా? అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసిన ప్రకారం మేడిగడ్డ దగ్గరి కన్నెపల్లి పంప్ హౌజ్? నుంచి నీటిని లిఫ్ట్ చేసి తర్వాత అన్నారం, సుందిళ్లకు నీటిని ఎత్తిపోయాలన్నారు. ఆ మూడు బ్యారేజీలను తప్పుడు సాంకేతిక టెక్నాలజీతో గత ప్రభుత్వం నిర్మించిందని, ఈ బ్యారేజీలు ప్రమాదకరంగా ఉన్నాయని ఎన్‌డీఎస్ఏ హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంతకీ బీఆర్ఎస్ నేత హరీష్‌రావు ఏమన్నారు? కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద నీరు తీసుకునే స్థాయి కంటే రెండున్నర మీటర్ల ఎక్కువ ఎత్తులో నీళ్లు ఉన్నాయన్నారు. అయినా మోటార్లను ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేడిగడ్డ సంబంధం లేకుండా కన్నెపల్లి నుంచి నీళ్లు తీసుకోవడానికి అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. సాగునీటి కోసం రైతులు అల్లాడు తుంటే, ప్రభుత్వం ఈ విషయంలో ఉదాసీనంగా ఉండటాన్ని తప్పుబట్టారు. రైతులను ఆదుకోవడానికి తక్షణమే పంప్‌హౌస్ మోటార్లను ప్రభుత్వం ప్రారంభిస్తుందా లేకుంటే తాము వెళ్లి ఆన్ చేస్తామని నిలదీశారు. అన్ని జిల్లాల నుంచి లక్షలాది మంది రైతులతో పంప్‌హౌస్‌కి మోటార్లను ఆన్ చేస్తామని హెచ్చరించారు హరీష్‌రావు.

# పల్లెలకు ఇంటర్నెట్ సేవలు

హైదరాబాద్, జూలై 7,

తెలంగాణ ప్రభుత్వం టి-ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని కోటి ఇళ్లకు ఇంటర్నెట్ కనెక్షన్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ విజ్ఞానాన్ని పొందుతున్నారని ఏఐ సంబంధిత సంస్థ 'పెర్‌ప్లెక్సిటీ' సహ-వ్యవస్థాపకుడు, అఖా అరవింద్ శ్రీనివాస్ ఇటీవల 'ఎక్స్'లో ప్రశంసించారు. వాయిస్ మోడ్ ద్వారా రీసెర్చ్ అసిస్టెంట్‌ను ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకుంటూ పాఠ్యపుస్తకాలకు మించిన విజ్ఞానాన్ని విద్యార్థులు పొందుతున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి అరవింద్ శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు తెలిపారుఅరవింద్ శ్రీనివాస్ ప్రశంసలకు స్పందిస్తూ,.. మంత్రి శ్రీధర్‌బాబు కూడా 'ఎక్స్'లో ధన్యవాదాలు తెలిపారు. గత ఆగస్టులో తాను అరవింద్ శ్రీనివాస్‌ను కలిసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కృత్రిమ మేధ (ఏఐ)కి ఇస్తున్న ప్రాధాన్యాన్ని, టి-ఫైబర్ ద్వారా మారుమూల పల్లెల్లోనూ ఇంటర్నెట్ సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని వివరించినట్లు గుర్తు చేశారు. 'మా ప్రభుత్వ కృషి వల్ల అడవి శ్రీరామపూర్ వంటి ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా 'పెర్‌ప్లెక్సిటీ ఏఐ' వంటి సిలికాన్ వ్యాలీ-గ్రేడ్ టెక్నాలజీలను యాక్సెస్ చేయగలుగుతున్నారు. డిజిటలీకరణలో గ్రామీణ-పట్టణ అంతరాన్ని తగ్గించడానికి తెలంగాణ కట్టుబడి ఉంది. మా పురోగతిని వేగవంతం చేయడంలో మాతో కలిసి పనిచేయాలని ఆహ్వానిస్తున్నా.' అని శ్రీధర్ బాబు వెల్లడించారు.టి-ఫైబర్ (తెలంగాణ ఫైబర్ గ్రిడ్) ప్రాజెక్ట్ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ కార్యాలయాలకు, వ్యాపార సంస్థలకు, విద్యాసంస్థలకు హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ఆన్‌లైన్ విద్య, రిమోట్ లెర్నింగ్ అవకాశాలు మెరుగుపడతాయి. విద్యార్థులు ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని పొందగలరు. టెలిమెడిసిన్ సేవలు అందుబాటులోకి వచ్చి, మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయి. చిన్న వ్యాపారాలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి అవకాశం లభిస్తుంది. ఈ-గవర్నెన్స్ సేవలు ప్రజలకు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయి.

# దొంగ నోట్ల ముఠా గుట్టు రట్టు

రాయచోటి జిల్లా వాయల్పాడు లో 3లక్షల 67వేల 500 రూపాయలు విలువ గల నకిలీ 500 రూపాయల నోట్లు చలామణి చేస్తున్న. పెద్ద ముఠా గుట్టు ను అన్నమయ్య జిల్లా పోలీసులు రట్టు చేసారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వివరాలు వెల్లడించారు. వాయల్పాడు లోని లక్కీ వైన్ షాపులో మేనేజర్ నవీన్ కుమార్ దగ్గరకు గత నెల 26వ తేదీన 500 రూపాయల తో మద్యం కొనేందుకు కాలేషా అనే వ్యక్తి వచ్చి మద్యం కొనడంతో పట్టుబడిన దొంగ నోట్లు ముఠా చలా మనీ చేస్తున్న యువకులను మద్యం షాపు యజమాని ప్రశ్నించడంతో వెలుగులోకి ఉదయం వచ్చింది. చలామణి చేస్తున్న వారిపై మద్యం షాప్ యజమాని వాయల్పాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు చక్కగా వ్యవహరించి రాత్రి సమయాలలో దొంగ నోట్లు చలామణి చేస్తున్న వారిని పట్టుకున్నారు

వీరిని వాయల్పాడు ప్రధాన రహదారి క్రాస్ వద్ద నయారా పెట్రోల్ బంక్ వద్ద ఉన్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో. వారిని అదుపులోకి తీసుకున్నారు. పదిమందిని అదుపు లోకి తీసుకొనగా కర్ణాటక చెందిన వ్యక్తి ఒకరు పరారులో ఉన్నట్లు మీడియా సమావేశంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాశాఖ నాయుడు తెలిపారు.

# మల్లంపేట రహదారి పై స్దానికుల ధర్నా

కుత్బుల్లాపూర్

మల్లంపేట నక్ష ప్రకారం ( పాత హైదరాబాదు )రహదారి ని తక్షణమే ఓపన్ చేయాలని మల్లంపేట గ్రామస్తులు దర్నాకు దిగారు. ఆదివారం ప్రణీత్ ఆంటీలియా ప్రహరీ గోడ ను కూల్చావేసారని ఆవేదన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించిన విషయం తెలుసుకొని మల్లంపేట స్దానికులు ఎదురు నిరసన వ్యక్తం చేసారు. ప్రణీత్ ఆంటీలియా గేట్ ను తక్షణమే ఓపన్ చేయాలని ధర్నాకు దిగారు. గతం లో గ్రామ నక్ష ప్రకారం హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసాం. హైడ్రా చొరవతో పాత హైదరాబాద్ రోడ్డు, అంతర్గత రోడ్లు కూల్చి వేశారు. మల్లంపేట ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్యలు ఉండవని మల్లం పేట అవుటర్ రింగు రోడ్డు వద్ద వాహనాల రాకపోకలు సాగించేలా ప్రణీత్ ఆంటీలియా ప్రహరీ ని తొలగించారు.

దీంతో నిన్న తమ ప్రహరీ గోడ తొలగింపు అన్యాయమని తనకు న్యాయం చేయాలని ప్రణీత్ యాంటీలియా వాసులు దర్మా చేయగా మా మల్లంపేట రహదారి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని మల్లంపేట వాసులు ధర్నా కు దిగారు.

చిత్తూరు జిల్లాలో జగన్ పర్యటన

మాజీ సీఎం జగన్ జూలై 9న చిత్తూరు జిల్లా పర్యటన చేయనున్నారు. బంగారుపాళ్యం మార్కెట్ యార్డుకు వెళ్లి మామిడి రైతులను పరామర్శించనున్నారు. తర్వాత రెండు రోజులు కడప జిల్లాలో పర్యటించనున్నారు. సోమవారం పులివెందులకు చేరుకుని, మంగళవారం ఉదయం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్కు వెళ్లి నివాళులర్పిస్తారు.

# దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## నరసరావుపేటలో బైక్ ర్యాలీ నిర్వహించిన నాయకులు

నరసరావు పేట,

కార్మిక చట్టాల రక్షణ కోసం లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈనెల తొమ్మిదిన జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సోమవారం జిల్లా కేంద్రమైన నరసరావుపేట లో మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు కార్మికుల బైక్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్ ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్ జిల్లా కోశాధికారి డి శివకుమారి, సిలార్, మసూద్, షేక్ చిన్న అల్లా బక్షు, కిరణ్, సైదా, గూడ సామ్రాజ్యం, పిడియం నాయకులు వై. వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, బి శ్రీను, సిఐటియు నాయకులు యం. రాంబాబు, పులిగుజ్జు జాన్, ఐజాక్, దేవదానం, ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి ఆసుపత్రి సీజ్

భువనగిరి

భువనగిరి గాయత్రి ఆసుపత్రి పై ఎస్వోటీ పోలీసులు దాడి చేసారు. అర్ధరాత్రి డాక్టర్ శివ కుమార్ ఇద్దరు మహిళలకు అబార్షన్ చేపారు. గాయాత్రి ఆసుపత్రి అబార్షన్లకు అడ్డాగా మారింది పలు పిర్యాదులందఆయి. దాంతో పోలీసులు దాడులు జరిపారు. డాక్టర్ శివకుమార్ 2022లో ఆలేర్ లో బాలికకు అబార్షన్ చేసి రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. దాంతో అప్పట్లో స్వాతి ఆసుపత్రి ని వైద్యాధికారులు సీజ్ చేసారు. ఆ తరువాత పేరు మార్చి గాయత్రి ఆసుపత్రిగా రన్ చేస్తున్నారు. అబార్షన్ కు 50,000 తీసుకొని వైద్యం అందిస్తున్నారు డాక్టర్ శివకుమార్ . గాయత్రి హాస్పిటల్ ఏర్పాటు చేశాక ఎన్ని అబార్షన్లు చేశాడంటూ రికార్డ్స్ భువనగిరి ఎస్ఓటి పోలీసులు పరిశీలించారు. డాక్టర్ శివకుమార్ను భువనగిరి పోలీసులకు హ్యాండోవర్ చేసారు.

===============================లీలీలీ

# చింతపల్లి హెచ్.ఎన్.టిసి కార్మికుల డిమాండ్ల సాధనకు సమ్మెకు సిద్ధం.

## సిఐటియు నాయకులు సాగిన చిరంజీవి

చింతపల్లి/అరకులోయ

చింతపల్లి మండలంలోని హెచ్ఎన్ టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జూలై 9 న దేశ వ్యాప్త సమ్మెలో హెచ్ఎన్ టి సి కార్మికులు పాల్గొంటున్నట్లు ప్రకటించిన సిఐటియు నాయకులు సాగిన చిరంజీవి తెలిపారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు చిరంజీవి మాట్లాడుతూ హెచ్ఎన్ టీ సీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోళ్లను రద్దు చేయాలని పర్మిట్ చేయాలని తదితర డిమాండ్లపై దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మెలో ప్రజా ప్రదం చేయాలని కరపత్రాలు పంచారు. డిమాండ్స్. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఐటిడిఏ డైల్వేజి కార్మికులకు పీఎఫ్ ఇ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని. కార్మికులు అందరికీ రెగ్యులర్ చేయాలని మృతి చెందిన కార్మికుల కుటుంబానికి ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని. డిమాండ్లతో జూలై 9న జరుగుతున్న దేశవ్యాప్తంగా సమ్మెలో పాల్గొవాలని అని అన్నారు. ఈ కార్యక్రమానికి. హెచ్ఎన్ టిసి కార్మికులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

గాలివీడు:తన భార్య కాపురానికి రాలేదని ఓ వ్యక్తిచేసుకున్నట్లు ఆత్మహత్య ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. అరవీడు పంచాయతీ మల్లసానివాళ్లపల్లెకు చెందిన తుపాకుల గోపాల్ మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో అతని భార్య రమణమ్మ పుట్టింటికి వెళ్లిపోయింది.

## ఝురికోన మడుగులో యువకుడు గల్లంతు

రాయచోటీ జూలై 7,

స్నేహితులతో కలిసి సరదాగా ఝురికోనకు వెళ్లి మడుగులో యువకుడు గల్లంతయ్యాడు. సోమవారం వెలుగుచూసిన ఘటనపై వివరాలు.. రాయచోటికి చెందిన ఉస్మాన్, శెట్టిపల్లికు చెందిన ఎనిమిది యువకులతో కలిసి ఆదివారం ఝురికోన ప్రాజెక్టుకు వెళ్లారు. ఈత కొడదామని యువకులు దిగారు. వారిలో ఉస్మాన్ గల్లంతయ్యాడు. మిగితా నలుగురు యువకులు బయటకొచ్చి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి రాత్రి వరకు గాలించిన మృతదేహం లభించలేదని తెలిపారు

## మంగళగిరి ఎయిమ్స్‌లో ఆధునిక సేవలు

మంగళగిరి: జూలై 7,

గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఏఐఐఎంఎస్-ఎయిమ్స్) కార్డియాలజీ విభాగంలో కొత్త సేవలు ప్రారంభమయ్యాయి. 7వ తరం బై-ప్లేన్ క్యాత్ ల్యాబ్, ట్రెడ్ మిట్ టెస్ట్(టీఎంసీ)మెషిన్‌ను ఈరోజు ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ ప్రారంభించారు. ఈ అధునాతన వ్యవస్థ తమ సంస్థను గుండె సంరక్షణలో ముందంజలో ఉంచుతుందని ఈడీ అండ్ సీఈఓ ప్రొఫెసర్ అహంతేమ్ శాంతా సింగ్ చెప్పారు. ఇది రోగుల భద్రత, ఖచ్చితత్వం, ఫలితాలను మెరుగుపరుస్తూ ప్రపంచ స్థాయి రోగ నిర్ధారణ, ఇంటర్వెన్షనల్ సేవలను అందించడానికి వీలు కల్పిస్తుందని చెప్పారు.

## జూలై 9న జరిగే దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

పొన్నూరు, జూలై 07 :

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అనుకూలమైనటువంటి 40 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి యజమానుకు అనుకూలముగా చేసినందుకు నిరసనగా సోమవారం గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణము ఐలాండ్ సెంటర్ నందు భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ధర్నాకు పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య అధ్యక్షత వహించగా, ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోర్స్ వల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని దానిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన అన్ని రంగాలకు సంబంధించిన కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొంటున్నారని పొన్నూరులో కూడా కార్మిక వర్గం ఉద్యోగులు భారీ సంఖ్యలో జూలై 9వ తేదీన సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా కౌన్సిల్ మెంబర్ గుంటూరు ఏడుకొండలు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్నామని ఆ సంక్షేమ బోర్డు ద్వారా గతంలో గత ప్రభుత్వాలు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు గానీ, చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు గానీ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహాయం ఇచ్చారని గత ప్రభుత్వ కాలము నుండి కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ఏమి ఇవ్వలేదని, ఇప్పుడు సంక్షేమ బోర్డులో నిధులు వాడుకొని కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిక్కిలి జాన్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఇవ్వలేని 46 వేల క్లైములను లను మేము పరిష్కరిస్తామని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని పునరుద్ధరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయకుండా అన్యాయం చేస్తుందని అన్నారు సంక్షేమ బోర్డుని కాపాడుకునేంతవరకు మా పోరాటం కొనసాగుతుందని అన్నారు. కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎక్కడో ఒకచోట పవన్ కళ్యాణ్ ఆయన నియోజకవర్గంలోని ఎలక్ట్రీషన్కు 40 మందికి మాత్రమే కిట్లు ఇచ్చారని రాష్ట్రంలో ఉన్న మిగతా కార్మికులంతా కూడా భవన నిర్మాణ కార్మికులే కాబట్టి ఆయన ఇచ్చినటువంటి వాగ్దానం మేరకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శివాజీ, సూరిబాబు, కోటేశ్వరరావు, రామయ్య, రాడ్ బెండింగ్ యూనియన్ నాయకులు సంజీవరావు, సుబ్బారావు, పెయింటింగ్ యూనియన్ నాయకులు హెబ్రీజర్ బాబు, రంగా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐలాండ్ సెంటర్ నుండి బైక్ ర్యాలీ కూరగాయల మార్కెట్ ఎమ్మార్వో ఆఫీస్ మీదుగా ఏపీఎస్ఆర్టీసీ డిపో వరకు తిరిగి ఎస్ పి పి రోడ్ గుండా ఐలాండ్ సెంటర్ కు చేరింది. జులై 9వ తేదీన జరిగే దేశదేపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని కాపాడుకుంటామని కార్మికులు ప్రతిజ్ఞ చేశారు.

## అక్రమ సంబంధం అనుమానంతో ఒకరికి కత్తిపోట్లు

నాగర్ కర్నూలుభార్య మీద అనుమానంతో ఓ వ్యక్తిని కత్తితో పొడిచిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. వెల్దండ మండలం రాచూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన చిలకమర్తి బాలసుబ్రమణ్యం అనే వ్యక్తి పై చేసిన కత్తిపోట్ల కలకలం లేపింది.. రాచూరు గ్రామానికి చెందిన మాడుగుల సదా మంత్, భార్య, బంధువు అనారోగ్యంతో గాంధీ ఆస్పత్రిలో సర్జరీ కోసం చేరారు. భార్య అదే ఆసుపత్రిలో పనిచేస్తున్న ఏపీకి చెందిన చిలకమర్తి సుబ్రమణ్యం అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ఇద్దరి మధ్య చనువు పెరగడంతో తరచూ కలుసుకు వస్తున్నారు... ఇద్దరి ప్రవర్తన భర్తకు అనుమానం వచ్చింది. దాంతో బాలసుబ్రహ్మణ్యాన్ని గ్రామానికి పిలిపించి ఆమె ఇంట్లోనే ఇద్దరు కలిసి మద్యం సేవించారు. నా భార్యతో అక్రమ సంబంధం పెట్టుకుంటావా అంటూ అతనిపై దాడి చేసి కత్తితో మూడు పోట్లు పొడిచాడు దాంతో అతను అరుపులు కేకలు పెట్టుకుంటూ తప్పించుకుని కల్వకుర్తి ఆసుపత్రికి చేరాడు.

# ఎమ్మెల్యే పదవికి రాజాసింగ్ రాజీనామా...

హైదరాబాద్, జూలై 7,

తెలంగాణలో ఇప్పటికే జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక అనివార్యం కావడంతో అన్ని పార్టీలూ అభ్యర్థుల ఎంపికపై కసరత్తులు చేస్తున్నాయి. గెలుపు గుర్రాలను బరిలోకి దింపి సత్తా చాటాలన్న వ్యూహాలు, ప్రణాళికలలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే ఆయా పార్టీలలో ఆశావహులు తమతమ ప్రయత్నాలు షురూ చేసేశారు. అయితే జూబ్లీహిల్స్ కు మాత్రమే కాదు.. రాష్ట్రంలో మరో అసెంబ్లీ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక అనివార్యమన్న పరిస్థితులు నెలకొన్నాయి. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయకపోయినప్పటికీ.. ఉప ఎన్నిక తప్పని పరిస్థితి ఏర్పడే అవకాశాలే మెండుగా ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. ఇందుకు కారణం రాజసింగ్ తీరు పట్ల బీజేపీ హైకమాండ్ తీవ్ర ఆగ్రహంగా ఉందని.. ఆయనపై అనర్హత వేటు వేయాలని నేడో, రేపో బీజేపీ అసెంబ్లీ స్పీకర్ ను కోరే అవకాశాలున్నాయనీ అంటున్నారు. తెలంగాణ బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం ఇప్పటికే రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు లేఖరాయాలన్న నిర్ణయం జరిగిపోయింది. మొదటి నుంచీ రాజాసింగ్ వ్యవహార శైలిపై బీజేపీ అధినాయకత్వం ఆగ్రహంగానే ఉందంటున్నారు. పార్టీ లైన్ దాటి వ్యాఖ్యలు చేయడం, ఏకంగా పార్టీకి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలతో పార్టీ హైకమాండ్ ఆయనపై చర్యలు తీసుకోవాలని భావిస్తున్నది. పార్టీ చర్యలు తీసుకునేలోగానే ఆయన ఏకంగా పార్టీకి రాజీనామా చేసేసి.. కావాలంటే తనపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు లేఖ రాసుకోండి అని సవాల్ కూడా చేశారు. దీంతో ఇంకెంత మాత్రం



ఉపేక్షించకుండా రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలని స్పీకర్ ను కోరుతూ లేఖ రాయాలన్న నిర్ణయానికి బీజేపీ వచ్చేసిందంటున్నారు. అందుకే ఆయన రాజీనామాను ఆమోదించి, ఆ వెంటనే ఎమ్మెల్యేగా ఆయనపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ ను కోరాలని బీజేపీ భావిస్తోంది. ఇదే జరిగితే.. గోషామహల్ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక అనివార్యమౌతుంది. అయితే బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలని కోరిన వెంటనే అందుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని భావించలేం. ఒక వేళ స్పీకర్ బీజేపీ కోరిన మేరకు రాజాసింగ్ పై అనర్హత వేటు వేస్తే కనుక జూబ్లీహిల్స్ తో పాటే.. గోషామహల్ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలున్నాయి.ఇది జరగాలంటే.. జూబ్లీహిల్స్ బై పోల్ షెడ్యూల్ విడుదలయ్యే లోగా బీజేపీ రాజాసింగ్ రాజీనామాను ఆమోదించి, స్పీకర్ ను అనర్హత వేటు వేయాలంటూ లేఖ రాయాల్సి ఉంటుంది. ఆ లేఖకు స్పీకర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఆమోదం తెలపాల్సి ఉంటుంది.

# కొత్త ఆటోలపై కీలక రూల్స్, మాఫియాకు చెక్!

హైదరాబాద్, జూలై 7,

హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్. కొత్త ఆటోల కొనుగోలుపై ఆంక్షలను ఇటీవల ఎత్తేసిన ప్రభుత్వం ఇప్పుడు మరిన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. మాఫియాకు అడ్డుకట్టవేసేలా కీలక నిర్ణయం తీసుకుంది. సిండికేట్‌లకు అవకాశం లేకుండా రూల్స్ ఫ్రేమ్ చేసింది. ఈ మేరకు జీవోను జారీ చేసింది. అవుటర్ రింగ్‌రోడ్ పరిధిలోపు ఉన్న వాళ్లకు మాత్రమే అవకాశం కల్పిస్తోంది.ఈ మధ్యనే ప్రభఉత్వం 65 వేల ఆటో పర్మిట్‌లకు ఓకే చెప్పింది ప్రభుత్వం. ఇందులో ఎలక్ట్రిక్ ఆటోలు 20 వేలు ఉంటే 10 వేల ఎల్పీజీ, మరో 10 వేలు సీఎన్‌జీ పర్మిట్‌లు ఉన్నాయి. ఇప్పటికే ఉన్న ఎల్పీజీ, డీజిల్, పెట్రోల్ ఆటోలకు మార్పులు చేర్పులు చేసుకొని ఎలక్ట్రిక్‌గా మార్చుకునే వెసులుబాటు కల్పించింది. ఈ పర్మిట్‌లు ఎవరికి ఇవ్వాలనే అంశంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జీవో 263కి అనుగుణంగా ఈ రూల్స్‌ను రూపొందించారు. హైదరాబాద్‌లో పొల్యూషన్ కంట్రోల్ చేసేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు తీసుకుంటున్న నిర్ణయాల్లో భాగంగా ఆదివారం కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది రవాణాశాఖ. తెలంగాణలోని ఏ డీలర్ వద్దైనా సరే ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపింది. అయితే హైదరాబాద్‌లో ఆ ఆటో తిప్పాలనుకునే వారు మాత్రమ లోకల్‌గా డ్రైవింగ్ లైసెన్స్, ఓఆర్‌ఆర్‌లోపు అడ్రెస్ ప్రూఫ్ ఉండాలని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్టు కచ్చితంగా ప్రూఫ్‌లు ఇవ్వాలి. కొనుగోలుదారుడు హైదరాబాద్‌లో ఉంటున్నాడా లేదా అనేది తేల్చాల్సిన బాధ్యత పూర్తిగా డీలర్లకే విడిచిపెట్టారు. వాహనం కొనుగోలు చేసినప్పుడు సదరు వ్యక్తి ఆటో లేదా కారు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్, పుట్టిన తేదీ, ఔటర్ పరిధిలో ఉంటున్నట్టు రెండు అడ్రస్ డాక్యుమెంట్స్ ఇవ్వాలి. ఆ తర్వాత వాహనం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతోంది. వాహనం కొనుగోలుదారు ఇచ్చిన వివరాలు సరిగా ఉంటే ప్రక్రియను ప్రారంభించి వాటిని సదరు డీలర్లు సీఎఫ్ఎస్‌టీ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎంటర్ చేయాలి. ఆ వివరాలను ఆర్టీఏ అధికారులు పరిశీలిస్తారు. 24 గంటల్లోనే దీనిపై అధికారులు స్పందించాల్సి ఉంటుంది. సదరు వ్యక్తి ఇచ్చిన వివరాలు సరైనో కావో నిర్ధారించుకున్న తర్వాతే వాహనం కొనుగోలు ప్రక్రియ ముందుకెళ్తుంది. ఒకసారి ఆర్టీఏ అధికారులు సదరు వ్యక్తి వివరాలు నిర్ధారించిన తర్వాత డ్రైవర్లు వాహనం కొనుగోలు చేయాలి. ఈ కొనుగోలు కూడా 60 రోజుల్లో పూర్తి చేయాలి. ఆర్టీఏ అధికారుల నుంచి అనుమతులు వచ్చిన 60రోజులు అంటే రెండు నెలలోపు ఆటో కొనుగోలు చేయకుంటే ఆ అనుమతులు ఆటోమేటిక్‌గా రద్దు అవుతాయి. పర్మిట్లకు ఉన్న డిమాండ్ దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే పాత ఆటో పర్మిట్ ఉందని దాని స్థానంలో కొత్త ఆటో కొనేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఈ పర్మిట్‌ల ప్రక్రియ సజావుగా సాగేందుకు కొత్త సాఫ్ట్‌వేర్ క్రియేట్ చేశారు. ఆటో కొనుగోలు చేయాలనుకునే వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్స్ అడ్రెస్‌తోపాటు మరో అడ్రెస్ ప్రూఫ్ ఏదైనా చూపించాలి. ఇలా చూపించి పర్మిషన్ తీసుకున్న వ్యక్తులకు ఒకరికి ఒక ఆటో పర్మిషన్ మాత్రమే ఇస్తారు. గతంలో ఆ వ్యక్తి పేరుపై ఆటో రిక్షాలు ఉంటే మాత్రం అనర్హులుగా ప్రకటిస్తారు. తన పేరు మీద ఎలాంటి ఆటో పర్మిషన్ లేదని అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటారు. నిరుపేదలకు చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయంతో ఎక్కువ మంది లబ్ధిపొందాలని ప్రభుత్వం చూస్తోంది. ముందుగా వచ్చిన వాళ్లకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వనున్నారు. డీలర్లు కూడా ఆర్టీఏ అనుమతులు వచ్చిన వారికే ఆటోలు అమ్మాల్సి ఉంటుంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలి. ప్రాసెసింగ్ పేరుతో , ఇతర సర్వీసుల పేరుతో డబ్బులు వసూలు చేయడం నేరం అవుతుంది. బ్లాక్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. ఇలాంటి ఒక్క ఫిర్యాదు వచ్చినా చర్యలు తప్పవని రవాణా శాఖ హెచ్చరించింది. పర్మిట్‌లను తమ గుప్పెట్లో పెట్టుకుంటున్న ఫైనాన్షియర్‌లు కాసులు దండుకుంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వం తీసుకొచ్చిన విధానంతో కొంత వరకు మార్పు వచ్చే అవకాశం ఉందని ఆటో డ్రైవర్లు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఉన్న పర్మిట్‌లు చూపించే కొత్త ఆటోలు కొనుగోలు చేస్తున్నారు. దీనికి కూడా ప్రభుత్వం నో చెప్పడం అక్రమ వ్యాపారనికి అడ్డుకట్టపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## విఆర్ స్కూలు ను మళ్లీ తెరిపించాం మంత్రి నారాయణ

నెల్లూరు

నెల్లూరులోని విఆర్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంత్రులు నారాయణ, ఆనం తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లు పాల్గొన్నారు..

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ విఆర్ స్కూల్ ను 1850 లో హిందూ స్కూల్ గా ప్రారంభించారు అనంతరం స్కూల్ నిర్వహణ కష్టంగా మారడం తో వెంకటగిరి రాజా వారు స్కూల్ నిర్వహణ బాధ్యత తీసుకున్నారు. తాను విఆర్ స్కూల్ లోనే చదువుకున్నా అని మళ్ళీ ఇదే స్కూల్ లో ఉపాధ్యాయుడి గా పనిచేశానని అన్నారు.

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా నాశనం చేయడం తో పాటు ఈ స్కూల్ ను కూడా మూసివేశారు. ఖ4 విధానం లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి అనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు తో నా కుమార్తె షరిణి కూడా ముందుకు వచ్చి విఆర్ స్కూల్ ను అభివృద్ధి చేశాం. డీఎస్ఆర్ అనే కాంట్రాక్టర్ ను తీసుకు వచ్చి విఆర్ స్కూల్ ను చూపించగా వారు మూలా పేట లోని స్కూల్ ను విఆర్ స్కూల్ లాగా అభివృద్ధి చేస్తున్నారు. విపిఆర్ కూడా ఈ స్కూల్ చూసాక వారు కూడా కొన్ని స్కూల్స్ ను అభివృద్ధి చేస్తా అని చెప్పారు. నన్ను ఎమ్మెల్యే గా గెలిపించడం వల్లనే నెల్లూరు లో అభివృద్ధి పనులు చేయగలుగుతునక్నానని అన్నారు.

## బాధితులకు బాసటగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

### సీయం సహాయ నిధి ద్వారా ఆప్తులకు ఆపన్న హస్తం

### 8 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దగ్గుమళ్ళ ప్రసాదరావు

### చిత్తూరు పార్లమెంటు సభ్యునికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు

చిత్తూరు

చిత్తూరు పార్లమెంటు పరిధిలోని పలు బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు... ఆపదలో ఉన్న ఆప్తులకు ఆపన్న హస్తాన్ని అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎనిమిది మంది బాదితులకు సుమారు 13,27,560 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. చిత్తూరులోని ఎంపీ కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీజ్ ఫండ్ చెక్కులను అందజేసారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని, పేద ప్రజల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న చిత్తశుద్ధిని వివరించారు.చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పొందిన వారిలో పెనుమూరు మండలం, పెలితళ్లు గ్రామానికి చెందిన యన్.నాథముని( 42,746),జీడీ నెల్లూరు మండలం, వింజం గ్రామానికి చెందిన కె.మోహన్ రెడ్డి (44,195),ఐరాల మండలం, పొలకల గ్రామానికి చెందిన బేబీ ప్రత్యూష (35,917), పుంగనూరు,తేరువీధికి చెందిన బి.విజయకుమార్ (2,00,000), ఐరాల మండలం, ఐరాల గ్రామానికి చెందిన రాజారెడ్డి (1,15000),వెదురు కుప్పం మండలం పెరుమళ్ళపల్లి గ్రామానికి చెందిన రవిబాబు (2,09,945), చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 190 రామా పురానికి చెందిన దేవేంద్ర బాబు ( 51,385), తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట గ్రామానికి చెందిన జి. గిరిబాబు (6,28,372) ఉన్నారు. కష్టాలలో ఉన్న వారందరికీ అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఈ సందర్భంగా బాదిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ప్రజల కష్టాలు తెలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు లాంటి వారు చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

# రైతే.. దేశానికి వెన్నెముక..

## అన్నదాతను కాపాడుకోవాలిసాంకేతికత

రేణిగుంట : మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయం సంక్షోభానికి గురువుతోందని, ఈ నేపథ్యంలో దేశానికి వెన్నెముక ఆయన రైతును కాపాడుకోవాల్సి సామాజిక బాధ్యత తమ అందరి పై ఉందన్న కర్తవ్యాన్ని గుర్తు చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. సాంకేతికత-ప్రాచీన పద్ధతులను అనుసరించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవడం పై దృష్టి పెట్టాలని ఆయన అన్నదాతలకు సూచించారు. ఆధునిక యుగంలో కూడా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే అధునాతన పద్ధతుల పై అవగాహన కల్పిస్తూ రైతులను చైతన్య పరుస్తున్న రాస్ -కృషి విజ్ఞాన కేంద్రం సేవలను ఎంపీ ఈ సందర్భంగా కొనియాడారు.భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రేణిగుంట మండలం, కరకంబాడి పంచాయతీ, వనస్థలి సమీపంలోని రాస్- కృషి విజ్ఞాన కేంద్రంలో ఖరీఫ్ పంటలకు సంబంధించి., రైతులకు శిక్షణ.., ఇన్ పుట్స్ పంపిణీ.., షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అంతకుముందు రాస్- కృషి విజ్ఞాన కేంద్రానికి చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు..,రాజ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం, అసోసియేట్ డైరెక్టర్ సుమతి, రాసు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, ప్రోగ్రెసివ్ ఫార్మర్ నాగేశ్వరరాజు.., రాసు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు రాజశేఖర్ నాయుడు, ప్రోగ్రెసివ్ ఫార్మర్ కొండ యాదవ్, కెవికె సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం రాస్- కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎన్జీరంగా విగ్రహానికి చిత్తూరు ఎంపీ, కెవికె అధికారులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తరువాత రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కె వి కె శాస్త్రవేత్తలు అనుసరిస్తున్న వ్యవసాయ అధునాతన పద్ధతులు, పరిశోధనలకు సంబంధించిన వివరాలను రాస్- కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు వివరించారు. అంతేకాకుండా రాస్- కృషి విజ్ఞాన కేంద్రంలో వేసిన పంటలు.., ఆయుర్వేద మొక్కల పనితీరును, చెరకు, మామిడి, వేరుశనగ, పౌల్ట్రీ విషయంలో అనుసరిస్తున్న విధానాలు, అధిక దిగుబడులు సాధించడం ఎలా అన్న అంశాలను కూలంకుషంగా ఎంపీకి వివరించారు. కెవికె శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనల పై చిత్తూరు పార్లమెంటు సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు.తర్వాత నిర్వహించిన అవగాహన సదస్సులో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ..నవీన యుగంలో వ్యవసాయం కష్టతరంగా మారిందన్నారు. అధునాతన పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేస్తున్నా.., ప్రకృతి వైపరీత్యాలు కన్నెర్ర చేయడంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దిగుబడి లాభసాటిగా ఉన్నా.., పంటకు మద్దతు ధర లభించక.. వ్యవసాయం భారంగా మారిందన్నారు. అన్నదాతలకు ప్రభుత్వం అండగా నిలిచినా.., సంక్షోభం నుంచి వ్యవసాయాన్ని గట్టెక్కించలేక పోతుందన్నారు. ఈ నేపథ్యంలో రైతన్నలు సాంకేతిక ప్రాచీన పద్ధతులను అనుసరించి, వ్యవసాయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. సేంద్రీయ ఎరువులను వినియోగించి నాణ్యమైన దిగుబడులను సాధించాలని చిత్తూరు ఎంపీ అన్నదాతలకు సూచించారు. అప్పుడే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని తెలియజేశారు.అవగాహన సదస్సులో భాగంగా రైతులకు వ్యవసాయ పనిముట్లను ఎంపీ అందజేశారు. రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తున్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సేవలను ఆయన కొనియాడారు.ఈ అవగాహన సదస్సులో కెవికె అధికారులతో పాటు టిడిపి చిత్తూరు జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వరరావు, కెవికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కామారెడ్డి జిల్లా పర్యటన సందర్భముగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 07: సోమవారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కామారెడ్డి జిల్లా పర్యటన సందర్భముగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్ పూల మొక్క అందచేసి ఘణ స్వాగతం పలికారు.

జుక్కల్ నియోజకవర్గం మద్దెలచెరువు – పిట్లం రోడ్,తిమ్మ నగర్ వద్ద 4.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ ను ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జాయింట్ కలెక్టర్ విక్టర్ ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



# కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్ - కత్తి, సెల్‌ఫోన్ సీజ్.




భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 07: నిర్మల్ జిల్లా పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అక్రమంగా అడ్డగించి, దాడి చేసి, బలవంతంగా బొలెరో వాహనంలో బంధించి కిడ్నాప్ చేసిన ఐదుగురు సభ్యుల ముఠాలో కీలక నిందితుడైన ఇబ్రహీం బిల్డర్ అలియాస్. ఎండి అబ్దుల్ ఇబ్రహీం ను నిర్మల్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల ఉద్దేశ్యం:ధర్మాబాద్‌కు చెందిన శేక్ రౌఫ్ మరియు భైంసాకు చెందిన రైస్ అలియాస్ రాహీజ్ అనే బియ్యం వ్యాపారుల వద్ద 4 లక్షల రూపాయలు వసూలు చేయడం మరియు వారి వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం లక్ష్యంగా ఈ కుట్ర జరిగింది. ఇందుకోసం భైంసాకు చెందిన ఇటుకల వ్యాపారిగా ఉన్న ఇబ్రహీం బిల్డర్ రూ. 1,50,000/-లకు "సుపారి" తీసుకొని తన సహచరులు సల్మాన్, మహమ్మద్ సోహెల్ మరియు మరొరిద్దరితో కలిసి ఈ దాడికి పాల్పడ్డారు.ప్రమాదకర దాడి విధానం:తేదీ: 02-07-2025 న భైంసా నుండి స్విఫ్ట్ డిజైర్ కారు ద్వారా నిర్మల్ వచ్చి, బైల్ బజార్ ప్రాంతంలో షేక్ తాహెర్ పేరిట 4 లక్షలు తీసుకుంటారని నమ్మించి, షేక్ సోఫియాన్ మరియు నుమాన్ ప్రయాణిస్తున్న బొలెరో వాహనాన్ని అడ్డగించి వారిపై దాడి చేసి గాయపరిచి, అదే వాహనంలో కిడ్నాప్ చేశారు.అరెస్ట్ వివరాలు:తేదీ: 05-07-2025 న, నిందితుడు ఇబ్రహీం బిల్డర్ సోఫీనగర్ ప్రాంతంలో ఉన్నాడని పక్కా సమాచారం ఆధారంగా, నిర్మల్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది రైడ్ నిర్వహించి, సోఫీనగర్ దర్గా వద్ద నుండి నిందితుడిని అరెస్ట్ చేశారు.అతని వద్ద నుండి నేరంలో ఉపయోగించిన కత్తి, మరియు సామ్‌సంగ్ మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపబడినది.ఈ సంఘటనపై పోలీసు శాఖ నిఘా మరియు చర్యలను కొనసాగిస్తూ మిగిలిన నిందితుల పట్టుబాటుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# భైంసా ఏరియా ఆసుపత్రుల్లో మందుల కొరత కలవరం!

## -ఇన్సులిన్, చిన్నారుల టీకాలు, చర్మవ్యాధుల మందుల లభ్యత లేక ప్రజలు తీవ్ర అవస్థలు.





భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 07:నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత మరింత తీవ్రమవుతోంది. ముఖ్యంగా షుగర్ బాధితులకు అవసరమైన ఇన్సులిన్ వైల్స్ రెండు నెలలుగా అందుబాటులో లేవు. చిన్నారులకు ఇవ్వాల్సిన టీకాలు, చర్మవ్యాధులకు అవసరమైన మందులు, వైద్యులు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇన్సులిన్ కరువుతో షుగర్ రోగులు తీవ్ర కలవరంలో ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇన్సులిన్ వైల్స్ పూర్తిగా మాయమయ్యాయి. అవుట్‌పేషెంట్ విభాగాల్లో షుగర్ రోగులకు అవసరమైన మందులు అందకపోవడంతో ప్రైవేట్ మెడికల్స్ మీద ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. అయితే పేదవర్గాలకు ఇది తలకిందుల భారంగా మారుతోంది.చిన్నారుల టీకాలు నిల్వలు శూన్యం ఐపీవీ (ఇంజెక్టబుల్ పోలియో వ్యాక్సిన్), రోటా వ్యాక్సిన్, పోలియో చుక్కల మందుల సరఫరా కూడా అంతంత మాత్రంగానే కొనసాగుతోంది. గత మూడు రోజులుగా భైంసా ఏరియా ఆసుపత్రిలో పోలియో చుక్కల మందులు అందకపోవడంతో నూతనంగా పుట్టిన పిల్లలకు వ్యాక్సినేషన్ చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఇతర ఆసుపత్రుల నుండి తీసుకొచ్చిన కొద్దిమేర వైల్స్ ద్వారా తాత్కాలికంగా విపత్తు నుంచి బయటపడుతున్నారు. చర్మవ్యాధులకు వైద్యం లేదు! ఇంతటితో కాక, జిల్లాలో చర్మవ్యాధులతో బాధపడుతున్న రోగుల పరిస్థితి కూడా మరింత దయనీయంగా మారింది. చాలాచోట్ల చర్మవ్యాధులకు సంబంధించిన ప్రత్యేక వైద్యులు (డెర్మటాలజిస్టులు) లేకపోవడంతో సరైన పరీక్షలు, చికిత్సలు అందకపోతున్నాయి. అదే సమయంలో అవసరమైన ఆయిల్మెంట్లు, లోషన్లు, యాంటీబయాటిక్ క్రీములు వంటి మందులు స్టోర్లలో కనిపించక ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ కు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారుల స్పందన ఈ సమస్యలపై స్పందించిన డా. సురేష్ (డీసీహెచ్‌ఎస్, నిర్మల్) అన్నారు %-% "ఇన్సులిన్ కొరత రాష్ట్ర స్థాయిలో ఉంది. అత్యవసర బాధితులకు కొద్దిమేర మందులను అందిస్తున్నాం. త్వరలో పూర్తిస్థాయిలో సరఫరా జరుగుతుంది."ఇక డా. రాజేందర్ (డీఎంఅండ్‌హెచ్వో, నిర్మల్) మాట్లాడుతూ %-% "టీకాల కొరత ఉండకుండా చర్యలు తీసుకుంటున్నాం. అన్ని కేంద్రాల్లో టీకాలు, వాక్సిన్లు, అవసరమైన మందులు సమృద్ధిగా ఉండేలా చూస్తాం."ప్రజల ఆవేదన ప్రజలు, ముఖ్యంగా పేద, మధ్య తరగతి వర్గాల వారు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే తగిన వైద్యం పొందాలనే ఆశతో రావడంతో మందుల కొరత వారికి తీవ్ర నిరాశ కలిగిస్తోంది. "పోలియో చుక్కల దాకా అందకపోతే ఆరోగ్యశాఖ పరిస్థితి ఏమిటో?", "చర్మ వ్యాధులకు ఓ డాక్టర్ కూడా లేరా?" అని పిల్లల తల్లిదండ్రులు, రోగులు ప్రశ్నిస్తున్నారు.

# తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన బోడుప్పల్ అఖిల బ్రాహ్మణ వికాస సమితి అధికారులు

హైదరాబాద్/బోడుప్పల్:జులై 7(భారత శక్తి)ప్రముఖ న్యాయవాదులు, బీజేపీ సీనియర్ నాయకులు ఎన్. రామచందర్ రావు తెలంగాణ బీజేపీ అధ్యక్షులుగా అధికారం చేపట్టిన సంధర్భంగా బోడుప్పల్ అఖిల బ్రాహణ వికాస సమితి అధ్యక్షుడు వై. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఈరోజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. పాల్గొన్న సమితి ప్రముఖులలో వై. సుధాకర్ రావు, సి. ఆర్. ప్రభు, సత్యం పంతులు, కె. గురునాథ రావు, సుబ్బారావు, శ్యామల రావు, రామచందర్ రావు, పుణ్యకోటి శాస్త్రి, మరియు కుమార్ కలసివారిలో ఉన్నారు.



# పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి కలెక్టర్ అభిలాష అభినవ్.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 07: నిర్మల్ జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్క రించాలని సూచించారు. భూభారతి చట్ట అమలుపై తహసీల్దార్లు కచ్చితంగా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.వనమహోత్సవం సందర్భంగా మొక్కల నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుల అధ్యక్షతన నిర్వహించనున్న దిశా కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు.జూలై 9న జిల్లా కేంద్రంలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, న్యాయనిపుణులు పాల్గొని చట్ట విశ్లేషణ చేస్తారని పేర్కొన్నారు. అంతేకాక, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ దినోత్సవాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసే నకిలీ పోలీస్ అరెస్టు రిమాండ్:ఇచ్చోడ సీఐ బండారి రాజు







భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 07: గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి అనుమానాస్పదంగా కనిపించిన ఒక వ్యక్తిని విచారించగా, ఆ వ్యక్తి నార్నూర్ కు చెందిన నిందితుడు కుడ్మెతే నాగరావ్(30) అని, అతనిని విచారించగా అతని మొబైల్ ఫోన్ లో పోలీసు యూనిఫామ్ ధరించి ఉన్నటువంటి తన ఫోటోలను ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేశాడని అతనిపై గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్కు పంపడం జరిగిందని ఇచ్చోడా సిఐ బండారి రాజు తెలిపారు. గురువారం గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడిహత్నూర్ ఎక్స్ రోడ్ వద్ద నిందితుడు అనుమానాస్పదంగా ఉండగా అతనిని అరెస్టు చేసి విచారించగా, విచారణలో నిందితుడు తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ డ్రెస్ ఉన్నటువంటి యూనిఫామ్ లో ఉన్న ఫోటోను జేబులో ఉంచుకొని మరియు వాట్సాప్ నందు ఆ ఫోటోని కనబడే విధంగా ఉంచుకొని, ప్రజల వద్ద డబ్బులు వసూలు చేశానని పేర్కొన్నాడని తెలిపారు. నకిలీ పోలీసుగా ప్రవర్తిస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇతని వద్ద నుండి మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ ఎస్సై మధు కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు వినతి పత్రం.



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూలై 07: బోనకల్ మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామ రెవెన్యూ పరిధిలో వ్యవసాయ నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫారంను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయగా అట్టి ట్రాన్స్ఫారం తిరిగి త్వరగా ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు, స్థానిక బిజెపి నాయకులతో కలిసి మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో సబ్ ఇంజనీర్ ప్రవీణ్ కు వినతిపత్రం అందించారు. మిర్చి పంట కోసం విత్తనాలు నాటి ఉన్నాయని, నీరు లేకపోతే అవి మొలకెత్తక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, కావున విద్యుత్ అధికారులు వెంటనే ట్రాన్స్ఫారం మరమ్మతులు జరపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోళ్ళ బిక్షపతి, తాళ్లూరి సురేష్,గ్రామ రైతులు నరసింహారావు,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం అందించండి.:జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

వైయస్సార్ కడప జిల్లా, జులై 07(భారత శక్తి) : పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం



జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ ఫిర్యాదులకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన కొన్ని పిర్యాదులు:

1) గోపవరం మండలానికి చెందిన రమాదేవి అనే మహిళ మా కుటుంబం పేరు మీద సెంటు భూమి స్థలం కూడా లేదని ఆన్లైన్లో భూమి ఉన్నట్లుగా చూపించడంతో మా ఇద్దరి కూతుర్లకు తల్లికి వందనం నగదు జమకాలేదని ఆన్లైన్లో భూమి వివరాలు తొలగించి తల్లికి వందనం పథకం మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు.

2) వియన్ పల్లి మండలం ఉరుటూరు గ్రామానికి చెందిన గోపాల్ తమ కూతురికి గురుకుల పాఠశాల హాస్టల్ వసతి గృహంలో చేర్పించడానికి అనుమతి కోరుతూ అర్జీ సమర్పించారు.

3) కాశినాయన మండలం రెడ్డి కొట్టాల గ్రామానికి చెందిన సుబ్బలక్ష్మమ్మ మా ఇంటి స్థలాన్ని ఆక్రమించారని వారిపై తగు చర్యలు తీసుకొని మా ఇంటి స్థలాన్ని మాకు ఇప్పించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ సమర్పించారు

ఈ కార్యక్రమంలో ఎస్డీసీ వెంకటపతి, మెప్మా పీడీ కిరణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలి: పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. సురేష్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 07: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పి డి ఏస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వాలు విడుదల చేయకపోవడం వలన విద్యార్థుల చదువు పూర్తి అయిన తర్వాత పై చదువులకు వెళ్లాలంటే టిసి మెమో బోనఫైడ్ సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి. కనుక స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై మీరే ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేయడం జరుగుతుంది. ఆ ఫీజులు చెల్లించలేక విద్యార్థులు వారి ధృవపత్రాలను కళాశాలలోనే వదిలివేయటం వలన పై చదువులకు వెళ్లడం లేదు దీని ద్వారా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది, కావున ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరుగ్యారెంటీలు అమలు చేయడమే కాకుండా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. 2005 విద్య హక్కు చట్టం ప్రకారం ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనార్జిని ధ్యేయంగా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. దీనిపైన ప్రభుత్వాలు దృష్టి సాధించి ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని వారు అన్నారు. గ్రామాల నుండి పట్టణానికి చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థులకు బస్ పాస్ తీసుకోవడం




ఇబ్బందిగా ఉన్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం 15శాతం చార్జీలు పెంచడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగమయ్యే విద్యార్థులపై బస్సు పాసులపై 15% చార్జీలు పెంచడం కుదిబండల మారిందన్నారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసి పోషక ఆహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. పైన పేర్కొన్న డిమాండ్లు నెరవేర్చకపోతే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల సీఎం క్యాంప్ ఆఫీసులను ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాందాస్, జిల్లా నాయకులు సాయికుమార్, శ్రీకాంత్, రాజేష్, మమత, కావ్య, లావణ్య ,మౌనిక, నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.


# పీహెచ్‌డీ పట్టా అందుకున్న గొపు చైతన్య



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూలై 07:కాకతీయ యూనివర్సిటీలో బయోటెక్నాలజీలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) డిగ్రీని హనుమకొండ నగరానికి చెందిన గోపు చైతన్య అందుకున్నారు. కేయూ యూనివర్సిటీ సెనెట్ హాల్ లో సోమవారం నిర్వహించిన కేయూ 23 వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఆమె డాక్టరేట్ పట్టాను తీసుకున్నారు. గోపు చైతన్య కేయూ విశ్వవిద్యాలయంలో ఆచార్య తాడూరి శాస్త్రి పర్యవేక్షణలో "మొమోర్డిక సింబలారియా ఫెంజల్ లో ఫైటోకెమికల్ స్క్రీనింగ్, సిల్వర్ నానోపార్టికల్ ఉత్పత్తి పై విట్రో అధ్యయనాలు"అనే అంశం పై పరిశోధన చేసినందుకు కేయూ నుంచి ఈ డాక్టరేట్ అందుకోవడం జరిగింది. గోపు చైతన్య 2021 జూలై 7న తన పీహెచ్‌డీ డిగ్రీకి అర్హత సాధించినట్లు విశ్వవిద్యాలయం ధృవీకరించింది. ఆమె గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను పొందటం పట్ల కేయూ బోధన, బోధనేతర సిబ్బందితో పాటు కుటుంబసభ్యులు అభినందనలు తెలిపారు.

# గుండెపోటు తో టిడిపి సీనియర్ నాయకుడు మృతి.

భారత శక్తి ప్రతినిధి ,కడప, జులై 7: కలసపాడు మండలం చెన్నారెడ్డి పల్లె గ్రామానికి చెందిన ముత్తుముల నారాయణరెడ్డి (55) సోమవారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందాడు. నారాయణ రెడ్డి కి గత మూడు రోజుల క్రితం అస్వస్థతకు గురి కావడంతో కడప లో చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఆదివారం రాత్రి చెన్నైలోని విజయ ఆసుపత్రికి తరలించగా సోమవారం తెల్లవారుజామున ఆయన చికిత్స పొందుతూ తీవ్ర గుండె పోటు తో మృతి చెందారు. దీంతో చెన్నారెడ్డిపల్లె గ్రామంలో తీవ్ర విషాదఛాయలు ఏర్పడ్డాయి. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీల నాయకునిగా నారాయణరెడ్డి పెండ్లమర్రి పంచాయతీలో ఎదిగారు. ఆయన తండ్రి ముత్తుముల నాగిరెడ్డి లెక్కల మాస్టర్ గా కలసపాడు ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసే ఎంతో మంది విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దారు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు. నారాయణరెడ్డి మృతి పట్ల పెండ్లిమర్రి గ్రామ పంచాయతీ ప్రజలు తీవ్ర విచారం



వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పని గంటలు పెంచుతూ జారీ చేసిన జీవో ని తక్షణమే రద్దు చేయాలి: శీతల రోషపతి

సూర్యాపేట జిల్లా (భారత శక్తి) జూలై07: కార్మిక చట్టాల పరిరక్షణకై కేంద్ర ప్రభుత్వంపై కార్మికుల సమ్మె దాడి ఈ పోరాటమని పరిశ్రమల యాజమాన్యం మీద కాదు ఈ నెల 9న జరిగే సమ్మెకు కార్మికులందరూ సహకరించవలసిందిగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల శీతల రోషపతి యాజమాన్యాన్ని కోరారు. హుజూర్నగర్ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులతో రోషపతి మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికులుగా గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు గానే ఉన్నారని




వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం ప్రకటించినా పర్మినెంట్ చేయలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల పక్షాన ఉ ద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారులకు అండగా వాళ్ల లాభాల కోసం ఈ లేబర్ కోడ్ లు తీసుకురావడానికి 29 కార్మిక చట్టాల రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్పు చేసి కార్మికులకు అన్యాయం చేయడం సరైనది కాదని రోషపతి అన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించాలని లేకుంటే దీని పర్యశానం రేపు జరగబోయే ప్రతి ఎన్నికల్లో చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం పని గంటల పెంచుతూ జీవో ని సరైనది కాదని తక్షణమే రద్దు చేయాలని టిఎన్టిసి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి నిరసన వ్యక్తంచేసినారు. కేంద్ర ప్రభుత్వం బాటలోని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని కార్మికుల శ్రమ దోపిడీ చేయడానికి కట్టు బానిసలుగా మార్చి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఐ ఎన్ టి యు సి కూడా ఈ పోరాటంలో ఉన్నదని ఈ విషయం దృష్టిలో పెట్టుకొని తక్షణమే పని గంటలు పెంచిన జిఓ ని రద్దు చేయాలని లేకుంటే దీని పర్యశానం రాష్ట్రంలో తప్పనిసరిగా మీకు ఓటు ద్వారా స్థానిక ఎన్నికల్లో కార్మిక పౌరుషం చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి సి నాయకుడు గుండెబోయిన వెంకన్న యాదవ్, మున్సిపల్ వర్కర్ సీనియర్ అధ్యక్ష కార్యదర్శులు మెరుగ దుర్గారావు, కష్టాల సైదులు, రాం బాయ్, చంద్రకళ, రాంబాబు, శ్రీను, రాయని గూడెం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: బీడీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం హరిత.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 07: నిర్మల్ జిల్లా లో ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న పెట్టుబడిదారుల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలుపై, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.హరిత డిమాండ్ చేసారు. సమ్మె బుక్ లెట్ లతో సోమవారం భైంసా మండలం దేగాం లో చేసిన ప్రచారం సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశ ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ తాను అధికారంలో వస్తే దేశంలో ఉన్న కూటిర పరిశ్రమలను కాపాడుతానని ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి తాను అధికరంలోకి వచ్చి 11సంవత్సరాలు అయిపోతున్న నేటి వరకు తానిచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. స్వదేశీ జపం చేసిన మోడీ ఆదాని, అంబానీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి భారతదేశ కార్మిక వర్గం పైన ఉరితాళ్లు బిగిస్తున్నరని వారిని కట్టు బానిసలుగా తయారు చేస్తున్నారని ఆరోపించారు. బీడీ పరిశ్రమపై విధించిన జీఎస్టీ ఎత్తివేయాలని, రాజీనామా చేసిన కార్మికులందరికీ కనీస పెన్షన్ 9 వేలు ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినా హామీ ప్రకారం బీడీ కార్మికులు అందరికీ ఎలాంటి షరతులు లేకుండా చేయూత పథకం కింద 4000 రూపాయల జీవన భృతి ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగాను జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అదేరోజు భైంసా లో జరిగే కార్మిక ప్రదర్శన, ధర్నా కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు వనిత, గిరి, గంగామణి, గీత, రేణుక,సురేఖ, లక్ష్మి బాయి,సోని తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటనకి ఏర్పాట్లు పూర్తి చేయాలి

## -అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలి.

## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 07:నూతన రేషన్ కార్డులు ప్రారంభించుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏప్రియల్ 14 న తిరుమలగిరి కి విచేస్తున్న సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జరిగినప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసికలెక్టర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటనకి సంబంధించి అధికారులకి కేటాయించిన భాద్యతలు సక్రమంగా నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనని విజయవంతం చేయాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి, వేగవంతంగా ఆర్జిదారులకి సరియైన సమాధానం ఇవ్వాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 47, ఎంపిడిఓ లకి 13,డి పి ఓ 10,శాఖలకు సంబందించినవి 25 మొత్తం 95 మొత్తం ధరఖాస్తులు వచ్చాయని వాటిని



పరిష్కరించేందుకు సంబందిత అధికారులకి పంపించటం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి పి ఓ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస నాయక్, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేఎస్ఆర్ ఫౌండేషన్ మరియు దిల్ యువసేన ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు బిర్యానీ ప్యాకెట్లు, ప్లేట్లు పంపిణీ




సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి )జూలై 07: హుజూర్ న గర్ పట్టణంలోని ఎన్ఎస్పి జీప్సీ అనాధ ఆశ్రమం నందు కె ఎస్ ఆర్ ఫౌండేషన్ మరియు దిల్ యువసేన ఆధ్వర్యంలో దళిత నాయకుడు,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు బిర్యానీ ప్యాకెట్లు, ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కె ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కస్తాల దిల్ మాట్లాడుతూ"పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దళితుల హక్కుల కోసం చేసిన పోరాటం శతాబ్దాల పాటు నిలిచే మార్గదర్శకమని ఆయన సేవా స్ఫూర్తిని అనుసరించి సోమవారం చిన్నారులకు సహాయపడటం ద్వారా తమకు ఆనందంగా ఉ ందన్నారు. సమాజంలో సేవా మనసుతో జీవించడం ఒక్క మనిషికి గౌరవమే కాదు సమాజానికి ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మేరిగ అశోక్, మీసాల వీరబాబు,పల్లె క్రాంతి గోపాల్ దాస్ కిరణ్, చింతిరాల సాయి, నవీన్ పాముల పండు, జాషువా, చంటి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ ఆర్డీఓ వద్దయినా తల్లిదండ్రులకు న్యాయం జరిగేనా?

## -తల్లితండ్రులను అదనపు కట్నం కోసం వేదిస్తున్న సంగారెడ్డి పీఎస్ ఎస్సై సోమేశ్వరి

## -పోలీసుల వద్ద న్యాయం జరగలేదని ఆర్డీవో కి ఫిర్యాదు చేసిన కోలనాగమ్మ.

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 07:సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామంలో అదనపు కట్నం కోసం,తల్లితండ్రులను వేదిస్తున్న కూతురుపై హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు కు కోలనాగమ్మ-



వెంకన్న సోమవారం ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తమకు ముగ్గురు సంతానంలో పెద్ద కూతురు అయిన నక్క సొమ్మేశ్వరిని గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన నక్క రమేష్ తండ్రి వెంకటయ్య కు ఇచ్చి 10 సంవత్సరాలు క్రితం వివాహం జరిపించామని తనకు కట్నం క్రింది 30 కుంటల భూమిని బంగారం,నగదు కట్నం కింద ఇచ్చానని సోమేశ్వరికి పెండ్లి జరిగిన 5 సంవత్సరాల తర్వాత,సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం వచ్చిందని అప్పటి నుండి తనకు అదనంగా 1 ఎకరం భూమి,డబ్బులు కావాలని, ఒత్తడి చేస్తుంటే తాము అంగీకరించలేదన్నారు. తమకు ఇంకా ఇద్దరు పిల్లలు ఉన్నారని భర్త వెంకన్న ఆరోగ్యం బాగాలేదని కుటుంబ పోషణ భారంగా ఉందని తాము ఇవ్వలేమని కూతురిని వేడుకున్నా కూతురు సోమేశ్వరి వినకుండా,తన అత్తవారి ఇంటివాళ్ళను తీసుకు వచ్చి, పొలాన్ని అక్రమంగా చేసుకోవడం, బెదిరించడం, కొట్టడం చేస్తున్నారని ఫిర్యాదుల పేర్కొన్నారు పోలీస్ కావడంతో, సంగారెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా, సూర్యాపేట జిల్లా ఎస్పీకి కోదాడ డిఎస్పి కి గరిడేపల్లి ఎస్సైలకు ఫిర్యాదు చేసిన కేసు నమోదు కాకుండా చేయడం, తండ్రికి పెన్షన్ కూడా రాకుండా ఆపిందని కష్టపడి చదివిస్తే, ఉద్యోగం వచ్చిన తర్వాత తల్లితండ్రులుకు ఆసరాగా ఉండవలసిన కూతురే, అదనపు కట్నం కోసం తల్లితండ్రులను వేధిస్తుందని తమను రక్షించాలని, తమకి న్యాయం చేయాలని తల్లితండ్రులు వినతిపత్రం సమర్పించారు.

# ‘లియో’ ఫలితం.. ‘కూలీ’ కోసం లోకేశ్ కనగరాజ్ కఠిన నిర్ణయం

: గత రెండేళ్లుగా స్నేహితులు, సరదాలను పక్కనపెట్టి.. కేవలం రజనీకాంత్ ‘కూలీ’ మూవీ కోసమే నిరంతరం శ్రమించానని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ అన్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ పాన్ ఇండియా మూవీ ఆగస్టు 14న () విడుదల కానుంది. ఈసందర్భంగా ఓ ఆంగ్ల మీడియాతో లోకేశ్ కనగరాజ్ మాట్లాడారు. సినిమా కోసం తాను పడిన కష్టాన్ని చెప్పుకొచ్చారు.




“గత రెండేళ్లుగా నాకు ‘కూలీ’ తప్ప మరే ధ్యాస లేదు. కుటుంబం, స్నేహితులు, సరదాలు ఏమీ లేవు. నా మొత్తం దృష్టంతా సినిమా పైనే ఉంది. ఆఖరికి 36, 37 సంవత్సరాల పుట్టిన రోజులను కూడా జరుపుకోలేదు. నెలలతరబడి సోషల్‌మీడియాకు దూరంగా ఉన్నా. రజనీ సర్ సినిమా విషయంలో కొంచెం కూడా నేను పరధ్యానంతో ఉండకూడదనుకున్నా. ఈ కథ, సినిమాకు నేను అంతలా వశమైపోయా” అని లోకేశ్ అన్నారు.

‘విక్రమ్’ భారీ విజయం తర్వాత విజయ్ కథానాయకుడిగా వచ్చిన ‘లియో’ ఆ స్థాయి మేజిక్‌ను చేయలేకపోయింది. ఇదే విషయాన్ని లోకేశ్ కూడా ఓ సందర్భంలో ఒప్పుకొన్నారు. వేగంగా సినిమాను పూర్తి చేయాలన్న ఉద్దేశంతో చాలా విషయాలను పట్టించుకోలేదని తెలిపారు. ‘లియో’ విషయంలో జరిగిన తప్పు ‘కూలీ’కి పునరావృతం చేయకూడదన్న నిశ్చయంతో లోకేశ్ ఉన్నట్లు తెలుస్తోంది.

మా ఇద్దరికీ సన్నివేశాలు ఉండవు: నాగార్జున

‘కూలీ’ మూవీలో కీలక పాత్ర పోషిస్తున్న నాగార్జున కూడా ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆమిర్‌ఖాన్‌కు, తనకీ మధ్య సన్నివేశాలు ఉండవని, అయితే, ఆయన పాత్ర కచ్చితంగా థ్రిల్ పంచుతుందని తెలిపారు. ‘మేమిద్దరం ఒకే సీన్‌లో కనిపించం. మా చాప్టర్లు వేర్వేరుగా ఉంటాయి. ఆయన నటించిన కొన్ని సీన్స్ చూశా. నిజంగా అద్భుతం. కొత్త ఆమిర్‌ఖాన్‌ను చూస్తారు’ అని నాగార్జున వివరించారు. ఇక ఈ చిత్రంలో శ్రుతి హాసన్, నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఐటమ్‌సాంగ్‌లో పూజా హెగ్డే ఆడి పాడింది. తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ‘కూలీ’ని విడుదల చేయనున్నారు. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ మూవీ తీసుకొస్తున్నారు. రజనీకాంత్ ఇందులో కూలీ నెంబర్ 1421గా దేవా పాత్రలో సందడి చేయనున్నారు. అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. రజనీ – ఆమిర్ చివరిగా 29 ఏళ్ల క్రితం వచ్చిన ‘ఆతంక్ హై ఆతంక్’ చిత్రంలో కలిసి సందడి చేశారు.



# అప్పటి రాముడు.. ఇప్పుడు దశరథుడు.. ఊహించుకోవడం కష్టమే: అలనాటి సీత

ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే ధారావాహిక ‘రామాయణ్’. రామానంద్ సాగర్ తెరకెక్కించిన ఈ సీరియల్‌లో రాముడిగా అరుణ్ గోవిల్ – సీతగా దీపికా చిఖాలియా నటించారు. లక్ష్మణుడి పాత్రలో సునీల్ లహ్రీ ( ) తన నటనతో అందరినీ ఆకర్షించారు. వీరిలో అరుణ్ గోవిల్ ప్రస్తుతం నితేశ్ తివారి ‘రామాయణ’లో దశరథుడి పాత్రలో కనిపించనున్నారు. ఈవిషయంపై దీపికా చిఖాలియా స్పందించారు.

“నాతోపాటు ఎంతోమందికి అరుణ్ గోవిల్ రాముడి పాత్రలో గుర్తున్నారు. సీతగా నాపై, రాముడిగా ఆయనపై ప్రేక్షకులు ఎంతో ఆదరణ చూపారు. ఇప్పుడు ఆయన్ని దశరథుడిగా వెండితెరపై చూడడం అందరికీ కష్టంగానే ఉంటుంది. ఎందుకంటే ఒకసారి రాముడి పాత్రలో చూసిన వ్యక్తులను మరో పాత్రలో ఊహించుకోలేరు. లక్షలాది మందికి అరుణ్‌తో ఇప్పటికీ రాముడిగానే అనుబంధం ఉంది. ‘రామాయణ’ సినిమాలో నటించడానికి అంగీకరించడం ఆయన వ్యక్తిగత నిర్ణయమే అయినప్పటికీ ప్రేక్షకులు దీన్ని అంగీకరించడం కొంచెం కష్టం. నా అభిప్రాయం ప్రకారం మీరు ఒక్కసారి రాముడిగా గుర్తింపుతెచ్చుకుంటే ప్రేక్షకుల దృష్టిలో ఎప్పటికీ మీరు రాముడే” అని సీనియర్ నటి దీపికా చిఖాలియా తెలిపారు. ఇక ఈ సినిమా కోసం తనను ఎవరూ సంప్రదించలేదని ఒకవేళ సంప్రదించినా తనకు రామాయణలో సీతగా కాకుండా మరో పాత్రలో కనిపించడం ఆసక్తి లేదని ఇటీవల ఆమె తెలిపారు.

ప్రస్తుతం ‘రామాయణ’కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ‘హర హర మహాదేవ’ సీరియల్‌తో ఎంతోమందికి శివుడిగా చేరువైన మోహిత్ రైనా ఇందులోను శివుడిగా కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సుమారు రూ.1600 కోట్లతో రెండు భాగాలుగా రానున్న ఈ ప్రాజెక్ట్‌లో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి (%ఖుఱ ూఖుశ్రీశ్రీఖుజఱ%), రావణుడిగా యశ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. యశ్ (%ఖంష్ట్ర%) సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగం విడుదల కానున్నాయి.





# ఓటీటీలోకి ‘8 వసంతాలు’ మూవీ.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

: ఓ ప్రేమజంట జీవితంలోని 8 సంవత్సరాల ప్రయాణం ఇతివృత్తంగా తెరకెక్కిన సినిమా ‘8 వసంతాలు’ (8 అనంతిక సనీల్‌కుమార్ ( హనురెడ్డి, రవితేజ దుగ్గిరాల ప్రధాన పాత్రల్లో ఫణీంద్ర నర్సెట్టి రూపొందించిన చిత్రమిది. ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ సోమవారం ఖరారైంది. ‘నెట్‌ఫ్లిక్స్’ ( లో ఈ నెల 11 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం ఆడియోతో అందుబాటులో ఉండనుంది. ‘తను ప్రేమించింది.. ఓడిపోయింది.. ఎదిగింది’ అంటూ సదరు సంస్థ స్ట్రీమింగ్ వివరాలు వెల్లడించింది. ఈ రొమాంటిక్ డ్రామా మూవీ జూన్‌లో థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే.

ఇదీ కథ: శుద్ధి అయోధ్య (అనంతిక సనీల్‌కుమార్) అనే యువతి ఓ రచయిత. టీనేజ్‌లో పుస్తకం రాసిన ఆమె ఎంతోమంది అభిమానుల్ని సొంతం చేసుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్‌లోనూ ప్రావీణ్యం సంపాదిస్తుంది. ప్రయాణాలు, రచనలు, మార్షల్ ఆర్ట్స్‌తో గడుపుతున్న ఆమె జీవితంలోకి వరుణ్ (హను రెడ్డి) వస్తాడు. కొన్ని రోజుల్లోనే ఇద్దరి మనసులు కలుస్తాయి. ఓ రోజు వరుణ్ తన మనసులోని మాటని చెబుతాడు. శుద్ధి కొంత సమయం కావాలని కోరుతుంది. అందుకు వరుణ్ కూడా అంగీకరిస్తాడు. అలా కొన్ని నెలలు గడిచిపోతాయి. ఆ తర్వాత శుద్ధి తన మనసులోని ప్రేమని వ్యక్తపరచాలని ఎంతో ఆత్రుతగా వరుణ్ దగ్గరికి వస్తుంది. మరి వరుణ్... ఆమె ప్రేమని స్వీకరించాడా? ఈ మధ్యలో వరుణ్ జీవితంలో ఏం జరిగింది? వరుణ్ విదేశాలకు వెళ్లిపోయిన తర్వాత ఆమె జీవితంలోకి వచ్చిన సంజయ్ (రవి దుగ్గిరాల) ఎవరు? తదితర అంశాలతో ఈ సినిమా రూపొందింది.

# ప్రభాస్ పక్కన మరోసారి తమన్నా.. కాకపోతే చిన్న ట్విస్ట్

తమన్నా.. ) ఇప్పుడు వరుస ఐటెంసాంగ్‌లతో ఆడియన్స్‌లో జోష్ నింపుతున్నారు. జైలర్‌లో ‘నువ్.. కావాలయ్యా’ అంటూ రజనీకాంత్ సరసన స్టెప్‌లు వేశారు. తాజాగా ‘ఆజ్‌కీ రాత్’ అంటూ ‘స్త్రీ 2’లో ఆడిపాడారు. ఇప్పుడు ప్రభాస్ సినిమాలో ఐటెం సాంగ్‌లో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ స్టార్ హీరో పక్కన తమన్నా ఇప్పటికే మూడుసార్లు హీరోయిన్‌గా చేసిన విషయం తెలిసిందే. ‘బాహుబలి’ రెండు భాగాలతో పాటు ‘రెబల్’లోనూ ప్రభాస్ – తమన్నా జంట ఆకట్టుకుంది. ఇప్పుడు వీరిద్దరి ఐటెం సాంగ్ అనేసరికి అందరిలో ఆసక్తి నెలకొంది.




ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రానున్న చిత్రం ‘ది రాజాసాబ్’ . హారర్ కామెడీ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇప్పుడీ చిత్రంలో తమన్నా ఐటెం సాంగ్‌లో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పాట చిత్రీకరణ తేదీల కోసం తమన్నాతో చర్చలు జరిపినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

ఓవైపు సినిమాలు.. మరోవైపు ఐటెంసాంగ్స్

హీరోయిన్‌లు ఓ వైపు సినిమాల్లో ప్రధానపాత్రల్లో చేస్తూనే మరోవైపు ఐటెం సాంగ్‌లతో ఆకట్టుకుంటున్నారు. సమంత, శ్రీలీల “పుష్ప”లో ఐటెం సాంగ్‌లతో సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నోరా ఫతేహి, పూజా హెగ్డే, కాజల్ అగర్వాల్, శ్రుతి హాసన్‌లు ఇప్పటికే స్టార్ హీరోల సినిమాల్లో ఆడిపాడారు.

# చిరంజీవి సినిమాలో అతిథి పాత్ర.. ఎలా ఉంటుందో చెప్పిన వెంకటేశ్

: స్టార్ హీరో వెంకటేశ్ తన రానున్న సినిమాల లైనప్ చెప్పి అభిమానుల్లో జోష్ నింపారు. అమెరికాలో వైభవంగా జరిగిన ‘నాట్స్ 2025’లో సందడి చేసిన వెంకటేశ్ తన సినిమాల గురించి మాట్లాడారు. ప్రస్తుతం ఈ లిస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన చిరంజీవి ( ) సినిమాలో కనిపించనున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ విషయాన్ని వెంకీ మామ కూడా ధ్రువీకరించారు. ఆ పాత్ర ఎలా ఉంటుందో కూడా చెప్పారు.



‘‘మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నా. అలాగే చిరంజీవి సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్నాను. అది చాలా ఫన్నీగా ఉంటుంది. ప్రేక్షకులకు నవ్వులు పంచుతుంది. అలాగే మీనాతో కలిసి ‘దృశ్యం 3’ సినిమా చేస్తున్నా. ఇటీవల అనిల్ రావిపూడితో కలిసి ‘సంక్రాంతికి వస్తున్నాం’తో హిట్ కొట్టాం. మేమిద్దరం మళ్లీ రాబోతున్నాం. వీటన్నింటితో పాటు మరో భారీ ప్రాజెక్ట్‌లో నా స్నేహితుడితో కలిసి నటిస్తున్నాను. తెలుగు ఇండస్ట్రీలో ఆయన ఓ పెద్ద స్టార్” అని వెంకటేశ్ తెలిపారు. తనపై ప్రేమాభిమానాలు చూపుతోన్న అభిమానులకు నాట్స్ వేదికగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఈ ఏడాది పెద్ద పండగకు ‘సంక్రాంతికి వస్తున్నాం’ అంటూ పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్నారు వెంకటేశ్. వచ్చే సంక్రాంతికి అనిల్ రావిపూడి – చిరంజీవి కాంబోలో రానున్న సినిమా విడుదల కానున్న విషయం తెలిసిందే. వినోదంతో పాటు బలమైన భావోద్వేగాలు నిండిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం (%వీవస్త్రఖ% 157) రూపొందనుంది. ఇందులో వెంకటేశ్ కనిపించనున్నారు. ఇందులో చిరు సరసన నయనతార నటిస్తున్నారు. దీంట్లో శివశంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో చిరు సందడి చేయనున్నారు.

# ఆ విషయంలో చాలా బాధగా ఉంది.. ఏడాదిన్నరగా ఇంటికి వెళ్లలేదు: రష్మిక

వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు నటి రష్మిక ( భాషతో సంబంధం లేకుండా స్టార్ హీరోల సరసన నటిస్తూ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. కెరీర్ పరంగా సక్సెస్ చూస్తున్న ఆమె.. కుటుంబాన్ని మిస్ అవుతున్నట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. వారాంతపు సెలవు కోసం ఏడుస్తానని అన్నారు. అలాగే తన చెల్లిని మిస్ అవుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ఎంతో బాధగా ఉందన్నారు.

మీ సెలవులను ఎలా ఎంజాయ్ చేస్తారు అనే ప్రశ్నకు రష్మిక సమాధానమిచ్చారు. “నా వారాంతపు సెలవు కోసం ఏడుస్తాను. నాకు చెల్లి ఉంది. ఆమె నాకంటే 16 సంవత్సరాలు చిన్నది. ఇప్పుడు తనకు 13 ఏళ్లు. నా కెరీర్ ప్రారంభించినప్పటినుంచి సుమారు ఎనిమిదేళ్లుగా ఆమెను నేను సరిగ్గా చూసుకోలేకపోతున్నాను. గతంతో పోలిస్తే ఇప్పుడు ఈ విషయంలో చాలా బాధగా ఉంది. అన్నిటికంటే బాధాకరమైన విషయం ఏంటంటే ఏడాదిన్నరగా నేను ఇంటికి వెళ్లలేదు. స్నేహితులను చూడలేదు. ఇంతకుముందు వాళ్లు ఎక్కడికైనా విహారయాత్రకు వెళ్తే నన్ను కూడా భాగం చేసుకునేవారు. నాకు సమయం ఉండడం లేదని ఇప్పుడు నాకు చెప్పడం కూడా మానేశారు” అని తెలిపారు.

# టీబీ నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో చర్యలు చేపట్టాలి: గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూలై07:హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం పై హనుమకొండ, వరంగల్ జిల్లా ల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశం జరిగింది. క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలనకు పకడ్బందీ ప్రణాళికతో కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాలలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల తీరుతెన్నులపై రెండు జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో గవర్నర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మలి మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్మూలనకు ఇరు జిల్లాల కలెక్టర్లు, రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయంతో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. దేశంలో టీబీ వ్యాధి నిర్మూలననే లక్ష్యంగా ప్రధాని టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం తీసుకువచ్చారని అన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. ప్రజల్లో టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు. టీబీ నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. టీబీ నిర్మూలన కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సొసైటీ భాగస్వామ్యం కావాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను దాతల ద్వారా అందించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్లి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో దాదాపుగా 9లక్షల జనాభా ఉన్నారని తెలిపారు. ఇందులో 1.98 లక్షల మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, వీరందరిని స్క్రీనింగ్, ఎక్స్ రే చేసి లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 6923మంది కి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా, ఇందులో 1389 మందికి ఎక్స్ రే పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎక్స్ రే పరీక్షలలో ప్రభుత్వ వైద్యశాలలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులనూ భాగస్వామ్యం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి తో పాటు పీఎంఎస్ఎస్వై , పరకాలలో ఏరియా ఆసుపత్రి, హనుమకొండలో టీబీ ఆసుపత్రి ఉన్నాయన్నారు. హనుమకొండలోని టీబీ ఆసుపత్రి, పరకాలలోని ఏరియా ఆసుపత్రిలో టీబీ నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 720మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో జూన్ 2వ తేదీ నుండి టీబీ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 204979 మంది హై రిస్క్ గ్రూపులో ఉన్నారని, అందులో 5389మందిని ఇప్పటివరకు పరీక్షలను నిర్వహించడం జరిగిందని, ఇందులో 176 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 594మంది క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాకు రూ. 60వేలు, వరంగల్ జిల్లాకు రూ. 40వేలను టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్లను అందించేందుకు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, అదేవిధంగా డాక్టర్ వాసవి రాకేష్ రెడ్డి దంపతులు హనుమకొండ జిల్లాకు రూ. 50 వేలను, డాక్టర్ వంగ హేమంత్ రెడ్డి రూ. 20వేలను రాష్ట్ర గవర్నర్ సమక్షంలో కలెక్టర్లకు అందజేశారు. ముందుగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ విచ్చేయగా హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, రెడ్ క్రాస్ సొసైటీ నుండి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, బిల్లా రమణారెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సునీత, డాక్టర్ ఆచార్య, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ధూప,దీప, నైవేద్య పూజారుల సంఘ సమావేశం



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 07: దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆత్మీయ సమ్మేళనం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోతూరి ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగింది. ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లా దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ విజయ రామారావ్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అర్చకుల సమస్యలు నాకు బాగా తెలుసును ఎందుకంటే నేను బ్రహ్మనున్నె, కత్తి మీద సాము లాగా పనిచేయడం, మీకు చాలి చాలని జీతం,కుటుంబ భారం, కొందరితో ఒత్తిడి, కాని ముందుకంటే ఇప్పుడు ప్రభుత్వం కొన్ని రాయతీలు కల్పించి ప్రోత్సహం కల్పిస్తుంది. మనం సాలరీ ఎక్కువ అడగడం తప్పు కాదు, దానికి దగ్గ పని కూడా చెయ్యాలి, ఎప్పుడు ఎవరితో కాంప్లెన్ట్ రాకుండా చూసుకోవాలి, మీరు అడిగిన ఐడి కార్డ్స్ త్వరలోనే ఇస్తామన్నారు.రాష్ట్ర ధూప,దీప, నైవేద్య సంఘ నాయకులు కృష్ణ మాచర్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం దగ్గరికి ఎన్నోసార్లు వెల్లి అర్చకుల సమస్యలు తెలియ జేస్తూ ఉన్నాను అన్నారు. ధూప,దీప, నైవేద్య రాష్ట్ర వర్గ సభ్యులు శీర్ల వంచ కృష్ణమాచర్యులు వారి పాఠశాల శిష్యులతో పెద్దలను ఆహ్వానించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రముఖులకు ఆశీర్వచనం అందించారు. ఈసందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రాచప్ప మాట్లాడుతూ, అర్చకులకు సమస్య ఏది ఉన్న మీవేంటే ఉన్నాను అన్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మాదగ్గరకి వచ్చిన ఏ సమస్య అయినా ఇప్పటివరకు మా శాయశక్తితో సానుకూలంగా స్పందించి అందరికి అండగా ఉన్నామన్నారు.జిల్లా కార్యదర్శులు కార్యవర్గం మండలాల కార్యవర్గం రెండు జిల్లాల పూజారులు సుమారు 550 మంది అర్చకులు పాల్గొన్నారు.

# కొత్త దందా.. విచ్చలవిడిగా వయాగ్రా, అబార్షన్ టాబ్లెట్ల అమ్మకాలు!

ఏలూరు, భారత శక్తి ప్రతినిధి, జూలై 07:ఉభయగోదావరి జిల్లాలోని మెడికల్ షాపుల్లో కొత్త దందాతెరపైకి వచ్చింది. అనుమతి లేకుండా అబార్షన్లు, వయాగ్రా టాబ్లెట్లు అమ్ముతున్నారని తెలుస్తోంది.

టార్గెట్ల పేరుతో ఇష్టారితిన అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం.

తాజాగా అధికారులు మెడికల్ షాపుల్లో తనిఖీలు చేపట్టారు.

అయితే ఈ టాబ్లెట్లు వాడేందుకు అనుమతి ఉండాలని ఎక్కువగా వాడితే అనారోగ్యానికి దారితీస్తుందని వైద్యులు సూచిస్తున్నారు.



# పదివేల రూపాయలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

**- ఎల్ ఆర్ఎస్ నిబంధనలను సవరించాలి**

**- జిల్లా రియల్ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్.**



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 07:రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ నిబంధనలను సవరించి ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ చేయించుకునేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు,సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు లో జరిగిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు బఫర్ జోన్ ను 30 మీటర్ల నుండి 200 మీటర్ల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల ఎన్నో ఏళ్ల క్రితం స్థలాలు కొనుక్కున్న వాటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ పై పునర్ ఆలోచించి పాత నిబంధనలను కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఎల్ఆర్ఎస్ ప్రజలకు పెనుబారంగా మారిందనిప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. గతంలో ఆన్లైన్లో ప్లాట్ లకు ఎల్ ఆర్ ఎస్ కోసం 10,000/- చెల్లించిన నేడు ఆన్లైన్లో ఆప్షన్లు లేకపోవడంతో ఎంతోమంది తీవ్ర మనోవేదన గురవుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారుల తప్పిదం వల్లనే ఆన్లైన్ లో ప్రైవేటు భూములు కూడా నిషేధిత భూముల జాబితాలో రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీవోను సవరించాలని కోరారు. ప్రస్తుతం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆన్లైన్ లో సర్వర్ మొరయించడంతో గంటల తరబడి ప్రజలకుఎదురుచూపులు తప్పడం లేదన్నారు. ప్రభుత్వం తీసుకున్న హైడ్రా నిర్ణయంతో రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా కుప్పకూలి కుదైందని, రియల్ ఎస్టేట్ వ్యాపారం పై ఆధారపడ్డ ఎంతోమంది జీవితాలు అందాకారంలోకి నెట్టి వేయబడ్డాయినీ వాపోయారు. హైడ్రా వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యతరగతి ప్రజలు ప్లాట్లు కొనే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.ఒక ఎకరం లోపు వ్యవసాయేతర ఇండ్ల ప్లాట్లకు పట్టాదారు పాస్ పుస్తకాల మీద నాలా కన్వర్షన్ కింద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు ప్రభుత్వం నూతన జీవో అమలు చేయాలి. అవసరమైతే ఎకరానికి 50,000/- లేదా లక్ష రూపాయలు టాక్స్ కట్టించుకోనైనా ప్రభుత్వం వ్యవసాయేతర ఇండ్ల ఫ్లాట్లకు నాలా కన్వెన్షన్ మీద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు నూతన జీవో అమలు చేయాలని పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నూతన భవనాలు నిర్మించాలని అన్నారు. కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు మహంకాళి ప్రణీత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె బాబా, జిల్లా ఉపాధ్యక్షుడు, కోడి లింగయ్య, మద్దిరాల సతీష్, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ గౌరవ రహదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు ఐతగాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి గిరీశం, పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షుడు పట్టేటీ కిరణ్,జిల్లా ఉపాధ్యక్షుడు కిషోర్ కుమార్, నరేష్ సారగండ్ల కోటేష్ రాపర్తి జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్: ట్రంప్ వార్నింగ్



వాణిజ్య సుంకాల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక ప్రకటన చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనపు టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. ఈమేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. “ బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు” అని ట్రంప్ స్పష్టంచేశారు.

బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్నవేళ ట్రంప్ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. రియో డి జనీరో నగరంలో ఈ సదస్సు ప్రారంభమైంది. ఇందులో భారత ప్రధాని మోదీ సహా పలువురు దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు అమెరికా విధానాలను ఉద్దేశిస్తూ సుంకాల అంశాన్ని వారు ప్రస్తావించినట్లు వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలోనే ట్రంప్ స్పందించినట్లు తెలుస్తోంది.

మరోవైపు, ప్రపంచదేశాలతో ట్రేడ్ డీల్స్ అంశం పైనా ట్రంప్ పోస్ట్ చేశారు. వాణిజ్య చర్చలకు సంబంధించి సోమవారం నుంచి (అమెరికా కాలమానం ప్రకారం) పలు దేశాలకు లేఖలు పంపించనున్నట్లు తెలిపారు. కొత్త టారిఫ్‌లు, అమలు తేదీని అందులో స్పష్టంగా పేర్కొన్నట్లు వెల్లడించారు.

జులై 9 కాదు.. ఆగస్టు 1 నుంచి కొత్త టారిఫ్‌లు

మరోవైపు, ఈ నూతన వాణిజ్య సుంకాల తాత్కాలిక నిలిపివేతను అగ్రరాజ్యం మరికొన్ని రోజులు పొడిగించింది. తొలుత జులై 9 డెడ్‌లైన్ ఉండగా.. తాజాగా ఆగస్టు 1 నుంచి నూతన టారిఫ్‌లను ) అమలుచేయనుంది. ఈమేరకు అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ ధ్రువీకరించారు. దీంతో అగ్రరాజ్యంతో వాణిజ్య చర్చల కోసం ఇతర దేశాలకు మరింత సమయం లభించినట్లయ్యింది. “ప్రస్తుతం అధ్యక్షుడు ట్రంప్ (%ణశీఅఖశ్రీ‌స ఎతీబఎజూ%) వాణిజ్య ఒప్పందాలను నిర్ణయించే పనిలో నిమగ్నమై ఉన్నారు. అందువల్ల కొత్త టారిఫ్‌లు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి” అని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లుట్నిక్ వెల్లడించారు.


# పసిడి సమ్మేళనాలపై ఆంక్షలతో ఎలక్ట్రానిక్స్ తయారీదార్లకు కష్టాలు

దిల్లీ: అరుదైన భూ అయస్కాంతాల (రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్) ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంతో ఇప్పటికే భారత ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం ఇబ్బందులు పడుతోంది. తాజాగా మరో కీలక ముడి వస్తువు పసిడి సమ్మేళనాల(కాంపౌండ్స్)పై మన దేశం దిగుమతి ఆంక్షలు విధించడంతో ఈ కష్టాలు రెట్టింపయ్యాయి. కంప్యూటర్ చిప్‌లు, ఎలక్ట్రానిక్స్ విడిభాగాలు, విద్యుత్ వాహనాలు, విండ్ టర్బైన్‌లు, వైద్య పరికరాల తయారీలో రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్‌ను వినియోగిస్తున్నారు. ఇక మదర్‌బోర్డ్స్, సెమీకండక్టర్లలో విద్యుత్ ప్రవాహాన్ని మెరుగుపరిచే కీలకమైన ఎలక్ట్రానిక్ విడిభాగాల తయారీలో గోల్డ్ కాంపౌండ్స్‌ను ఎక్కువగా వాడతారు. అరుదైన లోహాలు, కాంపౌండ్స్ దిగుమతులను ‘ఫ్రీ’ నుంచి ‘రిస్ట్రిక్టెడ్’గా వర్గీకరిస్తూ ఈ ఏడాది జూన్ 17న డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(డీజీఎఫ్‌టీ) ఆదేశాలు జారీ చేసింది. రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్, ప్రత్యేక యంత్రపరికరాలు ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించిన తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది.

పసిడి కాంపౌండ్స్‌పై దిగుమతి ఆంక్షల కారణంగా దేశీయ ఎలక్ట్రానిక్స్ తయారీ పెంపు విషయంలో పరిశ్రమకు అనిశ్చితి నెలకొందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖకు రాసిన లేఖలో ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) పేర్కొంది. ‘ఇటీవలి దిగుమతి ఆంక్షలతో పసిడి కాంపౌండ్స్ లభ్యతపై ప్రభావం పడింది. ప్రస్తుతం ఎలక్ట్రానిక్స్ తయారీ విస్తరణ చర్యలకు విఘాతంగా మారింది. ఈ వస్తువులు అవసరమైన కీలక సబ్-అసెంబ్లీ విభాగాల్లో పెట్టుబడులు జాప్యమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి’ అని ఐసీఈఏ ఛైర్మన్ పంకజ్ మొహింద్రు పేర్కొన్నారు.

పొటాషియం గోల్డ్ సైనైడ్, ఇతర వస్తువుల దిగుమతులను ఇప్పటికే కస్టమ్స్ వర్గాలు నిలిపివేయడం ప్రారంభించాయని, ఫలితంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో ఉత్పత్తి, సరఫరా వ్యవస్థల్లో ఆటంకాలు ఏర్పడ్డాయని ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీదార్ల సంఘం ఎల్సినా వెల్లడించింది.

# జూన్‌లో విద్యుత్ కార్ల విక్రయాలు పెరిగాయ్



చెన్నై: 2025 జూన్‌లో విద్యుత్ మోటార్ కార్ల విక్రయాలు భారీగా పెరిగాయని, ఇదే నెలలో ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ల(ఐసీఈ)తో నడిచే సంప్రదాయ కార్ల విక్రయాలు తగ్గాయని శ్రీరామ్ ఫైనాన్స్ మొబిలిటీ నివేదిక వెల్లడించింది. ఐసీఈ కార్లకు వినియోగదార్ల నుంచి గిరాకీ తగ్గడమే ఇందుకు కారణమని పేర్కొంది. ప్రైవేటు రంగంలో నియామకాలు పెరగడంతో జూన్‌లో ట్రక్కుల అద్దెలు స్థిరంగా ఉన్నాయని తెలిపింది. అయితే 18 టన్నుల పేలోడ్‌తో నడిచే ట్రక్కుల రౌండ్-ట్రిప్ (పోనూరానూ) అద్దెలు దిల్లీ-ముంబయి-దిల్లీ, దిల్లీ-హైదరాబాద్-దిల్లీ మధ్య పెరిగాయని నివేదిక వివరించింది.



# 'శుభ్'ఆరంభం..

## ఈ 'ఐదే' భారత్‌ను గెలిపించాయి

ఎడ్జ్‌బాస్టన్‌లో గెలిచిన తొలి ఆసియా జట్టుగా ఘనత. ఇక్కడ ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించలేదనే సుదీర్ఘకాల నిరీక్షణకు తెర. 2022లో ఇక్కడే ఎదురైన ఓటమికి ప్రతీకారం. తొలి టెస్టులో చేసిన పొరపాట్లను సరిచేసుకొని భారత జట్టు సరికొత్త అధ్యాయం. ఇంగ్లాండ్‌పై భారీ విజయం సాధించడంలో కీలక అంశాలు అనేకం.. అందులో అత్యంత ముఖ్యమైనవి ఇవీ...

గిల్ ప్రతినబూని.. నిలబెట్టుకున్నాడు

సహజంగా కెప్టెన్సీ వచ్చాక ఎంతటి క్రికెటర్‌కైనా కొత్తలో కాస్త ఒత్తిడి ఉంటుంది. అదేంటో శుభ్‌మన్ గిల్‌లో అదేమీ కనిపించలేదు. కేవలం పాతికేళ్ల వయసులోనే ఎక్కువ అనుభవం కలిగిన ఆటగాడిగా పరిణతి చెందాడు. గత ఇంగ్లాండ్ పర్యటనలో గిల్ గణాంకాలు గొప్పగా లేవు. ఈసారి మాత్రం తొలి టెస్టులోనే సెంచరీ బాదాడు. ఇంగ్లాండ్ ముందు భారీ లక్ష్యం ఉంచినా (371) ఆ మ్యాచ్‌లో ఓటమి తప్పలేదు. తాను అనవసరమైన షాట్ కొట్టి ఔట్ కాకుండా ఉంటే.. ఇంగ్లాండ్ ముందు ఇంకా ఎక్కువ లక్ష్యం ఉంచేవాళ్లమన్నాడు. ఈ ఓటమికి తన తప్పిదమే ప్రధాన కారణమనేలా స్పందించాడు.

మొదటి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో గిల్ ఔటైన తర్వాత టీమ్‌ఇండియా బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలింది. కానీ, రెండో టెస్టులో మాత్రం తన మాటలను గుర్తుపెట్టుకొని మరీ ఇంగ్లాండ్‌కు చుక్కలు చూపించాడు. ఏకంగా డబుల్ సెంచరీతోపాటు, 150ం స్కోరు చేసిన ఏకైక క్రికెటర్‌గా నిలిచాడు. ఇంగ్లాండ్ ముందు 600ం స్కోరును లక్ష్యంగా ఉంచి భారత బౌలర్లకు స్వేచ్ఛగా బౌలింగ్ వేసే వెసులుబాటు కల్పించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 199 బంతుల్లో సెంచరీ చేసిన గిల్.. మరో 169 పరుగులను కేవలం 188 బంతుల్లోనే రాబట్టడం విశేషం. ఇక రెండో ఇన్నింగ్స్‌లో 162 బంతుల్లోనే 161 పరుగులు చేసి అదరహో అనిపించాడు.

జస్‌ప్రీత్ బుమ్రా లేడు. అప్పటికే 0-1తో వెనకబడి ఉన్నాం. బుమ్రా స్థానంలో లెఫ్ట్‌ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్‌ను తీసుకోండని బయట నుంచి సలహాలు. అవన్నీ కాదని ఆకాశ్ దీప్‌కు అవకాశం ఇచ్చింది మేనేజ్‌మెంట్. సీనియర్ పేసర్ మహ్మద్ సిరాజ్ ముందుండి నడిపించాడు. మొదటి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 6 వికెట్లు తీయగా.. ఆకాశ్ నాలుగు పడగొట్టి సత్తా చాటాడు. డేంజరస్ బ్యాటర్లు బెన్ డకెట్, ఓలీ పోప్‌ను డకౌట్ చేసిన బౌలర్‌గా నిలిచాడు. సాధారణంగా వీరిద్దరూ క్రీజ్‌లో పాతుకుపోతే ఔట్ చేయడం చాలా కష్టం. ఇక రెండో ఇన్నింగ్స్‌లో ఆకాశ్ విశ్వరూపమే చూపించాడు. తొలిసారి ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన అతడు.. అత్యంత దుర్భేద్యమైన డిఫెన్స్‌తో ఆడే జో రూట్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడం క్రికెట్ అభిమానులు మరిచిపోలేరు. ఈ టెస్టులో మొత్తం 10 వికెట్లు తీసి 'లార్డ్స్'కు సిద్ధమేనని చెప్పకనే చెప్పాడు. కొత్త బంతితోనే కాకుండా పాతబడిన తర్వాత కూడా వికెట్లు తీయడం తన స్పెషాలిటీ. ఇన్‌స్వింగ్‌తో స్టంప్ టు స్టంప్ బౌలింగ్ ఎటాక్ చేసి ప్రత్యర్థి బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేశాడు. సిరాజ్ - ఆకాశ్ కలిసి మొత్తం 17 వికెట్లు పడగొట్టారు.

వీరు తక్కువేం కాదు..

శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌లో డబుల్ సెంచరీ, 150ం పరుగులు చేసి జట్టు భారీ స్కోరు చేయడంలో ముఖ్య భూమిక పోషించాడు. ఇది కాదనలేని సత్యం. అయితే, అతడికి అండగా నిలుస్తూ కీలక ఇన్నింగ్స్‌లు ఆడిన ప్లేయర్ల పాత్రను తక్కువ చేయడానికి వీల్లేదు. తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ (87) అదిరే ఆరంభం ఇచ్చాడు. లోయర్ ఆర్డర్‌లో రవీంద్ర జడేజా (89), వాషింగ్టన్ సుందర్ (42) అత్యంత కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. జడేజా, సుందర్‌తో శుభ్‌మన్ గిల్ భారీ భాగస్వామ్యాలే భారత్ భారీ స్కోరుకు బాటలు వేశాయి. ఇక రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ (55) హాఫ్ సెంచరీ సాధించాడు. గిల్ (161) కొట్టినా స్వల్ప వ్యవధిలో వికెట్లు పడినప్పుడు కాస్త నెమ్మదించాడు. అలాంటప్పుడు తన మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టులో జోష్ తెప్పించాడు రిషభ్ పంత్ (65: 58 బంతుల్లో). గిల్‌తో కలిసి కేవలం 17 ఓవర్లలోపే 110 పరుగులను జోడించాడు. అక్కడినుంచే భారత స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఆ తర్వాత రవీంద్ర జడేజా (69లి) మరో అర్ధశతకం సాధించి భారత్ 600ం టార్గెట్‌ను నిర్దేశించడంలో కీలక పాత్ర పోషించాడు.

వ్యూహాలు - గెలవాలనే పట్టుదల

తొలి టెస్టులో ఓటమి అనంతరం తాము చేసిన పొరపాట్లేంటో టీమ్‌ఇండియా త్వరగానే తెలుసుకుంది. స్కోరు బోర్డుపై భారీగా పరుగులు ఉంటేనే ప్రత్యర్థి ఇంగ్లాండ్‌ను కట్టడి చేయొచ్చని ప్రాథమిక సూత్రాన్ని ఈ మ్యాచ్‌లో పాటించింది. లోయర్ ఆర్డర్ నుంచి మంచి భాగస్వామ్యాలు రావడం కూడా కలిసొచ్చింది. మొదటి టెస్టులో అదే కొరవడింది. దానిని సరిచేసుకుంటూ ప్రతి ఆటగాడూ గెలవాలనే పట్టుదల ప్రదర్శించారు. బౌలింగ్ వనరులను వినియోగించుకోవడంలో గిల్ పరిణతి సాధించాడు. సిరాజ్ - ఆకాశ్ ధాటికి 84 పరుగులకే ఇంగ్లాండ్ సగం వికెట్లను కోల్పోయింది. అయితే, బంతి పాతబడిన తర్వాత ఎక్కువగా మూమెంట్ కాలేదు. ఆ సమయంలో జేమీ స్మిత్ , బ్రూక్ దూకుడుగా ఆడారు. సిరాజ్ - ఆకాశ్‌కు విశ్రాంతి ఇచ్చాడు. ప్రసిద్ధ్, జడేజా, సుందర్‌తో బౌలింగ్ చేయించాడు. పరుగులు వచ్చినా.. ఈ వ్యూహం బాగా పని చేసింది. ఒక్కసారి కొత్త బంతిని తీసుకున్నాక ఫ్రెష్‌గా ఉన్న ప్రధాన బౌలర్లను మళ్లీ రంగంలోకి దింపాడు గిల్. దీంతో చివరి ఐదు వికెట్లను కేవలం 20 పరుగుల వ్యవధిలోనే ఇంగ్లాండ్ కోల్పోయింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లోనూ దాదాపు ఇదే వ్యూహం పాటించాడు. ఆకాశ్ ఇన్‌స్వింగ్ బౌలింగ్‌తో అత్యంత ప్రభావంగా కనిపించాడు. దీంతో సిరాజ్‌తో కాకుండా ఆకాశ్‌తోనే బౌలింగ్ వేయించాడు. వర్షం కారణంగా దాదాపు గంటన్నరపాటు ఆట రద్దైన నేపథ్యంలో.. త్వరగా వికెట్లు తీసేందుకు అవసరమైన అన్ని వ్యూహాలను పన్నిన గిల్ తన కెప్టెన్సీలో మొదటి విజయాన్ని అందుకొన్నాడు.

ఫీల్డింగ్ మారిందయ్యో..

తొలి టెస్టులో భారత బ్యాటర్లు, బౌలర్లు బాగానే ప్రదర్శన చేసినా.. టీమ్‌ఇండియా ఓడిపోవడానికి ప్రధాన కారణం ఫీల్డింగ్ వైఫల్యం. ఏడెనిమిది క్యాచ్‌లు నేలపాలు చేయడంతో బౌలర్ల శ్రమ వృథాగా మారింది. 371 పరుగులను కాపాడుకోలేకపోయారు. కానీ, ఇప్పుడు రెండో టెస్టులో గుణపాఠం బాగానే నేర్చుకున్నారు. అత్యంత క్లిష్టమైన క్యాచ్‌లనూ అద్భుతంగా ఒడిసిపట్టారు. బ్యాటింగ్‌లోనూ లోయర్ ఆర్డర్ బ్యాటర్లు పరుగులు సాధించడం కలిసొచ్చింది. అయితే, ఆల్‌రౌండర్‌గా వచ్చిన వారెవరూ ప్రభావం చూపకపోవడం కాస్త బాధించే అంశమైనా.. 'లార్డ్స్'లో ఈ లోటును కూడా పూరించుకోవాలనేది అభిమానుల ఆకాంక్ష.

# క్వార్టర్స్‌లో సబలెంకా

లండన్: వింబుల్డన్‌లో టైటిల్ దిశగా సబలెంకా (బెలారస్) మరో అడుగు వేసింది. జోరు ప్రదర్శిస్తూ ఆమె క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో టాప్ సీడ్ సబలెంకా 6-4, 7-6 (7-4)తో ఎలిస్ మెర్టిన్స్ (బెల్జియం)పై గెలిచింది. తొలి సెట్లో పెద్దగా కష్టపడకుండానే గెలిచిన సబలెంకాకు.. రెండో సెట్లో మెర్టిన్స్ గట్టి పోటీనే ఇచ్చింది. ఇద్దరూ తగ్గకపోవడంతో మ్యాచ్ టైబ్రేకర్‌కు మళ్లింది. టైబ్రేకర్‌లో సర్వీసుల్లో అదరగొట్టిన సబలెంకా సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఈ క్రమంలో ఆమె 6 ఏస్‌లతో పాటు 36 విన్నర్లు కొట్టింది. రష్యా అమ్మాయి పవ్లిచెంకోవా కూడా క్వార్టర్స్ చేరింది. ఆమె 7-6 (7-3), 6-4తో సోని కార్టల్‌ను ఓడించింది. లారా సిగ్మండ్ (జర్మనీ) 6-3, 6-2తో సొలానా సియారా (అర్జెంటీనా)ను ఓడించి తుది ఎనిమిది జాబితాలో చోటు దక్కించుకుంది. గంటన్నరలోపే ముగిసిన ఈ పోరులో అయిదుసార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసిన ఆమె.. తేలిగ్గా విజయాన్ని సొంతం చేసుకుంది.

కచనోవ్ ముందంజ: పురుషుల సింగిల్స్‌లో కరెన్ కచనోవ్ (రష్యా) క్వార్టర్స్‌లో అడుగుపెట్టాడు. ప్రిక్వార్టర్స్‌లో ఈ 17వ సీడ్ ఆటగాడు 6-4, 6-2, 6-3తో మచార్‌జాక్ (పోలెండ్)ను ఓడించాడు. ఈ టోర్నీలో క్వార్టర్స్ చేరడం కచనోవ్‌కు ఇది రెండోసారి. అమెరికా ఆటగాడు ఫ్రిట్జ్ కూడా ముందంజ వేశాడు. అతడికి వాకోవర్ లభించింది. ప్రిక్వార్టర్స్‌లో అతడు 6-1, 3-0తో ఆధిక్యంలో ఉన్న సమయంలో ప్రత్యర్థి జోర్డాన్ థాంప్సన్ (ఆస్ట్రేలియా) గాయంతో తప్పుకున్నాడు. మ్యాచ్ ఆరంభం నుంచి థాంప్సన్ వెన్ను, కాలి గాయాలతో ఇబ్బందిపడ్డాడు. మధ్యలో ఒకటికి రెండుసార్లు విరామం తీసుకున్నాడు. కానీ రెండో సెట్ మధ్యలో ఇంక ఆటను కొనసాగించలేకపోయాడు. పదోసీడ్ షెల్టాన్ (అమెరికా) ప్రిక్వార్టర్స్ చేరాడు.

# క్యాన్సర్ విషయం బయటపెడతాడని అనుకోలేదు..: ఆకాశ్‌దీప్ సోదరి జ్యోతిసింగ్



ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో ఇంగ్లాండ్‌పై భారత పేసర్ ఆకాశ్ దీప్ ( పది వికెట్లు తీశాడు. ఈ ప్రదర్శన తన సోదరి జ్యోతి సింగ్‌కు అంకితం చేస్తున్నట్లు మ్యాచ్ అనంతరం ఆకాశ్ వెల్లడించాడు. తన సోదరి క్యాన్సర్‌తో బాధపడుతోందని.. ఆమెకే డెడికేట్ చేస్తున్నట్లు తెలిపాడు. ఈక్రమంలో ఆంగ్ల ఛానల్‌లో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో జ్యోతి సింగ్ తన క్యాన్సర్ పరిస్థితి, ట్రీట్‌మెంట్‌తోపాటు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ఆకాశ్‌కు చెప్పిన విషయాలను వెల్లడించారు. ఐపీఎల్ సమయంలోనూ ఆకాశ్ తన దగ్గరకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ఆకాశ్ ప్రదర్శనతో చాలా సంతోషంగా ఉందని.. ఇలాంటి క్లిష్ట సమయాల్లోనూ మా కుటుంబంలో ఆనందం నింపాడని భావోద్వేగానికి గురయ్యారు.

"భారత్ గర్వపడేలా ఆకాశ్‌దీప్ ప్రదర్శన చేశాడు. పది వికెట్లు తీయడం అద్భుతం. ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు మేమంతా అతడిని ఎయిర్‌పోర్ట్‌లో కలిశాం. ఆసందర్భంగా 'నేను చాలా బాగున్నా. నా గురించి ఆందోళన పడొద్దు. దేశం కోసం బాగా ఆడు' అని మాత్రమే చెప్పా. ఇప్పుడు నేను క్యాన్సర్ మూడో స్టేజ్‌తో బాధపడుతున్నా. కనీసం ఆరు నెలల ట్రీట్‌మెంట్ అవసరమని వైద్యులు తెలిపారు. ఆ తర్వాత ఏమవుతుందో చూడాలి. ఆకాశ్ వికెట్ తీసినప్పుడల్లా చాలా సంతోషపడ్డా. మా చుట్టుపక్కల వాళ్లంతా చప్పట్లతో అరుస్తూ సంబరాలు చేసుకున్నారు" అని ఆనందం వ్యక్తం చేశారు.

వీడియో కాల్‌లో మాట్లాడుకున్నాం..

"మీడియాలో నా గురించి చెప్పాడని ముందు తెలియదు. క్యాన్సర్ గురించి బయట మాట్లాడేందుకు మేం సిద్ధంగా లేము. నాకోసం భావోద్వేగానికి గురై ఇలా అంకితం చేశాడు. మాపై అతడికి ఉన్న ప్రేమ ఎలాంటిదో తెలియజేస్తుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత ఆకాశ్‌తో వీడియోకాల్ మాట్లాడా. 'కంగారు పడొద్దు. దేశం మొత్తం మనకు మద్దతుగా ఉంది' అని చెప్పాడు. ఆ సమయంలో నేను కంట్రోల్ చేసుకోలేకపోయా. మా నాన్న, అన్నయ్య లేనప్పటినుంచి కుటుంబాన్ని నడిపిస్తున్నాడు. ఇలాంటి సోదరుడు ఉండటం చాలా అరుదు " అని జ్యోతి సింగ్ తెలిపారు.

# నాకిష్టమైన ఆ జర్నలిస్ట్ ఎక్కడ?: ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గిల్ ట్రోలింగ్




ఇంగ్లాండ్‌పై టీమ్‌ఇండియా 336 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. టీమ్‌ఇండియా గెలుపులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తోపాటు సిరాజ్ - ఆకాశ్‌దీప్ కీలక పాత్ర పోషించారు. మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఓ జర్నలిస్ట్‌ను ట్రోల్ చేయడం ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. అసలేం జరిగిందంటే?

ఈ టెస్టుకు ముందు ఓ ఇంగ్లిష్ జర్నలిస్ట్ ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ రికార్డును ఎత్తి చూపిస్తూ ప్రశ్నలు సంధించాడు. జస్‌ప్రీత్ బుమ్రా లేకుండా ఎలా నెట్టుకొస్తారంటూ ప్రశ్నించాడు. రెండో టెస్టులో భారత్ గెలిచిన తర్వాత సదరు జర్నలిస్ట్‌ను ట్రోల్ చేసేలా గిల్ సరదా వ్యాఖ్యలు చేశాడు. "నాకు ఇష్టమైన జర్నలిస్ట్ ఎక్కడ? కనిపించడం లేదు. అతడిని చూడాలని ఉంది" అంటూ గిల్ అన్నాడు. దీంతో ప్రెస్ కాన్ఫరెన్స్‌కు వచ్చిన వారంతా నవ్వేశారు. ఈసందర్భంగా గిల్ కొనసాగిస్తూ.. "మేం 20 వికెట్లు తీయగలమనే నమ్మకం నాకుంది. ఈ సిరీస్‌కు ముందే ఓ మాట చెప్పా. గత 50 ఏళ్లలో మేం ఎన్ని గెలిచాము? ఎలాంటి రికార్డులు సాధించామనేది పట్టించుకోం. అప్పుడు, ఇప్పుడున్న జట్లు పూర్తి భిన్నమైనవి. ఈ టెస్టులో రెండో కొత్త బంతిని తీసుకున్నాక మ్యాచ్ పూర్తిగా మారిపోయింది. మేం పైచేయి సాధించడానికి అదొక కారణం" అని వ్యాఖ్యానించాడు.

గిల్‌కు లీగల్ ఇబ్బందులు తప్పవా

ఇంగ్లాండ్‌తో రెండో టెస్టులో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చేసిన ఓ పని ఇప్పుడు అతడిని ఇబ్బందుల్లోకి నెట్టేలా ఉంది. రెండో ఇన్నింగ్స్ అనంతరం డిక్లేర్డ్ చేసే క్రమంలో గిల్ టీషర్ట్‌పై ఉన్నాడు. అదేమీ తప్పు కాదు కానీ.. దానిపై ఉన్న సింబలే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అది నైక్ కంపెనీకి చెందిన సింబల్. ప్రస్తుతం భారత జట్టు అఫీషియల్ కిట్ పార్టనర్ అడిడాస్. ఈ సంస్థ లోగో ఉన్న వాటినే క్రికెటర్లు మ్యాచ్ సమయంలో వాడాలి. ఇప్పుడు గిల్ నైక్‌కు చెందిన టీషర్ట్ ధరించి కెమెరాల్లో పడ్డాడు. దీంతో అతడిపై ఎలాంటి లీగల్ చర్యలు తీసుకుంటారని అభిమానుల్లో టెన్షన్ మొదలైంది.

# 'ఉపఖండ పిచ్'లా ఉందంటూ కామెంట్లు.. బెన్ స్టోక్స్‌ను ఆడేసుకున్న ఫ్యాన్స్

ఎడ్జ్‌బాస్టన్‌లో తమకు తిరుగు ఉండదని భావించిన ఇంగ్లాండ్‌కు భారత్ చుక్కలు చూపించింది. దాదాపు 1000కి పైగా పరుగులు చేసింది. అందులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌వే 430 రన్స్. చివరికి ఇంగ్లాండ్ 336 పరుగుల తేడాతో చిత్తు కావడంతో బెన్ స్టోక్స్ 'పిచ్'పై నిందలేయడం మొదలుపెట్టాడు. ఉపఖండ పిచ్‌లా అనిపించిందంటూ చేసిన కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇది ఇంగ్లాండ్ జట్టు ఫ్యాన్స్‌కే నచ్చకపోవడం గమనార్హం. ఎలాంటి పరిస్థితుల్లోనైనా బజ్‌బాల్ ఆడే ఇంగ్లాండ్ జట్టు రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం తడబాటుకు గురైంది. భారత బ్యాటర్లు కొట్టిన పిచ్‌పై మీరు ఎందుకు పరుగులు చేయలేకపోయారనే ప్రశ్నలు ఇంగ్లాండ్ కెప్టెన్‌కు ఎదురయ్యాయి.



"మ్యాచ్ జరిగే కొద్దీ మా బ్యాటర్లకు పరుగులు చేయడం కష్టంగా మారింది. పిచ్ పర్యాటక జట్టుకు అనుకూలమైంది. నిజాయతీగా చెప్పాలంటే 'ఉపఖండ' పిచ్‌లా మారిందని అనిపిస్తోంది. రోజులు గడిచేకొద్దీ పరుగులు రాక ఇబ్బందిగా మారింది. భారత బౌలింగ్ ఎటాక్ బాగుంది. వారికి బాగా అలవాటైన పిచ్ కండీషన్‌లా అనిపించింది" అని స్టోక్స్ వ్యాఖ్యానించాడు. దీంతో అతడిని 'ఏడ్చే పిల్లాడు'గా అభివర్ణిస్తూ సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది. అందులో కొన్ని కామెంట్లు ఇవీ..

"ఇది అసంబద్ధమైన వ్యాఖ్య. సుందర్, జడేజా నాలుగో ఇన్నింగ్స్‌లో కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశారు. వారి పేసర్లు కట్టడి చేశారు. మన వైఫల్యాలను ఈవిధంగా బయటపెట్టడం సరికాదు. కొత్త బంతితోనూ భారత్ అదరగొట్టింది"

"బర్మింగ్‌హామ్‌లో పేలవమైన ప్రదర్శన చేశారు. వారి ఆటతీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. అయినా, ఇలా కవర్ చేసుకోవాల్సిన అవసరం లేదు. స్టోక్స్ ఇంకాస్త వర్కౌట్ చేయాలి. ఇప్పుడు ఉపఖండం పిచ్‌లా ఉందని చెప్పొచ్చు. కానీ, వారి ఆటతీరు బాగోలేదనేది వాస్తవం"

"బెన్ స్టోక్స్ సారథ్యంలో ఘోర ఓటమి. భారత్‌లో ఇంగ్లాండ్ ఓడినప్పుడూ ఇదే మాట. ఇప్పుడు ఇంగ్లాండ్‌లో పరాజయం చవిచూసినా మళ్లీ అదే 'ఉపఖండ' పిచ్ నెపం మోపడం విచిత్రంగా ఉంది"

# అక్కడి పిల్లల్లో ఊబకాయం



చుట్టుపక్కల మంచి కిరాణా దుకాణాలు, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు లభించే వనరులు లేవా? అయితే కాస్త జాగ్రత్తగా ఉండాల్సిందే. ఇలాంటి చోట్ల నివసించటానికీ పిల్లల్లో ఊబకాయం ముప్పు పెరగటానికీ సంబంధం ఉంటోంది మరి. దీన్ని ఇంకాస్త బాగా అర్థం చేసుకోవటానికి పరిశోధకులు ఇటీవల దృష్టి సారించారు. చిన్న వయసులో ఆహార పదార్థాలు అందుబాటులో లేకపోవటం ముున్ముందు ఆరోగ్యం మీద చూపే ప్రభావాలను నిశితంగా పరిశీలించారు. ఇందులో భాగంగా పుట్టినప్పుడు, ఐదేళ్లు, పదేళ్లు, పదిహేనేళ్ల వయసులో పిల్లల శరీర ఎత్తు బరువుల నిష్పత్తి (బీఎంఐ)ని విశ్లేషించారు. పట్టణాల్లో అర మైలు, గ్రామాల్లో 10 మైళ్ల కన్నా ఎక్కువ దూరంలో మార్కెట్లు ఉండటాన్ని ఆహార పదార్థాలు అంతగా అందుబాటులో లేని పరిసరాలుగా పరిగణనలోకి తీసుకున్నారు. బాల్యంలో ఇలాంటి ప్రాంతాల్లో నివసించిన పిల్లలకు ఊబకాయం ముప్పు 50% కన్నా ఎక్కువగా ఉంటున్నట్టు గుర్తించారు. ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అంతగా అందుబాటులో లేని చోట్ల నివసించిన గర్భిణులకు పుట్టిన పిల్లల్లో, అలాగే బాల్యంలో ఇలాంటి ప్రాంతాల్లో గడిపిన పిల్లల్లో మరింత బలమైన సంబంధం కనిపిస్తున్నట్టూ తేలింది. ఈ దశల్లో మంచి ఆహారం లభించే చోట్ల నివసించేలా చూసుకుంటే ముున్ముందు ఊబకాయం ముప్పు తగ్గించుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. పండ్లు, కూరగాయలు, ఆకుకూరల వంటి పదార్థాలు అంతగా అందుబాటులో లేకపోతే అనారోగ్యకర ఆహారం తినే అవకాశం ఎక్కువ. ఇది చివరికి ఊబకాయానికి దారితీస్తుంది.

# మీ పిల్లలు గేమ్ పాత్రలను అనుకరిస్తున్నారా?



ఇష్టమైన వీడియో గేమ్ పాత్రలను పిల్లలు అనుకరిస్తుంటే ముచ్చటగానే అనిపిస్తుంది. అయితే ఇది ఇంటర్నెట్ గేమింగ్ డిజార్డర్ (ఐజీడీ)కి సంకేతం కావొచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అతిగా వీడియో గేమ్స్ ఆడే పిల్లల్లో ఈ సమస్య తలెత్తుతుంది. వీరు తమకు తెలియకుండానే ఇష్టమైన పాత్రలను అనుకరిస్తుంటారు. మన మెదడులో రివార్డు వ్యవస్థ ఉంటుంది. ఇది ఆనందాన్ని బహుమతిగా ఇవ్వటం ద్వారా ఆయా పనులను మరింత ఎక్కువగా చేసేలా పురికొల్పుతుంది. ఇలా చివరికి వ్యసనాలుగా మారేలా చేస్తుంది. ఐజీడీని ఈ వ్యవస్థతో ముడిపడిన సమస్యగా వైద్యులు భావిస్తున్నారు.

అతిగా వీడియో గేమ్స్ ఆడితే పిల్లలు ఇతరులతో కలవటం కన్నా పరికరాల తెరలు చూడటానికే మొగ్గు చూపుతారు. ఇది మానసిక సమస్యలకు దారితీస్తుంది. మెదడు ఇంకా అభివృద్ధి చెందుతున్న దశలోనే ఉండటం వల్ల యుక్తవయసు పిల్లలకు ఐజీడీ ముప్పు ఎక్కువని వైద్యులు చెబుతున్నారు. మగ పిల్లల కన్నా ఆడ పిల్లలు ఇతరులతో కలిసి ఆడుకోవటానికి ఎక్కువగా ఆసక్తి చూపుతుంటారు. అందువల్ల అబ్బాయిలకు ఐజీడీ వచ్చే అవకాశం ఎక్కువని వివరిస్తున్నారు. ఇది ఒక్కటే తలెత్తదనీ.. దీంతో పాటు కుంగుబాటు, ఆందోళన, ఏకాగ్రత కుదరకపోవటం, నలుగురితో కలవటానికి భయపడటం వంటి సమస్యలూ కలిసి ఉంటున్నాయని చెబుతున్నారు.

# పిల్లలకు నిద్రలేమి పోటు



%తగినంత నిద్రపోని కౌమారదశ (13-19 ఏళ్లు) పిల్లలకు అధిక రక్తపోటు ముప్పు పెరుగుతున్నట్టు పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీ అధ్యయనం హెచ్చరించింది. త్వరగా నిద్ర పట్టకపోవటం, పట్టినా మధ్యలో మెలకువ రావటాన్ని నిద్రలేమి సమస్యగా భావిస్తారు. కంటి నిండా నిద్రపోయే పిల్లలతో పోలిస్తే ఈ నిద్రలేమితో సతమయ్యేవారికి, అలాగే నిర్ణీత 7.7 గంటల కన్నా తక్కువసేపు నిద్రించేవారికి అధిక రక్తపోటు వచ్చే అవకాశం ఐదు రెట్లు ఎక్కువగా ఉంటుండటం ఆందోళనకరం. నిద్రలేమి సమస్య లేకపోయినా 7.7 గంటల కన్నా తక్కువసేపు నిద్రించే పిల్లలకూ సుమారు మూడు రెట్లు రక్తపోటు పెరిగే ప్రమాదముందని తేలింది. కౌమారదశ పిల్లలకు రాత్రిపూట రోజుకు 8-10 గంటల నిద్ర అవసరం కానీ బడికి వెళ్లే విద్యార్థులు సగటున కేవలం 6.5 గంటల సేపు మాత్రమే నిద్రిస్తున్నారని అంచనా. ఇది పిల్లల ఆరోగ్యం మీద విపరీత ప్రభావం చూపుతున్నట్టు అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి. రక్తపోటు పెరిగితే గుండెజబ్బుల ముప్పు పెరుగుతుందన్న సంగతి తెలిసిందే.

# పాల పళ్లూ ముఖ్యమే



బాల్యంలో వచ్చే పాల పళ్లు ఊడిపోయేవే అయినా వీటి పరిశుభ్రతా ముఖ్యమే. ఇవి నోట్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి నమలటానికి ఉపయోగపడటమే కాకుండా దవడ ఎముక వృద్ధి చెందటానికి మార్గం చూపిస్తాయి. శాశ్వత దంతాలకు అవసరమైన చోటును కల్పిస్తాయి కూడా. నిజానికి తొలి దంతం రావటానికి ముందు నుంచే శిశువుల నోటిని శుభ్రం చేయాలి. పరిశుభ్రమైన, మెత్తటి బట్టతో చిగుళ్లను తుడవాలి. పళ్లు వచ్చిన తర్వాత రోజుకు రెండు సార్లు బట్టతో లేదా మెత్తటి బ్రష్‌తో శుభ్రం చేయాలి. లేకపోతే గార పడతాయి. క్షీణించే అవకాశమూ ఉంది. పిల్లలను పడుకోబెట్టినప్పుడు నోట్లో పాలసీసా లేకుండా చూడటం ముఖ్యం. గేదె, ఆవు పాలైనా.. పాలపొడితో చేసేవైనా, పండ్ల రసాలైనా.. అన్నింటిలోనూ చక్కెర ఉంటుంది. ఇలాంటి ద్రవాలు పళ్ల మీద ఎక్కువసేపు ఉన్నట్టయితే పుచ్చిపోవచ్చు. ఒకవేళ పడుకునేటప్పుడు లేదా పాలు పట్టే సమయాల మధ్యలో సీసా నోట్లో పెట్టాలనుకుంటే అందులో కేవలం నీరు నింపి ఇవ్వటం మంచిది. పిప్పిపళ్లను ఆరంభంలోనే గుర్తించటమూ కీలకమే. కాబట్టి ఏడాది వయసులో ఒకసారి దంత నిపుణులకు చూపించాలి. పళ్లు సరిగా వస్తున్నాయా? పుచ్చిపోయే లక్షణాలున్నాయా? అనేవీ చూస్తారు. పిల్లల దంత సంరక్షణకు పాటించాల్సిన జాగ్రత్తలు సూచిస్తారు.

# పసి సిగ్నల్ ప్రమాదం

ఆకుపచ్చ లైటు పడితే అప్రమత్తం కావాలి. తెల్ల లైటు పడితే జాగ్రత్త పడాలి. నీలం లైటు పడితే నిర్లక్ష్యం చేయొద్దు. ఇవేం ట్రాఫిక్ సిగ్నళ్లని అనుకుంటున్నారా? ఇవి వాహనాలకు సంబంధించినవి కావు. పిల్లల ఆరోగ్య సిగ్నళ్లు. అవటానికి మామూలువే అయినా తీవ్ర సమస్యలకు సంకేతం కావొచ్చు. తక్షణం స్పందించకపోతే ప్రాణాపాయానికీ దారితీయొచ్చు. అవేంటో వివరంగా చూద్దాం.

ఆహారం తినటవే కాదు, మల విసర్జనా ముఖ్యమే. చాలావరకు మలం పసుపు రంగులో ఉంటుంది. అయితే కొన్నిసార్లు పిల్లలు తెల్లగా, పాలిపోయినట్టుగా మల విసర్జన చేయొచ్చు. ఇది పైత్యరస నాళ అడ్డంకికి హెచ్చరిక కావొచ్చు!

కాలేయం నుంచి ఉత్పత్తయ్యే పైత్యరసం కొవ్వు పదార్థాలు జీర్ణం కావటానికే కాదు.. కాలేయంలోని వ్యర్థ పదార్థాలనూ పేగుల్లోకి చేరవేస్తుంది. కొన్నిసార్లు పిల్లల్లో పుట్టుకతోనే పైత్యరస నాళంలో అడ్డంకి (బిలియరీ అట్రీషియా) ఏర్పడొచ్చు. కాలేయం బయట లేదా లోపలి భాగం సరిగా ఏర్పడకపోవటం దీనికి మూలం. దీంతో కాలేయం నుంచి పిత్తాశయానికి, అక్కడ్నుంచి పేగుల్లోకి పైత్యరసం చేరుకోవటం ఆగిపోతుంది. ఇది కాలేయంలోనే పోగుపడుతుంది. అప్పుడు తెల్లగా, పాలిపోయినట్టుగా మల విసర్జన కావొచ్చు. అడ్డంకి మూలంగా కాలేయం దెబ్బతినొచ్చు, గట్టి పడొచ్చు (సిరోసిస్). చికిత్స చేయకపోతే ప్రాణాంతకంగా పరిణమించొచ్చు. కాబట్టి శిశువులు తెల్లగా లేదా పాలిపోయినట్టు మల విసర్జన చేస్తుంటే తాత్సారం చేయరాదు. పైత్యరస నాళ అడ్డంకిని అనుమానించాలి.

కారణమేంటి?

పైత్యరస నాళం అడ్డంకికి కారణమేంటన్నది పూర్తిగా తెలియదు. కొందరిలో గర్భధారణ సమయంలో పైత్యరస నాళం సరిగా ఏర్పడకపోవటం కారణం కావొచ్చు. కొందరిలో పుట్టిన తర్వాత వైరల్ ఇన్‌ఫెక్షన్‌ను ఎదుర్కొనే క్రమంలో రోగనిరోధక వ్యవస్థ దాడి చేయటం వల్ల పైత్యరస నాళాలు దెబ్బతిని ఉండొచ్చు. సుమారు 15వేల నుంచి 20వేల మందిలో ఒకరికి పైత్య నాళాలు కనిపించవు. ఇది మగ పిల్లల్లో కన్నా ఆడ పిల్లల్లో ఎక్కువ. ఈ సమస్య గలవారిలో 10-15% మందిలో ఒకటి కన్నా ఎక్కువ ప్లీహాలు, రక్తనాళ లోపాలు, పేగుల్లో లోపాల వంటి ఇతరత్రా సమస్యలూ ఉంటాయి.

చికిత్స ఏంటి?

పైత్యరస నాళ అడ్డంకులు మందులతో తగ్గవు. శస్త్రచికిత్సతోనే పైత్యరస ప్రవాహాన్ని పునరుద్ధరించాల్సి ఉంటుంది. ఇందులో కాలేయం వెలుపల దెబ్బతిన్న నాళాలను కత్తిరిస్తారు. తెరచుకొని ఉన్న ఇతర చిన్న నాళాలను పేగుతో కలుపుతారు. దీంతో పైత్యరసం నేరుగా పేగుల్లోకి ప్రవహిస్తుంది. శస్త్రచికిత్స అనంతరం ఇన్‌ఫెక్షన్ తలెత్తకుండా దీర్ఘకాలం యాంటీబయాటిక్ మందులు వేసుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు పైత్యరస ప్రవాహాన్ని పెంచటానికి ఇతర మందులూ అవసరమవుతాయి. శిశువులకు 8-12 వారాల్లోపు శస్త్రచికిత్స చేస్తే ఫలితం మరింత బాగుంటుంది. ఇది పైత్యనాళ అడ్డంకిని పూర్తిగా నయం చేయలేదు గానీ పిల్లలు మంచి ఆరోగ్యంతో ఎదగటానికి తోడ్పడుతుంది. అయితే పెద్దయ్యాక కొందరికి కాలేయ మార్పిడి అవసరమవ్వచ్చు.

ఆకుపచ్చ హెచ్చరిక!

పిల్లలు వాంతి చేసుకుంటేనే ఆందోళన చెందుతాం. ఇక ఆకుపచ్చగా.. పసరువాంతులు చేసుకుంటే? తక్షణం అప్రమత్తం కావాల్సిందే. నిజానికి పిల్లలు వాంతి చేసుకోవటం మామూలే. పాలు సరిగా పట్టకపోవటం, తిండి సరిగా తినిపించకపోవటం, జీర్ణకోశ ఇన్‌ఫెక్షన్, అపరిశుభ్ర ఆహారం వంటివే చాలావరకు వాంతులకు కారణం అవుతుంటాయి. కానీ అరుదుగా ఇవి ప్రమాదకర జబ్బులకూ సంకేతాలు కావొచ్చు. కాబట్టి తేలికగా తీసుకోవద్దు. కారణమేంటన్నది లోతుగా పరిశీలించాల్సి ఉంటుంది.

వాంతి ఎలా అవుతుంది?

ఒక్కమాటలో చెప్పాలంటే- వాంతి ఓ రక్షణ ప్రక్రియ. శరీరం తనది కాని, తనకు హాని చేసే వాటిని బయటకు నెట్టడానికి చేసే ప్రయత్నం. మన మెదడులోని కెమికల్ ట్రిగ్గర్ జోన్ (సీటీజెడ్) ఇందులో కీలకపాత్ర పోషిస్తుంది. శరీరంలోని వివిధ భాగాల నుంచి అందే అలర్జీ, చిరాకు కారకాలు దీన్ని ప్రేరేపించినప్పుడు నాడులు ఉత్తేజితమై, వాంతి సంకేతాలను పంపిస్తాయి. ఇవి పొట్ట కండరాలను బలవంతంగా సంకోచించేలా చేసి వాంతి కలిగేలా చేస్తాయి. సాధారణంగా కలుషిత ఆహారం, నీరు తీసుకున్నప్పుడు మనకేమీ తెలియకుండానే కడుపులోకి బ్యాక్టీరియా, వైరస్‌లు చేరుకుంటాయి.

# పిల్లల్లో హ్రస్వదృష్టి సునామీ



ప్రపంచవ్యాప్తంగా చిన్న పిల్లల్లో, యుక్తవయసువారిలో హ్రస్వదృష్టి (మయోపియా) సునామీలా విరుచుకుపడుతోంది. వీరిలో ప్రతి ముగ్గురిలో ఒకరు ఈ దృష్టి దోషం గలవారేనని, 2050 కల్లా వీరి సంఖ్య 74 కోట్లకు చేరుకోవచ్చని తాజా అధ్యయనం పేర్కొంటోంది. హ్రస్వదృష్టి గలవారికి దూరంగా ఉన్నవి స్పష్టంగా కనిపించవు. ఇది సాధారణంగా చిన్న వయసులోనే మొదలవుతుంది. వయసు పెరుగుతున్నకొద్దీ ఎక్కువవుతుంది. దీని తీవ్రతను గుర్తించటానికి చైనాలోని సున్ యట్-సెన్ యూనివర్సిటీ పరిశోధకులు 2023, జూన్ వరకు ప్రచురితమైన 276 అధ్యయనాలను పరిశీలించారు. వీటిల్లో పాల్గొన్న 5-19 ఏళ్లకు చెందిన 54 లక్షల మందిని పరిశీలించి, హ్రస్వదృష్టి గల 19 లక్షల మంది వివరాలను విశ్లేషించారు. 1990-2000 సంవత్సరాల మధ్యలో 24 శాతంగా ఉన్న హ్రస్వదృష్టి 2001-10కి వచ్చేసరికి 25 శాతానికి పెరిగింది. అదే 2011-19 మధ్యలో 30 శాతానికి, 2020-23లో 36 శాతానికి ఎగబాకింది. ఈ సమస్య 1990-2023 మధ్యకాలంలో మూడు రెట్ల కన్నా ఎక్కువగా పెరిగింది. సంపన్న దేశాలతో పోలిస్తే అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో ఇది గణనీయంగా ఎక్కువ కావటం గమనార్హం. బాలికలు, తూర్పు ఆసియా వాసులు, పట్టణ ప్రాంతాల్లో నివసించేవారిలో ఇంకాస్త అధికంగా ఉంటోంది కూడా. మొత్తమ్మీద సుమారు మూడింట ఒక వంతు మంది పిల్లలు హ్రస్వదృష్టితో బాధపడుతున్నారని పరిశోధకులు చెబుతున్నారు. బాలుర కన్నా ముందుగా యుక్తవయసుకు చేరుకోవటం, ఆరుబయట ఎక్కువసేపు గడపకపోవటం వంటివి బాలికల్లో హ్రస్వదృష్టి పెరగటానికి దోహదం చేస్తుండొచ్చని భావిస్తున్నారు. దీన్ని తగ్గించటానికి పిల్లలను మరింత శారీరక శ్రమ చేసేలా ప్రోత్సహించాలని.. మొబైల్‌ఫోన్లు, ట్యాబ్‌ల వంటివి చూసే సమయాన్ని తగ్గించాలని సూచిస్తున్నారు.

# శిశువు మెదడుకు తల్లిపాల బలం

బిడ్డకు తల్లిపాలు ఎంతో మేలు చేస్తాయి. ఆరు నెలలు వచ్చేవరకు శిశువుకు తల్లిపాలు తప్ప మరోటి ఇవ్వాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతుంటారు కూడా. వీటి గొప్పతనం గురించి మరో సంగతి బయటపడింది. చనుబాలలోని మేయో-ఇనాసిటోల్ అనే చక్కెర శిశువుల మెదడు ఎదుగుదలకు గణనీయంగా తోడ్పడుతున్నట్టు టఫ్ట్స్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు గుర్తించారు. పుట్టినప్పటి నుంచీ మెదడులో అనుసంధానాలు ఏర్పడుతూ, మెరుగవుతూ వస్తుంటాయి. ఇందుకు జన్యు, పర్యావరణ పరమైన అంశాలతో పాటు జీవితంలో ఎదురయ్యే అనుభవాలూ దారి చూపుతుంటాయి. సూక్ష్మ పోషకాల పాత్రా తక్కువేమీ కాదు. ముఖ్యంగా శిశువుల్లో చనుబాలు ముఖ్యభూమిక పోషిస్తాయి. శిశువుల వివిధ దశల్లో మెదడు ఎదుగుదలకు అనుగుణంగా చనుబాలలోని పోషకాల మోతాదులు మారిపోతుండటం ఆశ్చర్యకరం. తొలినెలల్లో తల్లిపాలలో మేయో-ఇనాసిటోల్ పెద్దమొత్తంలో ఉంటున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ సమయంలోనే శిశువుల మెదడులో నాడీ అనుసంధానాలు (సినాప్సెస్) చాలా వేగంగా ఏర్పడుతుంటాయి కూడా. నాడుల మధ్య ఈ అనుసంధానాల పరిమాణం, సంఖ్య పెరగటానికి మేయో-ఇనాసిటోల్ తోడ్పడుతున్నట్టు తేలింది. రక్తంలోని హానికారకాలు మెదడులోకి చేరకుండా అడ్డుకునే బ్యారియర్ బిడ్డ పుట్టిన తొలినాళ్లలో అంత సమర్థంగా పనిచేయదు. అందువల్ల ఆహారానికి శిశువు మెదడు చాలా ఎక్కువగా స్పందిస్తుండొచ్చని భావిస్తున్నారు. మెదడు సంపూర్ణ ఆరోగ్యానికి ఏయే దశల్లో ఎంత మేయో-ఇనాసిటోల్ అవసరమనేది తేలలేదు గానీ మొత్తానికిది మంచి ఫలితం చూపిస్తుండటం గమనార్హం. మరింత మెరుగైన పోతపాల పొడి తయారీకీ అధ్యయన ఫలితాలు తోడ్పడగలవని ఆశిస్తున్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy